DAYAL INK
దయాల్ ఇంక్
BEST FOR ANY QUALITY PENS
DAYALBAGH INK FACTORY
KAKINADA: 4. (A.P.)

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

ఆర్థికంగా ఆదుకొనేది
చైతన్య చిట్‌ఫండ్ ప్రై. లి.
ఏలూరు రోడ్డు, విజయవాడ-520002

ANDHRA PATRIKA - Regd. No. H/HD 221 — Licenced to post Without prepayment — హైదరాబాదు — ఆదివారం — 7-8-83 సంపుటం: — 70 సంచిక: 126 — పుటలు: 10 — వెల: 60 పైసలు — ★ HYDERABAD EDITION

కొత్త జూనియర్, డిగ్రీ కాలేజీల స్థాపనకు మార్గదర్శక సూత్రాలు

హైదరాబాదు, ఆగస్టు 6:

కొత్తగా డిగ్రీ కళాశాలలు, జూనియర్ కళాశాలలు స్థాపించడానికి అనుమతి పొందే ముందు అవలంబించవలసిన మార్గదర్శక సూత్రాలను ప్రభుత్వం ప్రకటించింది.

మార్పులు చేయబడిన ఈ దిగువ ఆదేశాలు ఈ విద్యాసంవత్సరం నుండి అమలులోకి వస్తాయి.

డిగ్రీ కళాశాల స్థాపనకు ఆ ప్రాంతం విశ్వవిద్యాలయం నుండి అనుకూలమైన సర్టిఫికెట్టు (నీడ్ సర్టిఫికేట్) పొందాలి. జూనియర్ కళాశాలకు ఇంటర్ బోర్డు నుండి ఈ సర్టిఫికేట్టు పొందాలి.

డిగ్రీ కళాశాల దరఖాస్తులను ఉన్నత విద్యాడైరెక్టరు ద్వారా ఆయా ప్రాంతపు కళ్వవిద్యాలయానికి పంపాలి. జూనియర్ కళాశాల దరఖాస్తులను ప్రభుత్వ ఆర్థిక శాఖ అభిప్రాయం విద్యాశాఖ ద్వారా పొంది ఇంటర్ బోర్డుకి పంపాలి.

అధ్యాపకులు నియామకానికి ఒక కమిటీని వేయాలి. అందులో యూజమాన్యం నామినేటు చేసిన వ్యక్తి ఒకరు, కళాశాల ప్రిన్సిపాలు ఒకరు, ఉన్నత విద్యాశాఖ నామినేటు చేసిన వ్యక్తులు ఇద్దరు, యూనివర్శిటీ నుండి, ఇంటర్ బోర్డు నుండి ఒక్కొక్క ప్రతినిధి సభ్యులుగా ఉంటారు.

అర్హతగలిగి ఎంపికయిన అభ్యర్థుల జాబితాను యూనివర్శిటీనుండి, ఇంటర్ బోర్డునుండి తెప్పించుకోవాలి.

ప్రయివేటు డిగ్రీకళాశాల స్థాపన విషయంలో రు. 4.75 లక్షలు ధరావతుకట్టాలి. 8 వేల చదరపు అడుగుల కట్టడ భాగంతో కూడిన భవనం, 15 ఎకరాల భూగా దానేషనుగా ఇవ్వాలి.

అదేవిధంగా మహిళా డిగ్రీ కళాశాల స్థాపనకుగాని గిరిజన ప్రాంతాలలో కళాశాల స్థాపనకుగాని రు. 2.5 లక్షలు డిపాజిటు కట్టాలి. 8 వేల చదరపు అడుగుల కట్టడ భాగంతో కూడిన 10 ఎకరాల భూగా కావలసి వుంది.

ప్రయివేటుగా జూనియర్ కళాశాల స్థాపనకు రు. 3.30 లక్షలు ధరావతు కట్టాలి. 8 వేల చదరపు అడుగుల కట్టడ భాగంతో కూడిన 10 ఎకరాల భూగా విశాలం ఇవ్వవుండాలి. గిరిజన ప్రాంతాలలో జూనియర్ కళాశాలలుప్రారంభించడానికుగాను రు. 2 లక్షలు ధరావతు, పైన చెప్పిన భూగా తనఖరిచాలి.

జయవర్ధనే ప్రత్యేక దూత

న్యూఢిల్లీ, ఆగస్టు 6:

శ్రీలంకలో తమిళులపై జరిగిన దౌర్జన్యకాండవల్ల ఏర్పడిన పరిస్థితిని గురించి భారత ప్రభుత్వంలో చర్చించడానికి అధ్యక్షుడు జూనియస్ జయవర్ధనే తమ సోదరుణ్ణి ఢిల్లీకి పంపుతున్నారు.

శ్రీలంక అధ్యక్షుని ప్రత్యేకదూతగా భారత్‌కు వస్తున్న శ్రీ హెచ్. డబ్ల్యు. జయవర్ధనే ప్రధాని శ్రీమతి గాంధీని, ప్రభుత్వంలోని ఇతర ప్రముఖులను కలుసుకొని శ్రీలంక పరిస్థితిని గురించి వివరిస్తారు.

భారత విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు ఈ విషయం వెల్లడించారు.

శ్రీలంక అధ్యక్షుడు శ్రీ జయవర్ధనే విన్న పెలిఫోన్‌లో తమతో మాట్లాడిన తరువాత, తర్వలకుగను ప్రత్యేక దూత శ్రీలంకనుండి వస్తున్నారని ప్రధాని శ్రీమతి గాంధి ప్రకటించారు.

శ్రీలంకనుండి ప్రత్యేకదూతరావడం హర్షదాయకమైన పరిణామమని, తర్వలు నిర్మాణాత్మకంగా, ఫలవంతంగా జరుగుతాయని ఆశిస్తున్నామని ఆమె అన్నారు.

★ పొదుగు వాపు వ్యాధినికనిపెట్టే కంప్యూటర్

ఆవులో పొదుగులకు వచ్చే వాపు వ్యాధిని పైకి ఎటువంటిలక్షణాలు కన్పించక ముందే కనిపెట్టడానికి వీలిచ్చే కంప్యూటర్‌ను తయారు చేయడానికి అమెరికాలో ఉన్న ఒక భారతీయ శాస్త్రజ్ఞుడు తోడ్పడ్డారు.

ప్రపంచంలోనే ఎన్నో సమస్యలు ఈ వ్యాధికి బలి అవుతూ ఉంటాయి. ఈ వ్యాధినిప్రచారంలోనే కనిపెట్టడమన్నది ఒక్క అమెరికాలోని రైతులకే 200 కోట్లదాకా ఖర్చు అవుతుంది.

ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న గ్రాడ్యుయేట్ అసిస్టెంటు శ్రీ అమిర్ కె దత్తా మరో అమెరికన్ పరిశోధకునితోకలిసి ఇటువంటికంప్యూటర్‌ను రూపొందించడానికి పూనుకున్నారు.

ఈ వ్యాధిలేని ఆవుపాలలో కన్నా ఈ వ్యాధి సంక్రమించిన ఆవుపాలల్లో విద్యుత్ బాగా ప్రవహిస్తుంది. ఈ శాస్త్రజ్ఞులు ఇదేమాదాన్ని ఆధారం చేసుకున్నారు.

ఈ వ్యాధి పాడి పశువులకు సాధారణంగా వస్తూ ఉంటుంది. మొదట్లో తమకోశాలకు పోతే దీనిని నయంచేయడము కష్టం.

ఒక్కొక్క ఆవుపాలను పరీక్షించడానికి పాలువేడితే యంత్రంలో వీరు కట్టిన్నాగతను కండక్టివిటీని కొలిచేపరికరాలను అమర్చారు పొదుగుపాలల్లో పదోవంతును కొలవడానికి వారు ఒక ఫోమీటర్‌నుకూడా అమర్చారు. ఒక సెంట్రల్ ప్రోసెసింగ్ యూనిట్ ఆవుపాలల్లో వ్యాధి లక్షణాలేవైనా ఉంటే సూచిస్తుంది

పాలు పితికినప్పుడల్లా ఒక్కొక్క ఆవు పాలుఎలా ఉన్నదీ పోల్చి చూసుకోవచ్చు. ఆవుకు ఈ వ్యాధి ఉంటే మూడునాల్గు పాలుపితికే లోపలే తెలిసి పోతుంది.

★ పింఛను అందక కళాకారుని ఆకలి చావు

జీవితం అంతా కళారాధనకు వరగబెట్టి వార్ధక్య దశలో నాటక అకాడమీ వారి దయకు పాత్రుడైన 90 ఏళ్ళ వృద్ధుడు ఆత్మహత్య చేసుకోవడం అగత్యం ఎందుకొచ్చిందో తెలుసుకోవడానికి ముక్కుమీద వేలు వేసుకోవలసివస్తుంది.

నాడ దగ్గర మాదవ పట్టణంలో నివసించే కొమ్ములు అలంచే కళాకారుడు సూర్యనారాయణ గత నెల [illegible] కాకినాడ నుండి మద్రాసు [illegible] పెన్ క్రింద పడి ఉన్నారు. [illegible] పడిదాదాపు ఆ పూరు [illegible] సంఘం కార్యదర్శి [illegible] శ్రీనాథ రాష్ట్ర రంగస్థల కళాకారుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఉప్పల వెంకటరావుకి రాసిన [illegible] బయటపడింది.

స్వర్గీయ సూర్యనారాయణ దుస్థితి తెలుసుకుని రాష్ట్ర నాటక అకాడమీ వృద్ధ కళాకారులకు వెల నెలా ఇచ్చే రు 100 లు గత 4 నెలల నుండి ఇవ్వక పోవటం వల్ల ఆకలి బాధకు తట్టుకోలేక బలవంతపు చావు చావవలసి వచ్చిందని శ్రీ నాథ్ తెలిపారు.

రేస్‌కోర్సులో దౌర్జన్యకాండ: శనివారం 4 రేసులు రద్దు

హైదరాబాదు, ఆగస్టు 6:

ఇక్కడి రేస్ కోర్సులో వందేళ్ళకి ముందు గుర్రాలను చేర్చే అవరణ (స్టాడిక్ కాంపెక్స్) పై కోపోద్రిక్తులైన జనం దాడి జరిపి నానా బీభత్సం చేసినందున శనివారం కార్డులలో గుర్రపు పందేలను అధికారులు పాక్షికంగా రద్దు చేశారు.

మూడవ రేసులో గెలిచే అవకాశము లేని, గుర్రాల వరుసలో వెనుకపట్న గుర్రము గెలవడంతో గొడవ ప్రారంభమైంది. ఆ రేసులో వేరే గుర్రము పై వందెను కట్టి వోడిపోయిన జనం కోపాగ్రహులై స్టాడిక్ కాంపెక్స్‌పై దాడి జరిపి రాళ్ళు దువ్వారు. అక్కడి కిటికీల అద్దాలు పగలగొట్టారు. కుర్చీలు స్టాడిక్ పై విసిరారు. మొదటి ఎక్కోషరిలోపల కొన్ని వెంచీలు తగులబెట్టారు. బాలా టి. వి. సెట్టును వగుల గొట్టారు. వాటర్ కూలర్‌ను ధ్వంసం చేశారు.

అప్పుడు రేస్‌క్లబ్ అధికారులు శనివారం రేస్ కార్డులలో తక్కిన నాలుగు రేసులను రద్దు చేసేందుకు నిర్ణయించారు.

రేసు కోర్సులో ఈ దుష్పరిణామాలు జరిగినప్పుడు అక్కడ పోలీసులు లేరు. పోలీసుల వందలగణ పాలబస్సులో అందో అస్తు ట్యూటీమీద వెళ్ళి వుండేవారు.

పోలీసులకు ఈ అల్లరి సమాచారం తెలిసి వారు రేస్‌కోర్సు వద్దకు వచ్చే సరికి గుర్రపు పందేలకు వచ్చిన జనంలో ఎక్కువ మంది అక్కడి నుండి వెళ్ళి పోయారు. మిగిలివున్న కొద్దిమందిని పోలీసులు అక్కడి నుండి పంపివేశారు.

రేస్ కార్డులో ప్రధానమైన శివకుమార్ లాల్ మెమోరియల్ కప్‌ను పెట్రోల్ డాలర్ గుర్రము గెలుచుకుంది. దీని జాకీ వి. మత్యూస్.

రేస్‌క్లబ్ అధికారులు దరిమిలా విచారణ జరిపి మూడవ రేసు పరిణామాన్ని ఆమోదించారు. రేస్ క్లబ్ అన్నిప్రాంతాలు జరిగిన నష్టమును యింతా అంచనా వేయవలసి వుంది.

ఫస్ట్ బెగ్ వరకు ఒక్కొక్క టిక్కెట్టుపై రు. 74 పైన్సున 965 టిక్కెట్లకు జాక్‌పాట్ పెరిగింది. పరిణామాలు:- 1 వ రేసు: ఏ 95 అప్ హార్పున్ 2. యాంకీ డూడిల్. 3. అట్రికన్ బ్లూర్. విన్ రు. 8. పో. రు.42. 2 వ రేసు: 1. పెట్రో—డాలర్. 2. యంగ్ స్వర్డ్. 3. రాక్ గుడు. విన్ రు 28. ప్లేసులు రు 17 రు 7. పో: రు 67. క్వి: రు 28.

3వ రేసు: 1 రీజన్సీ రాక్ 2. మైటీ వారెంట్. 3 గోల్డెన్ డ్రాగన్. విన్ రు 87. ప్లేసులు రు 11, రు 5, రు 6. పో: రు. 306 క్వి: రు 40.



గూడ్సు ప్రమాదం: కొన్ని రైళ్లు రద్దు

హైదరాబాద్, ఆగస్టు 6:

ఇటిక్యాల, మనోపాడ్ స్టేషన్ల మధ్య శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు గూడ్సు రైలు ప్రమాదానికి లోనై 16 వ్యాగన్లు పట్టాలు తప్పాయి. ఫలితంగా సికింద్రాబాద్-వికారాబాదు మీటర్ గేజ్ లైను సెక్షన్‌లో రైళ్ళరాక పోకలకు అంతరాయం కలిగింది.

దివిసెల్ రైల్వే మేనేజరు సీనియర్ అధికారులు ప్రమాద స్థలానికి వెళ్ళారు. ఈ ప్రమాదంలో ఎవ్వరూ గాయపడలేదు.

ఈ ప్రమాదం కారణంగా శనివారం సికింద్రాబాద్ నుండి బయలుదేరవలసిన వెంకటాద్రి (తిరుపతి వెళ్ళే) ఎక్స్‌ప్రెస్సు, గుంతకల్ ఎక్స్‌ప్రెస్సు రద్దుచేశారు. అలాగే గుంతకల్ నుండి సికింద్రాబాద్ బయలుదేరవలసిన సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్సు రద్దు చేయబడింది.

తిరుపతినుండి సికింద్రాబాద్‌కు బయలుదేరిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ గుంతకల్ వరకే వస్తుంది. గుంతకల్ నుండి తిరుపతికి తిరిగి వెడుతుంది.

ఇటిక్యాల చేరుకున్న కాచిగూడా—ద్రోణాచలం ప్యాసింజరు రైలు ఇటిక్యాలనుండికాచిగూడాకుతిరిగివస్తుంది.

ద్రోణాచలం—కాచిగూడ ప్యాసింజరు రెండు దోపిడీలు జరిపి నగలు, నగదు దోచుకొని పారిపోయారు.

వీరు ఒక బి. హెచ్. ఇ. ఎల్. ఉద్యోగి ఇంటో ప్రవేశించి ఆ తన భార్య మాంగల్యాన్ని హస్తంగా ఆ ఉద్యోగి తన 12 బోర్ తుపాకితో కాల్చాలని బెదిరించారు. దొంగలు మాత్రం గాయపడకుండా పారిపోగలిగారు.

ఇంగళకుందు ఈ ఇండిపోట్లు రామనాథపురంలో ని ఒక ఇంటి తలుపు తలుపు రాళ్ళతో పగుల గొట్టి ఇంటిలోని వారిని బెదిరించి రు 10 వేల మేరకు నగలు, నగదూ దోచుకున్నారు.

కర్ణాటక ఎక్స్‌ప్రెస్ రద్దు

విస్న త్రిసెంద్రం నుండి బయలుదేరవలసిన కేరళ ఎక్స్‌ప్రెస్‌ను రద్దుచేసిన దృష్ట్యా ఈ నెల 8వ న్యూఢిల్లీనుండి బయలుదేరవలసిన కర్ణాటక ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడింది.

బందిపోటు దొంగతనాలు

హైదరాబాద్, ఆగస్టు 6:

కాకిపొట్లు, బస్సులు దరించిన అరుగురు అజ్ఞాత వ్యక్తులు రింగారెడ్డి జిల్లా రామజాదపురం, రామచంద్రాపురంలో అదే అచ్చు తప్పు సార్!

"పథకాల"కు "పాతకాలు" అనివడింది!

అణుశక్తి సంఘం కొత్త అధ్యక్షుడు డాక్టర్ రాజారామన్న

న్యూఢిల్లీ, ఆగస్టు 6:

అణుశక్తి సంఘాధ్యక్షుడుగా, అణుశక్తి శాఖ కార్యదర్శిగా డాక్టర్ హెచ్. ఎన్. సేఠ్నా స్థానంలో డాక్టర్ రాజారామన్న నియమింపబడ్డారు. డాక్టర్ సేఠ్నా పదవీ విరమణ చేస్తున్నారు.

మంత్రివర్గసమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 6

రాష్ట్ర మంత్రివర్గం ఆదివారం సాయంత్రం మూడు గంటలకు సచివాలయంలో సమావేశమవుతుంది. ఈ నెల 10 నుంచి జరగనున్న శాసనసభ బడ్జెట్ సమావేశాలలో చేపట్టవలసిన ప్రభుత్వ వ్యూహం గురించి మంత్రి వర్గం సుదీర్ఘంగా చర్చించి గలదని భావిస్తున్నారు.

ప్రెసిడెంట్ అవార్డులు

న్యూఢిల్లీ, ఆగస్టు 6:

మునిగి పోతున్న బాలబాలికల ప్రాణాలు రక్షించడంలో తమప్రాణాలు కోల్పోయిన ఆరుగురు పిల్లలు సంజయ్ చోప్రా, అమన్ ఛండర్ సింగ్ లకు రాష్ట్రపతి శ్రీ జైల్ సింగ్ నర్వోత్తమ జీవన్ రక్షణ పతకాలను ప్రదానం చేశారు. ధైర్యసాహసాలు ప్రదర్శించిన మరో 20 మందికి జీవన్ రక్షణ పతకాలను 9 మందికి ఉత్తమ జీవన్ రక్షణ పతకాలను ప్రదానం చేశారు.

నాంగ్‌పద్ద గోవిందసాగర్ సరస్సులో పిక్‌నిక్ కోసం వెళ్ళిన తన ముగ్గురు పిల్లలు మేట్లను పడవ ప్రమాదం నుండి రక్షించి ఇంకో స్నేహితుని కూడా రక్షించడానికి ప్రయత్నించడంలో ఆయన కూడా మునిగి పోయారు.

అదేవిధంగా అమనందర్ సింగ్ కూడా మునిగిపోతున్న తన స్నేహితుడిని అక్కడే రక్షించి తన ప్రాణాలు కోల్పోయారు.

గీత కార్మికులను దోచుకునే దళారీల తొలగింపు: ఎన్టీఆర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 6:

కల్లుగీత కార్మికుల శ్రమఫలితాన్ని దోపిడీ చేసే దళారీల నిర్మూలన కు తెలుగుదేశం ప్రభుత్వం తాయత్తులా పాటుపడుతుందని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ గీత పారిశ్రామికుల సంఘం సదస్సులో శనివారం పాయంత్రం ఇక్కడ మాట్లాడుతూ ఆయన ఈ హామీ ఇచ్చారు.

"మీ జీవితం మాకు తెలుసు. ఎంతో కష్టమయం. ప్రొద్దుపోయే దాకా ప్రొద్దుగూకే వరకు అనేక ప్రయాసలకు ఓర్చి చెట్లెక్కుతారు. నాగరికతకు దూరంగా పిల్లల జేమంకూడా చూడక దుర్భర జీవనం గడుపుతారు. కాని దళారీలు మీ శ్రమను మింగేస్తున్నారు. దళారుల నిర్మూలన ప్రభుత్వ విధానాలు అమలుపరిచినందు, కీ కార్మికుల పేర బోగస్ సహకార సంఘాలు పెట్టుకొని మీకు రావలసిన హక్కులను దిగమింగే శైలి కార్యం చేస్తున్నారు". అని ఆయన అన్నారు.

"అదికావాలి, ఇదికావాలి అని పెద్దగా అరిచేవాడు దళారీ. ఈ దళారీ నిర్మూలనకు నిర్దిష్టచర్యలు తీసుకుంటాను దానికి మీ సహకారం కావాలి" అని ఆయన సభ హర్షధ్వానాల మధ్య చెప్పారు.

ఈ సదస్సు ప్రతినిధులతో ఆదివారం గీత కార్మికుల సమస్యలగురించి చర్చించవలసిందిగా పేరొన్నవున్న అన్నారావుగారు శ్రీ టి. వి. జీవనరెడ్డిని ముఖ్యమంత్రి కోరారు. సోమవారంనాడు చివరగా తాను ఆ ప్రతినిధులతో చర్చిస్తానని సమస్యల పరిష్కారానికి చర్య తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.

ప్రజల అభిప్రాయం తెలుసుకొని, విజ్ఞతతో అందరికీ మేలు కలిగేలా నిర్ణయం తీసుకుంటామని ఆయన అన్నారు.

కాలి కడుపుతో మాదే దొక్కలలో ఆర్తనాదంగా చెట్లెక్కే గీత కార్మికులు పైనుండి ప్రమాదానికి గురయితే ఆదుకునే రక్షణ లేదని, అందుకు సామాజిక బాధ్యత కల్పించాలని అన్నారు.

భోగస్ సహకార సంఘాలను రద్దు చేయడానికి గీత కార్మికులు సహకరించాలని మంత్రి శ్రీ జీవన్ రెడ్డి కోరారు.

తెలుగు దేశం అధికారి విధానం దళారీలు లాభ పడేట్లుగా వుందని, గీత కార్మికులు బోనాలు అడిపి పారించుకున్న హక్కులకు భంగ కరంగా వుందని, శ్రీ గౌడు అన్నన్న, ఆవేదన భరిత వ్యక్తంతో ఏకరువు పెట్టారు.

ఈ అధికారి విధానాన్ని తాము సహించలేమని, ఏ త్యాగానికైనా తాము సిద్ధమేనని ఆయన చెప్పారు. పేలం జరిపించాలని, ఈ విధానంపై పునరాలోచించాలని, ఒక శాస్త్రీయపరిశీలన జరిపి దీని గురించి జరిగించాలని ఆయనకోరారు. గోధిపాకలెని గీత కార్మికుడు ఏటా రు. 3000 ప్రభుత్వానికి కప్పంగా చెల్లిస్తున్నాడని, అయినా అతని జీవితం దినదినగండంగా గా రెపోకవాటంగానే వుందని శ్రీ అన్నన్న విచారం ప్రకటించారు.

సదస్సు ఆమోదించిన 35 తీర్మానాలను శ్రీ బి. ఎస్. ఎ. స్వామి ముఖ్యమంత్రికి అందచేశారు. ఆహ్వానసంఘాధ్యక్షుడు శ్రీ రాజాగౌడ స్వాగతంచెప్పారు.

విశాలమైన శ్రీ పింగళి వెంకటరామారెడ్డి హాలు గీతకార్మికులతో నిండిపోయి కిటకిట లాడింది.

ఆలస్యంగా రావడానికి మంత్రికి కూడా కష్టమయింది. క్రిక్కిరిసిన సభికులతో హాలంతా గోలగా వుంది. శ్రీ రాజాగౌడ్, శ్రీ అన్నన్న, చివరికి ముఖ్యమంత్రి శ్రీ రామారావు కూడా నిశ్శబ్దంగా వుండాలని గీత పారిశ్రామికుల సంఘం సదస్సు విజ్ఞప్తి చేయవలసి వచ్చింది. అయినా సభ్యులు వినలేదు. ముఖ్యమంత్రి ప్రసంగాన్నైనటుకు నిశ్శబ్దంగా విన్నారు.

ముఖ్యమంత్రి వెళ్ళి పోయేటప్పుడు పలువురు సభికులు ఆయనను చూడడానికి చెట్లెక్కారు, గోడలెక్కారు. ఈ సందడిలో కొన్ని కాటి మొక్కలు వాటి కాళ్ళకింద నలిగిపోయాయి.

అదే సమయంలో సభలో పలకొందరు ఏదో కరపత్రాలు పంచిపెడుతుండడంతో అల్లరి మరింత తీవ్రమయింది. దీనితో విసిగిన శ్రీ అన్నన్న "సభను అల్లరిపాలు చేయడానికి ఎవరో బయటివారు వచ్చి ఇలా కరపత్రాలు పంచుతున్నారు" అని వేదికసంచిత్యాఖ్యానించ వలసి వచ్చింది.

కల్లు ఆరోగ్యకరమైన పానీయమని, దీనిలో 4 శాతానికి మించి ఆల్కహాలు వుండదని, గమక దీనిని ఆల్కహాలుతో యితర మద్యపానీయాలతోఅకలేయరాదని, కల్లుగీతను చేతివృత్తిగా గుర్తించి వంశపారంపర్యమైన మద్దతును యివ్వాలని, కార్మిక సమస్యలు పరిష్కారమవ్వాలని కోరుతూ తీర్మానించింది.

హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికలపై ఇంకా ఆలోచించలేదు: మంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 6:

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికలు జరిపే విషయం ఇంకా ఏదీ ఆలోచించలేదని గృహ నిర్మాణం మున్సిపల్ పరిపాలనాశాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు శాసనసభకు చెప్పారు. మున్సిపల్ కార్పొరేషన్‌కు అధికారుల పాలన నుంచి మీరైనా "శాపవిముక్తి" కలిగిస్తారా అని ప్రశ్నించగా, కలిగిస్తామని మంత్రి చెప్పారు. అయితే కేరళలో 18 ఏళ్ల నుంచి మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు జరిపించలేదని ఆయన గుర్తు చేశారు.

ఎంపిక సర్టిఫికేట్ల కోసం ప్రతి జిల్లాలో 10 వేల ఇళ్లు నిర్మించే పథకం కుంటుపడిన వార్తలను మంత్రి దృష్టికి తేగా, "నా నియోజక వర్గంలో ఆ కార్యక్రమం బ్రహ్మాండంగా జరుగుతున్నది" అని ఆయన సమాధానం చెప్పారు.

రాష్ట్రంలోని మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు 1982-83 సంవత్సరానికి ఇవ్వవలసిన గ్రాంట్లు రు. 12 కోట్ల మేరకు రాష్ట్రప్రభుత్వం బకాయి పడిందని మంత్రి చెప్పారు. ఎప్పటికప్పుడు చెల్లిస్తామనే హామీ తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడూ ఈ బకాయిలు చెల్లించలేదని అన్నారు. ప్రభుత్వం నుంచి గ్రాంట్లు వస్తాయనే ఆశతో మున్సిపాలిటీలు అప్పించిన గ్రాంట్ల మేరకు తమ విధులే ఇచ్చుచేగాయని, అయినా గ్రాంట్లు విడుదల కాలేదని ఆయన చెప్పారు.

తెలుగుదేశం ప్రభుత్వం ఈ బకాయిలను తీర్చడానికి మొదటి విడతగా ఆరుకోట్ల రూపాయలను కొన్నిరోజులలో మున్సిపాలిటీలకు చెల్లించ మన్నదని శ్రీ రామకృష్ణుడు చెప్పారు. శాసనసభ "బడ్జెట్" సమావేశాల తర్వాత మిగతా బకాయి చెల్లిస్తామని ఆయన అన్నారు. ఈ ఏడాది గ్రాంట్లుగా కాకుండా అడ్వాన్సులుగా మున్సిపాలిటీలకు చెల్లించామని చెప్పారు.

ఈ ఏడాది 39 మున్సిపాలిటీలతో మరికొన్నిటి మెరుగుదల పథకం మొదటి దశ అమలుకు రు. 218 లక్షలు మంజూరు చేశామని మంత్రి తెలిపారు.

బారత క్రికెట్ జట్టుకు కపిల్ నాయకత్వం

బొంబాయి, ఆగస్టు 6:

భారతదేశం పర్యటిస్తున్న పాకిస్తాన్ జట్టుతో జరిగే టెస్టు సీరీస్‌కు భారత క్రికెట్ జట్టుకు శ్రీ కపిల్‌దేవ్ నాయకత్వం వహిస్తారని భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు కార్యదర్శి శ్రీ ఎ. జగ్మోహన్ దాల్మియా ప్రకటించారు.

సెలక్షన్‌కమిటి శనివారంమధ్యాహ్నం యిక్కడి సమావేశమై భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా శ్రీ కపిల్‌దేవ్‌ను ఎంపిక చేసింది.

పాకిస్తాన్ జట్టు సెప్టెంబర్ 8న మన దేశంవస్తుంది. బెంగుళూరు, జలంధర్, నాగపూర్‌లలో మొత్తం మూడు టెస్టు మ్యాచ్‌లు జరుగుతుంది. హైదరాబాదు, న్యూఢిల్లీ, కె ఫూర్‌లలో భారత జట్టుతో మూడు వన్‌డే ఇంటర్నేషనల్స్ కూడా ఆడుతుంది. అక్టోబరు 10న పాకిస్తాన్ జట్టు లాహోర్‌కు బయలుదేరి వెళుతుంది.

స్కిప్పర్ ఇమ్రాన్‌ఖాన్ ఇంగ్లండ్‌లో చికిత్స పొందుతున్నందున, భారత పర్యటనలో పాకిస్తాన్ క్రికెట్ జట్టుకు స్టార్ బాట్స్‌మన్ జహీర్ అబ్బాస్ నాయకత్వం వహిస్తారని పాకిస్తాన్ క్రికెట్ కంట్రోల్ బోర్డు అధ్యక్షుడు ఎర్‌మార్షల్ నూర్‌ఖాన్ కరాచీలో చెప్పారు.

ఆస్ట్రేలియా పర్యటనలో ఇమ్రాన్‌ఖాన్ అరోగ్యంగా వుంటే పాకిస్తాన్ జట్టుకు ఆయనే నాయకత్వం వహిస్తారని నూర్‌ఖాన్ చెప్పారు.

భారత పర్యటనలో పాకిస్తాన్ జట్టుకు మేనేజరుగా శ్రీ ఇంతికాబ్ ఆలమ్ వుంటారు.

బంగ్లాదేశ్‌లో వరదల్లో 12 మంది మృతి

ఢాకా, ఆగస్టు 6:

వారంరోజులుగా కురిసిన వర్షాల వలితంగా వరదలలో 12 మంది మరణించారు. దాదాపు 40 లక్షల మంది 30 వేల ఇళ్లు నీటిలో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. 600 మైళ్ల పొడవు రోడ్లు కొట్టుకు పోయాయి. కొన్ని వంతెనలు కూలి పోయినందున, కమానాశయాలలో నీరు నిలిచి నందున చిట్టగాంగ్, సిల్‌హెట్ పట్టణాలకు యితర ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయాయి.

ఢాకా చాలా భాగం మునిగిపోయాయి. చిట్టగాంగ్‌లో నీటిలో చిక్కుకుని పోయిన వారిని రక్షించేందుకు అధికారులు హెలికాప్టర్లను వినియోగించారు.

ఉత్తర పాకిస్తాన్‌లో రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు 19 మంది మరణించారు. ఒక ఇల్లుకూలి ఒకే కుటుంబానికి చెందిన 11 మంది మరణించారు. 8 మంది వరద నీటిలో మునిగి పోయి మరణించారు.

భారత ప్రభుత్వము – టెలికమ్యూనికేషన్స్ శాఖ

TELECOMMUNICATIONS AP ANDHRA PRADESH

హైదరాబాద్ టెలికం ఏరియాకు 1983వ సంవత్సరంలో (1 HY) టెలిగ్రాఫిస్టులు కావలెను

డివిజన్ పేరు	ఖాళీలు OC	SC	ST	Ex-SM	PH	RTP	మొత్తం	ఖాళీల శాతం OC	ఖాళీల శాతం SC	ఖాళీల శాతం ST	దరఖాస్తు చేయవలసిన చిరునామా
హైదరాబాద్ టెలిగ్రాఫ్ ట్రాఫిక్ డివిజన్.	5	2	2	1	లేదు	23	33	58.6			చీఫ్ సూపరింటెండెంట్, టి. టి. వో. ఆఫీస్, హైదరాబాద్ 500001

OC: ఇతర వర్గాలు. SC: షెడ్యూల్డ్ కులము. ST: షెడ్యూల్డ్ తెగ. Ex-SM: మాజీ సైనికులు. PH: అంగ వైకల్యం గలవారు. RTP: పూల్ ఆఫ్ రెయిన్డ్ రిజర్వ్డ్.

ఖాళీలు మార్పునకు లోబడి యుండును.

జీతం స్కేలు—రూ. 260—8—300—ఇబి—8—340—10—360—12—420—ఇబి—12—480 మరియు అనుమతించు మామూలు అలవెన్సులు.

వయస్సు:—తేది 1—7—1983 నాటికి 18 మరియు 24 యేండ్ల మధ్య ఉండాలి. (18 ఏండ్లు నిండివుండి, 24ఏండ్లు నిండుతుండరాదు) (1) ఎస్సీ/ఎస్టీ వారికి 5 ఏండ్లు. (2) మాజీ సైనికులు వగైరా వంటి కొన్ని ఇతర వర్గాముల వారికి అమలులోనున్న నిబంధనల ప్రకారం పెచ్చు వయో పరిమితి సడలింపబడును. టెలిగ్రాఫిస్టుల కేడర్ వకు తక్కువ గల డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు 3 ఏండ్ల నిడివరికి సర్వీసు పుష్ప పక్షంలో పెచ్చు వయో పరిమితి 35 ఏండ్ల వరకు సడలింపబడును.

కనీస విద్యార్హతలు:

మెట్రిక్యులేషన్ లేదా బోర్డ్/యూనివర్సిటీచే గుర్తింపబడిన తత్సమానమైన పరీక్ష యందు పుత్తీర్ణత.

దరఖాస్తు చేయవలసిన విధానము;

మందంగా వున్న పూల్‌స్కేప్ సాదా కాగితం పైన ఈ క్రింది వివరాలను తెలుపుగా, అభ్యర్థి యొక్క స్వదస్తూరీలో లేదా టైపు చేయబడిన దరఖాస్తు భర్తీ చేయవలెను. ఆఫీసు ఉపయోగం నిమిత్తము దరఖాస్తు పైన (పోటోగ్రాఫ్ కొరకు) మరియు దిగువ భాగంలో తగినంత స్థలం వదలి పెట్టవలెను.

(1) దరఖాస్తు చేసిన ఉద్యోగం పేరు (పెద్ద అక్షరములలో) (2) దరఖాస్తు చేసిన డివిజన్ (పెద్ద అక్షరములలో) (3) అభ్యర్థి పూర్తి పేరు (పెద్ద అక్షరాలలో) (4) తండ్రి/భర్త పేరు (5) ప్రస్తుత చిరునామా (6) శాశ్వత చిరునామా (7) పుట్టిన తేది (8) పుట్టిన స్థలము (9) 1—7—1983 తేదినాటికి వయస్సు (10) మీరు ఎస్ సీ/ఎస్ టీ లకు చెందినవారా? కులం తెలపవలెను. (11) మాజీ సైనికులా? అయితే (i) నికరోల్‌మెంటు తేది (ii) డిస్చార్జి అయిన తేది తెలుపవలెను.) (12) మీరు వికలాంగులా? అయితే వివరాలు మరియు డాక్టర్ సర్టిఫికేటుతోపాటు దిదర్శనం పంపండి. (13) విద్యార్హతలు (i) పాసైన పరీక్ష పేరు (ii) యూనివర్సిటీ/బోర్డ్ పేరు (iii) పాసైన సంవత్సరం (iv) తీసుకొన్న సబ్జెక్టులు (v) ఒక్కొక్క సబ్జెక్టునందు పొందిన మార్కులు (vi) మొత్తం మార్కుల శాతం. (14) మీ పేరు సమోదు కాబడిన employment exchange పేరు, రిజిస్ట్రేషన్ నెంబరు మరియు తర్వాత రెన్యూవల్ తేదీతో సహా (15) మీరు విద్యైనా వయస్సు మినహాయింపు క్రింద దరఖాస్తు చేస్తున్నారా? అయితే ఏ వర్గం క్రింద? (16) మీరు ఏవైనా ప్రభుత్వోద్యోగం నుండి తొలగించబడినారా / డిస్మిస్ చేయబడినారా? అయితే కారణాలు తెలుపండి. (17) మీరు పీ&టీ సర్వీసులో వున్నారా? అయితే హోదా మరియు ఆఫీసు పేరు తెలుపండి. (i) నిర్ణీత సర్వీసు ప్రారంభమయిన తేదీ.

DECLARATION:

I, ... hereby declare that the statements made in this application are true to the best of my knowledge and belief. If any information furnished herein is found to be false or incorrect my selection, if made will be null and void without prejudice to such further action as the P&T Department may decide to take against me for furnishing false or incorrect information.

Place:
Date: Signature of applicant.

నియామకం:

పై పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా నియామకం జరగును. హెచ్చు విద్యార్థులు గలవారికి బోనస్ మార్కులు ఇవ్వబడును. ఇంగ్లీష్ టైపింగ్ యందు నిర్ణీతమైన నిర్ణయించిన 40 w.pm స్పీడ్ గల ఈ పోస్టుకు కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపబడిన బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్‌చే సర్టిఫికేట్ దాఖలు చేయు వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

టిక్నికల్-కం-హ్యాండ్‌రైటింగ్ టెస్ట్‌లో అభ్యర్థుల ఉత్తీర్ణత పొందవలసివుండును.

గమనిక: ఆర్ టి ఓ క్రింద ఎన్నికైన అభ్యర్థులు ప్రస్తుతం గల జీతంలోగాని లేదా భవిష్యత్తులో నిర్వహించు బోర్డులో సర్క్యులర్ సర్క్యులేట్ చేయబడుటకు అర్హత గలిగివుండరు. అంతవరకు వీరు షర్ట్—ట్రౌజర్ స్టాఫ్‌గా గంటల లేట్ ప్రకారం విధించిన వేతనం పై పనిచేయవలసివుండును. ఇది పాటించనివారి విషయిక జాబితా నుండి తొలగించడమే కాకుండా జరిమానా కూడా విధించబడును.

శిక్షణ:

శిక్షణ 9 నెలలు. ఈ కాలములో నెలకు రూ. 130/— స్టయిఫండు చెల్లించబడును. 1983 అక్టోబర్/నవంబర్‌లలో మొదటి బ్యాచ్ శిక్షణకు పిలువబడుదురు.

సూచన:

దరఖాస్తుదారు అతను/ఆమె దరఖాస్తుచేయు డివిజన్‌నందు చిరు ప్రాంతం పరిధిలోని విధో ఒక ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజియందు అతను/ఆమె పేరు రిజిస్టరు కాబడి వుండవలెను. (2) వయస్సు, అర్హతలు ఎస్ సీ/ఎస్ టీ, మాజీ సైనికులు వగైరా క్యాటగిరీల నిదర్శనమునకై సర్టిఫికేట్లు/టెస్టిమోనియల్స్ యొక్క నకలు కాపీలను నకలుతో గజిటెడ్ అధికారిచే అటెస్టు చేయించి దరఖాస్తుతోపాటు జతపరచవలెను. (3) అసంపూర్తి దరఖాస్తులు లేదా సరియైన సర్టిఫికేట్లు/సమాచారంతో లేని దరఖాస్తులు తిరస్కరించబడును. (4) దరఖాస్తుయొక్క కాపీనైనను దరఖాస్తుదారుని ఇటీవలి పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్ ఒకటి అంటించవలయును. ఇట్లు ఒక కాపీ దరఖాస్తులో పంపవలెను. ఈ ఫోటోను ఒక గజిటెడ్ అధికారిచే లేదా అధికార ముద్రతో సహా అటెస్టు చేయబడి వుండవలెను.

సర్వీసు నిబంధనలు:

ఎన్నికైన అభ్యర్థులు కేంద్ర ప్రభుత్వంలో కనీసం ఐదు (5) ఏండ్లపాటు కనిపించుచుండుటకు పూనికగా బాండు ఇవ్వవలెను. ఎన్నికైన అభ్యర్థులు సాధారణముగా విధానమునకు యూనిట్ ప్రాంతీయ పరిధిలోని నియమింపబడుదురు. అతే భారతదేశములో ఎక్కడికైనను బదిలీ చేయబడుదురు.

ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి పరిధి:

ట్రాఫిక్ డివిజన్ పరిధిలోకి వచ్చు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్

హైదరాబాద్/రంగారెడ్డి/నిజామాబాద్.

ఫరూక్ రాకకు నిరసనగా ప్రదర్శనలు

పూనే, ఆగస్టు 6:

జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ ఫరూక్ అబ్దుల్లా ఇక్కడికు వచ్చినపుడు నిరసన ప్రదర్శనలు జరపాలని రెండు యువజన సంస్థలు నిర్ణయించాయి. కాంగ్రెసేతర యువజన సమితులు పోలీసు బోమనారం నాడు ప్రదర్శనలు జరిపాయి. వాటికి శ్రీ ఫరూక్ హాజరవుతాడు.

హిందూ ఏకతా అందోళన్, ఏకత పావన సంఘటన ఈ రెండూ ఒక ప్రకటనలో ఫరూక్ రాకను నిరసన తెలపవలసిన సూచించాయి. ఆయన కిరణందిని పాలించ ధోరణికి, కాశ్మీరు పునరాలోచన బిల్లుకు ఈ సంస్థలు వ్యతిరేకత తెలిపాయి.

శ్రీ సెట్టి నిరాహార దీక్ష విరమణ

హైదరాబాద్, ఆగస్టు 6:

ఎన్. జి. వో. ల కోర్కెలకు మద్దతుగా జులై 30న నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన అందె వడేశ్ పొడుల సంఘపు సంఘం అధ్యక్షుడు శ్రీ కె. సెట్టి తమ దీక్షను విరమించారు. మంత్రి శ్రీ మహమ్మద్ షకీర్ శనివారం రాత్రి 9 గంటలకు సచివాలయం సమీపంలో దీక్ష విరమిస్తున్నట్లు ఎన్. జి. వో. ల సమ్మెకు సంబంధించి ఇచ్చిన దీక్ష విరమింప చేశారు. సమ్మె కాలంలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా విజ్ఞతతో వ్యవహరించిన నిర్వాహకుని ప్రభుత్వాన్ని, ప్రత్యేకించి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావును శ్రీ సెట్టి అభినందించారు.

అప్పులు

తనఖాలు/తాకట్టులు/పూచీకత్తులు/అప్పులు లేకుండగనే అప్పులు లభించును. ప్రాస్పెక్టస్‌కొరకు స్వంత అడ్రసుగల స్టాంప్డ్ కవరును జతపరిచి ఇంగ్లీషులో వ్రాయండి:

Satna Syndicate Banker
Satna-485001 (M.P.)

అమృతాంజన్ లిమిటెడ్
42-45, లజ్ చర్చిరోడ్,
మైలాపూరు, మద్రాసు 4

వార్షిక లెక్కల పరిశీలన, డివిడెండ్ ప్రకటనమొదలైన అంశములకై పైకంపనిచేయు భర్తల వలభయి విడ్డవ వార్షిక సర్వసభ్య సమావేశం, సూర్యవుడ్‌లండ్స్ హోటల్, 72-75, డా. రాధాకృష్ణన్ రోడ్, మైలాపూర్, మద్రాసు-4నందు బుధవారం 7 సెప్టెంబరు 1983 వ సం. 3-00 గంటలకు నిర్వహించబడునని ఇందు మూలముగా నోటీసు ఇవ్వబడుచున్నది. వాటాదారులకు నోటీసులు వేర్వేరుగా పంపబడుచున్నవి.

సభ్యుల రిజిస్టరు మరియు కంపెనీ ట్రాన్స్‌ఫర్ పుస్తకములను 20.8.1983 నుండి 7.9.1983 వరకు రెండు రోజుల చేర్పుమాసి ఉంచబడును.

(బోర్డు ఆదేశములో)

ఫర్ అమృతాంజన్ లిమిటెడ్,
మద్రాసు-4 | వి. సుందరం,
20.7.1983 | సెక్రటరి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జిల్లా గిరిజన సంక్షేమ శాఖ
హైదరాబాదు.

15-8-1983 నాడు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రదర్శన శకటం ప్రదర్శించుట కొరకు అర్హత గల శకటాలు పాల్గొనుట కొరకు దరఖాస్తులు కోరబడ్డాయి. ప్రదర్శన శకటం ఏర్పాటు సమయానికి గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్, కందకరాంప్లెక్స్ అబిడ్స్, హైదరాబాద్ కార్యాలయం లోని డిప్యూటీ డైరెక్టర్ (ప్రోగ్రామ్స్) వారి నుండి అందవచ్చును.

ప్రదర్శన కొరకు Quotation for Tableaux అని స్పష్టంగా వ్రాసి, డైరెక్టర్ ఆఫ్ గ్లోబల్ వెల్ఫేర్ వారి పేర్లు 1983 ఆగస్టు 8 నాటికి అందుగా చేరునట్లు పంపవలెను. ప్రదర్శన శకటాన్ని 1983 ఆగస్టు 14 నాడు మ. 2-30 గంటలకు తప్పనిసరిగా నిర్మించవలెను.

కొండర్లు ఎన్నిక జేయుటకు డైరెక్టర్ గిరిజన సంక్షేమ శాఖ వారు అధికారం కల్గియున్నారు.

(సం హెచ్. ఎస్. ప్రభ్వా.
డైరెక్టర్ ఆఫ్ గ్లోబల్ వెల్ఫేర్.
DIPR No. 1350/AdvtI/C2/83

సమ్మె ముగిసింది: పాఠాలు మిగిలాయి

"ప్రభుత్వోద్యోగం తీర్చెలుపిర్చ చేసి ప్రభుత్వం ప్రభుత్వమేనా" అని అంటున్నది నేను కాదు. వ్యవహార ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ముఖ్యమంత్రి కాకముందు ఎన్నికల సందర్భంలో అనంతపురంలో చేసిన ప్రశ్న ఇది. ఈ రోజున ఉద్యోగుల కోర్కెలను తీర్చి ప్రభుత్వం ప్రభుత్వమేనని నిరూపించుకొంది అయితే 19 రోజుల సమ్మె జరగనే ప్రభుత్వం ఈ కోర్కెలను అంగీకరించటం మరియు సమ్మె ఏమీ కొన్ని రోజుల క్రితం వినిపించిన చివరిదాకా కొట్టుకొన్నా పోట్లాడుకొన్నా, సుఖాంతంగా గ్రూప్ ఫోటోతో ముగిసినట్లు. ఈ సమ్మె కూడా ఉద్యోగుల నాయకులు, ప్రధాన కార్యదర్శి కరువాలంతో ముగియటం శుభం. ప్రభుత్వం ఉద్యోగులు, ప్రజలు అంతా ఊపిరి పీల్చుకుంటున్నారు.

ఇలా సుఖాంతం కావటానికి ఇంచుమించు సంవత్సరం పట్టింది. తరతరాలు చెయ్యి వేయాలి. కాస్త ఆటూ ఇటూ సర్దుకొన్నారు. కాని సమస్యలో పాల్గొన్న ఉద్యోగులకు కొత్తగా వచ్చిన ప్రధాన కార్యదర్శి శ్రీ రాజకృష్ణ తెలుగు వెలుగు ఉద్యోగులు లాంఛనంగా పనికి రావటం ఉద్యోగులు వచ్చినవెంటనే అ అవకాశాన్ని తీసుకొని, చర్చలకు త్రికాలం బుట్టి నేర్పుగా, సమయస్ఫూర్తితో, సమ్మె ముగింపుకు కొట్టారు. ఒక పక్క సమ్మె చేస్తూ, ఈ బట్టలు చూపు పరిశీలించుకుంటే విమర్శకు పక్కకు నెట్టి ఉద్యోగుల నాయకులు వివేకంతో ప్రవర్తించారు. ఇదు పక్షాలతో నేరుగా సంబంధం లేక పోవడంతో, అయన కొత్త ప్రస్తుత పరిస్థితులో ఒక కొత్త దారిని ప్రవేశపెట్టింది. దీనిని ఉద్యోగ నాయకులు సద్వినియోగం చేసుకొన్నారు. అలా పరాజయంగా సమస్యలను చేపట్టగలిగిన అదికారిని ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసుకొన్నందుకు ముఖ్యమంత్రి కూడా అభినందనీయులు అనేక నిమిత్తం విన వలసిందో బిక్కుకొన్న మన ప్రభుత్వంలోనికి చక్కటి చక్కానిగా పనిచేస్తూ, శ్రీ రామకృష్ణ ఈ రాష్ట్రాన్ని ఒడ్డుకు చేరుస్తారని ఆశించవచ్చు.

ఇటీవలనే రాజకీయ ప్రవేశం చేసిన శ్రీ రామారావుకు ఇదో అనుభవం. ముఖ్యమంత్రి అన్న తరువాత ఎప్పుడో అప్పుడు ఇలంటి సమస్యను ఎదుర్కోక తప్పదు. అలాంటి అవకాశం మొదటి అరునెల్లలోనే అయినకు దొరికింది. దొరికిందనటము కన్నా కొంచెమేనను అ అవకాశం అయన సృష్టే అంటే దాన్ని దగ్గరగా వుంటుందేమో. ఏ అర్థినెన్సు అయితే సమ్మెకు కారణమయిందో ఆ అర్థినెన్సు ప్రభుత్వ ఉద్యోగులు కోరలేదు తన ప్రభుత్వంలో ఎవరో చేసిన ఓటిపాలటను సరిదిద్దుకోవటానికి ఈ అర్థినెన్సును అయన తీసుకొని రావల్సి వచ్చింది. వరను తగ్గింపు నిర్ణయానికి ఈ అర్థినెన్సుకు పరోక్ష సంబంధం వుంటుందంటే సమస్య కి ప్రత్యామ్నాయం తీసుకొంది. తన ప్రాథమికతకు సరిపోతుందని పరిశీలించుకోవటానికి సమ్మె చేయటం తప్ప ఉద్యోగులకు గత్యంతరం లేక పోయింది. ఈ అర్థినెన్సు మూలానే ఫెడరేషనియన్సు ప్రజాతంత్ర ఉద్యమాలు ఉద్యోగుల వైపునిలబడ్డాయి. ప్రభుత్వవర్గే అలాంటి పరిస్థితి వారికి కల్పించింది. ఎవరో చెసినందుకు శ్రీ రామారావు ఇదాన వేసుకొన్నట్టు వచ్చి వుండవచ్చు. కాని ప్రభుత్వ బాధ్యం స్వీకరించిన తర్వాత ఇలాంటివి తప్పవు. మంత్రపదవి పనికి ఉప్పునిన్నతర్వాత బి, భా అంటే ఎలా కుదురుతుంది. తప్పదారి తొక్కి పని తెలుసుకొని, ఇద్దరు ముఖ్య అధికారులను తొలగించటంతో సమ్మె ఒక మూలమలుపు తిరిగింది. చర్చలకు మార్గం సుగమయింది. ముఖ్యమంత్రి దాలాపాటాలు నేర్చుకొనవుంటారు. తన ఉద్యోగుల ఆగడాలను దుర్విచూడారు. సమ్మె సందర్భంలో ఎలా నడుచుకోవాలో, సుఖవు బి. పులు తెలుసుకొన్నారు. తన ప్రభుత్వాధికారులో కొంత మంది ఎలాంటి సర్కస్ ఫీట్లు తనచేత చేయించగలరో తెలుసుకోగలిగారు. అయన వెనుక ప్రజలు అనంతాశ్చర్యం వుండవచ్చు. వారంతా అడుగు దేవుడిగా కాకపోయినా ఇప్పటికి కాబోయే ప్రధానమంత్రి అనటంలో సందేహం లేదు. ఈ పరిణామాల నుంచి ఆద్దరూ నేర్చుకోవాల్సిన పాఠాలున్నాయి. ఆంధ్ర తెలంగాణా వివేదాలు లేకుండా ఐక్యంగా వుంటే ఏమి సాధించవచ్చునో ఉద్యోగులు, వారి నాయకులు గ్రహించే వుంటారు. అందువల్ల ఒకే సంస్థ నిర్మాణానికి కాదు కృషి ప్రారంభించి పలి ప్రభుత్వం తన నిర్ణయం సరైనదని ఎంతగట్టిగానైనా వాదించవచ్చు. (అదంత సరైన నిర్ణయం కాదని తరువాత పుటలు రుజువు చేస్తాయనుకోండి) కాని తన ఉద్యోగులతోనే యుద్ధ ప్రకటనకైనా తలపడటం. అటువంటి సమ్మె తర్వాత, వారితో పని చేయటానికి వారిచే పని చేయించటానికి తొడ్పడినది ప్రభుత్వం కూడా గ్రహించే వుంటుంది.

ప్రభుత్వం అనేది నిరంతరం సాగే సంస్థ. మంత్రి వర్గాలు వస్తుంటాయి, పోతుంటాయి. ఆ మంత్రి వర్గాలతప్పో ప్పులు చేసివుండవచ్చు. కాని రాబోయే మంత్రి వర్గం ఆ తప్పు ముందు మంత్రి వర్గం నిర్ణయాలను గౌరవించాలి. అనుసరించాలి. అది ప్రజాస్వామ్యపద్ధతి. మధ్యాహ్నం భోజనం రెండు రూపాయలకు కే జి. బియ్యం పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన, ఆ పథకాలనుకొనసాగించిన తెలుగుదేశం ప్రభుత్వం ఉద్యోగులతో పాత్రప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచటంలో వెనుకడుగు వేయటం ఎమీ బాగోలేదు. ఈ సమ్మె నుంచి నేర్చు కోవాల్సిన మరో గుణపాఠం. (డి.ఎన్.ఎఫ్)

మేడికొండలో మెంగనీస్ స్టీల్ కాస్టింగ్స్ పరిశ్రమ

హైదరాబాదు, ఆగస్టు 6:

వరంగల్ జిల్లా మేడికొండ గ్రామంలో రు. 135 లక్షల పెట్టుబడితో మాంగనీస్ స్టీల్ కాస్టింగ్ పరిశ్రమ నెలకొల్పడానికి రాష్ట్రపారిశ్రామికాభివృద్ధి సంస్థ సహాయం చేస్తోంది. ఎస్. టి. ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్‌తో ఇందుకు సంబంధించిన ఒప్పందంపై తరు సంస్థ సంతకం చేసినదని పారిశ్రామికాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షులు, మేనేజింగ్ డైరెక్టరు అయిన శ్రీ పి. యార్. సంజీవరెడ్డి ఒక పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

ఈ సంస్థ ఏటా 250 టన్నుల మెంగనీస్ స్టీల్ కాస్టింగ్లను తయారు చేస్తుంది. సిమెంటు కర్మాగారాలకు, ఖనిజాలు ఆధారంగా నడిచే పరిశ్రమలకు ఇవి ఉపయోగపడతాయి. ఇందులో సుమారు 200 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. వెనుకటి పాంతంలో ఎన్నాటి అవసరమున్న ఈ పరిశ్రమకు 15 శాతం పెట్టుబడి సబ్సిడీ లభిస్తుంది. 1984 ఫిబ్రవరిలో ఇందులో ఉత్పత్తి ప్రారంభం కావచ్చునని అంటున్నారు.

రాడికల్ విద్యార్థుల కిడుదలకు డిమాండ్

మదనపల్లి, ఆగస్టు 6:

తిరుపతిలో 3వ తేదీన అరెస్టుచేసిన రాడికల్ విద్యార్థులను అఖిల భారత యువజన సమాఖ్య కార్యదర్శి సుధాకర్, మాధవరెడ్డి, లింగాప్రసాద్, మదు రెడ్డి, సి. వి. రమణలను వెంటనే విడుదల చేయాలని తీవ్రమైన్నారు. ఇటీవల రాడికల్ సంఘం ఒక ప్రకటన చేసింది.

రాష్ట్రవ్యాప్తంగా పీపుల్స్ వార్ గ్రూపు పార్టీ కార్యకర్త లక్ష్యాన్ని, దాని ఉపాలైన రాడికల్ విద్యార్థి, యువజన, రైతు కూలీ సంఘాలపైన పోలీసులు జరపుతున్న పాశవిక దాడులకు భాగంగానే ఈ అరెస్టులు జరిగాయని సంఘం ఆరోపించింది.

అరెస్టు చేయబడిన వారి దగ్గర మారణాయుధాలున్నాయనే నెపంతో కుట్ర పన్ని అరెస్టు చేశారని ఈ ఆరోపణలో నిజం లేదని సంఘం తెల్పింది. వారిపై మోపిన తప్పుడు కేసులు వీలయినంత త్వరగా ఎత్తివేసి వారిని విడుదల చేయాలని కోరింది. (కం)

ఆదివారం రేస్ కార్డు

1వ రేసు:

గ్రీన్ హేవెన్ ప్లేట్ 1200 మీటర్లు. క్లాసు - 2 మధ్యాహ్నం 2 గం.

1. మెజిస్టిక్ రాక్ 60 ఎన్ బేగ్ 1
2. అస్లాత్ 53 నిసిస్టిమన్ 2
3. కార్నోబల్ పాడి 52 సిరాజుద్దీన్ 3

2వ రేసు:

ఎన్‌మేష్ స్టక్ ప్లేట్ 1400 మీటర్లు క్లాసు 5 ఏ 2.40 గం.

1. ప్రిన్స్ డిగాలీస్ 60 జాన్‌సన్ 2
2. సదరన్ కమాండ్ 57స్వర మథ్యాస్ 4, 3. మాజిక్ కింగ్‌డమ్ 56 స్వం సిరాజుద్దీన్ 3, 4. రాజీల్ మాచ్ 49 జాన్సే 1.

3వ రేసు:

గవర్నర్స్ కప్ 1600 మీటర్లు, క్లాసు-3, 3-15 గం.

1. చిన్నన్ 60 మథ్యాస్ 7
2. జిగ్‌జైమ్ 57స్వర సుధీష్ 4
3. దక్కన్ స్టార్ 57 ఎలాడిసిల్వా 2
4. డిజ్ రాయల్ 56స్వర ఎస్. రావు 3
5. ప్రైడ్ ఆఫ్ కలియనూర్ 56హరినింగ్ 1
6. స్పానిష్ గోలు 54స్వర ఎస్. బేగ్ 9
7. పైటల్ స్పార్క్ 54 ఎల్ సి 10
8. కోరన్ 52 టి రెడ్ 8
9. కాటిస్ 50స్వర శంకర్ 5
10. కాకయా 48 వీరమణి 6

4వ రేసు:

ఎన్. హాజీ మెమోరియల్ ప్లేట్, 1200మీటర్లు కాసు-4, 3.50 గం.

1. దరబిల్ 60 ఇ.జిస్టీ 3, 2. కంబర్ జే 58 జాన్సే 2, 3. ధాంక్యూ సర్ 56స్వర డిటిరిన్ 4, 4. డిప్రేట్ ఎస్ ఎస్ 53 మథ్యాస్ 5, 5. కాకాట్ 52 పెరాస్టీమన్ 1.

5వ రేసు:

ఎమ్మా ప్లేట్ 1200 మీటర్లు కాసు-5ఏ 4 ఏళ్ళు, అంతకుపైబడినది. 4.25 గం.

1. హార్ట్ చెస్టర్ 60స్వర ఎల్.డి. విల్సా 11, 2. ఉప్పుడి నేట్ 59స్వర ఎస్-రావు 7, 3. ఇంపీ 59 విల్సా 10 4. తనకవలి 57స్వం ప్రిన్సన్ 8, 5. వోలెంట్ విక్సన్ 54స్వర జాన్‌సన్ 2, 6. మైకా గిస్ట్ 50స్వర పి.గెడో 1. 7. జాన్ ఆఫ్ థోర్నాన్ 49స్వర కళం 3, 8. దాల్కన్ ట్రిబ్యూట్ 49 స్వర అజహారు 6, 9. ఎలిగెంట్ ఎంటర్ ప్రైజ్ 47 నెట్టో 9, 10. టీన్ లాపెటి 45 ప్యాసా 4. 11. బిగ్ స్లాప్ 45 రాసి 5

6వ రేసు:

మమాస్ మింక్ ప్లేట్ 1000 మీటర్లు, క్లాసు-4, 4 ఏళ్ళు అంతకు పైబడినవి 5 గం.

1. తాలామ్ 60 ఎల్ డి. విల్సా 5
2. వోబుల్ కిమ్స్ 57 థోమస్ 3
3. లిడ్‌లైన్ 55 ఎస్. రావు 6
4. గోలు డాలీ 55 అహాద్ 2
5. కిసన్ లా 48 ఆర్థర్ ఖాన్ 4
6. డీప్ కనెక్షన్ 46 స్వర పీరమణి 1

జాక్‌పాట్ రేసులు: 2, 3, 4, 5, 6.

ట్రిబల్: 4, 5, 6

1వ తరాలా: 3

2వ తరాలా: 5

ఎంపికలు

1వ రేసు మెజిస్టిక్ రాక్, కార్నోబల్ పాడి 2వ రేసు- సదరన్ కమాండ్ మాజిక్ కింగ్‌డమ్ 3వ రేసు- దక్కన్ స్టార్ కోరన్ 4వ రేసు- తంబరి బేడి, గేట్ ఎస్‌కేప్ 5వ రేసు- వార్ చెస్టర్, వోలెంట్ విక్సన్ 6వ రేసు- బల్లమ్ వోబుల్ కిమ్స్

డేస్ బెస్టు - దక్కన్ స్టార్.

ఇటలీలో సోషలిస్టు ప్రభుత్వం

రోం, ఆగస్టు 6:

జేరానికి తొలిసోషలిస్టు ప్రధానమంత్రిగా శ్రీ బెట్టినో క్రాక్సి ఎన్నికైనారు. అయన వయస్సు 49 ఏండ్లు. వృత్తిరీత్యా న్యాయవాది. ఐదు పార్టీలు ఎయిన ప్రభుత్వంలో చేరివున్నాయి. క్రిస్టియన్ డెమొక్రాట్లకు 16 పదవులు. మినిస్టర్ పదవి బ్లిక్ నన్నకు 3 పదవులు లభించాయి. నవంబర్ యుద్ధానంతరం ఇది దేశంలో 44 వ మంత్రివర్గం.

దేశంలో ద్రవ్యోల్బణం 15 శాతం మేరకు వున్నది. దీనిని వచ్చే ఎడాదికి 10 శాతానికి 1985 లో 7 శాతానికి తగ్గిస్తానని శ్రీ క్రాక్సినో హామీనిచ్చారు.

యువజన సమాఖ్య కార్యవర్గం

అదోని, ఆగస్టు 6:

అఖిల భారత యువజన సమాఖ్య అదోని శాఖకు శ్రీ బి. గుడుగూరిరెడ్డి (అధ్యక్షులు): శ్రీ శివరాముడు, శ్రీ పీరు సాబ్ (ఉపాధ్యక్షులు): శ్రీ కె. లక్ష్మీ రెడ్డి (కార్యదర్శి): శ్రీ శివానులు శ్రీ అశ్వర్థనారాయణ (సహకార్యదర్శులు), శ్రీ మనోహరి (కోశాధికారి) మరో 12 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

టీవీలో ఈరోజు

సాయంకాలం 4 గంటకి క్రీడా ప్రపంచం. కార్యక్రమంలోని వివరం. సమాచార రాజకీయాలు, ఖవాలి, ఇంగ్లీషు వార్తలు.

వా. 5.30 గం - హిందీ సినిమా

'బేకరార్'

తారాగణం: సునీల్‌దత్, నర్గీస్, తదితరులు.

వాల్తేరు - ఢిల్లీ మధ్య నేరుగా నడిచే రైలుకై అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 6:

వాల్తేరు నుంచి విజయవాడ మీదుగా న్యూఢిల్లీకి నేరుగా ఒక రైలును నడపాలని రైల్వే మంత్రి ఇం. కాంగ్రెస్ పార్టీ సభ్యుడు శ్రీ కె. ఎ. స్వామి అర్థించారు.

అలాగే వాల్తేరు నుంచి హైదరాబాద్‌కు మరో సూపర్ ఫాస్ట్ రైలును ప్రవేశపెట్టాలని శ్రీ ఖుర్షీద్ బాదిరికి ప్రాసిన లేఖలో అయన కోరారు.

ఇలా ఉక్కు కర్మాగారం పట్టణ అనుబంధ పరిశ్రమలు నెలకొల్పేందుకు స్థిరాస్తి, ఆర్థిక, పారిశ్రామిక సహాయాని అందించే ఏర్పాట్లు చేయవలసిన పరిశ్రమల మంత్రి శ్రీ ఎన్. డి తివారికి ప్రాసిన లేఖలో అయన అర్థించారు.

నోటీసు

ది అదవాని మ్యూచుయల్ బెనిఫిట్ పర్మనెంట్ ఫండ్ లిమిటెడ్, అదవాని

1983 సం. ఆగస్టు నెల 30వ తేది మంగళవారం ఉదయం 8.30 గంటలకు అదవాని మ్యూచుయల్ బెనిఫిట్‌పర్మనెంటు ఫండ్ లిమిటెడ్ కంపెనీ షేరు హోల్డర్ల అన్యువల్ జనరల్‌బాడీ మీటింగ్, అదవానిలో సదరు కంపెనీ వారి రిజిస్టర్డు ఆఫీసు (19వ వార్డు, రోడు నెం. 115, బి.ఎన్. టాకీసు రోడ్)లో జరుపబడునని షేరుహోల్డరులకు ఇందుమూలముగా తెలుపబడుచున్నది.

గమనిక 123వ పీయుసీవియములకు గల బ్యాలెట్సు పంపడమైనది. కావలసినవారు మరల కోరిన ఎడల ఇవ్వబడును.

(సం.) పట్టనశెట్టి, దినప్ప,
సెక్రటరి.

భారత తంతి తపాలా శాఖ

కండక్టర్ల పిలుపు ప్రకటన

ఈ క్రింది పనులు చేయుటకై పీ & టి, సివిల్ విభాగంనకు చెందిన అమోదిత మరియు అర్హులైన కాంట్రాక్టర్లు నుండి మరియు పీ డబ్ల్యూ డి/రాష్ట్ర పీ డబ్ల్యూ డి/ఎం ఇ ఎస్, మరియు రైల్వేలలో తగిన జాబితాలో గల వారి నుండి సీలువేసిన టెండరులు కండక్టర్లు భారత రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పీ&టి, సివిల్ డివిజన్ నెం. I, 3-4-847, బర్కత్‌పురా, హైదరాబాదు—27 (ఆంధ్రప్రదేశ్) వారికి 26-8-83 తేదీనాడు మ. 3-00 గంటల వరకు కోరబడుచున్నవి.

క్ర. నెం.	పనిపేరు	కండక్టరుకై పురమందిన అరవైనా ఖరీదు	ధరావతు సొమ్ము	కండక్టరు పూరం ఖరీదు (తిరిగి ఇవ్వబడదు)
1	2	3	4	5
1.	నారాయణ్‌ఖేడ్ వద్ద సిబ్బంది క్వార్టర్లు 1 నెంబరు టైప్ I. 1 నెంబరు టైపు II లను లోపలి మరియు వెలుపలి సర్వీసులతో సహా నిర్మించుట.	రూ 1,08,928	రూ 2725	రూ 31.20

కండక్టరు తేది 26-8-83 నాడు మ 3-30 గంటలకు తెరువబడును. ధరావతు సొమ్మును రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా ఆంధ్రప్రదేశ్ బ్యాంకులో డిపాజిట్ చేసి, డిమాండు డ్రాఫ్టు లేదా డిపాజిట్ యిట్ కాల్ ర

భారత ప్రభుత్వము – టెలికమ్యూనికేషన్స్ శాఖ

TELECOMMUNICATIONS ANDHRA PRADESH

హైదరాబాద్ టెలికం ఏరియాకు
1983వ సంవత్సరంలో (1 HY)
టెలిగ్రాఫ్ అసిస్టెంట్లు కావలెను

డివిజన్ పేరు	ఖాళీలు OC	SC	ST	Ex-SM	PH	RTP	మొత్తం	సగటు విద్యార్హత OC	సగటు విద్యార్హత SC/ST	దరఖాస్తు చివరి తేదీ
హైదరాబాద్ టెలిగ్రాఫ్ ట్రాఫిక్ డివిజన్.	-	-	-	-	-	9	9	70.8		చీఫ్ మేనేజర్ టెండెంట్, సి. టి. వో. అబిడ్స్, హైదరాబాద్ 500001

OC: ఇతర వర్గాలు. SC: షెడ్యూల్డ్ కులము. ST: షెడ్యూల్డ్ తెగ. Ex-SM: మాజీ సైనికులు. PH: అంగ వైకల్యం గలవారు. RTP: పూర్ అప్ ప్రెయిస్డ్ రిజర్వ్.

గమనిక:- టెలిగ్రాఫ్ అసిస్టెంట్ల కేడర్‌లో ఉద్యోగములయందు నియామకమునకై ఈ క్రింది స్వభావంగల వైకల్యం గల వికలాంగులు పరిశీలింపబడుదురు.

1) ఒక హస్తం గలవారు (వ్రాత పని చేయటానికి కుడి చేయి కలిగివుండాలని లేదు. ఎడమ చేయి పనిచేయగలిగితే చాలు.)

2) ఒక కాలు వుండి, కృత్రిమ కాలు లేదా క్రచెస్ సహాయంతో నడవ-గలిగి వుండవలెను.

ఖాళీలు మార్పునకు లోబడి యుండును.

జీతం స్కేలు:—రూ. 260—8—300—ఇబి—8—340—10—360 EB—420—ఇబి—12—480 మరియు అనుమతించు మామూలు అలవెన్సులు.

వయస్సు:—తేది 1—7—1983 నాటికి 18 మరియు 25 మధ్య ఉండాలి. (18 ఏండ్లు నిండనిండి, 25 ఏండ్లు నిండిఉండరాదు) వికలాంగుల విషయంలో అమలువందున్న నిబంధనలకులోబడి 10 సం. సడలింపబడును (1) ఎస్/ఎస్‌టి వారికి 5 ఏండ్లు. (2) మాజీ సైనికులు వగైరా వంటి కొన్ని ఇతర వర్గాలు వారికి అమలువందున్న నిబంధనల ప్రకారం హెచ్చు వయో పరిమితి సడలించబడును. టెలిగ్రాఫ్ అసిస్టెంటుల కేడర్‌వకు తక్కువ గల డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు కొనిండ్ల నిబంధిక సర్వీసు పున్న పక్షంలో హెచ్చు వయో పరిమితి 35-ఏండ్ల వరకు సడలించ బడును.

జనన విద్యార్హతలు:

మ్యాట్రిక్యులేషన్ లేదా బోర్డ్/యూనివర్శిటీచే గుర్తింపబడిన తత్సమాన పైన పరీక్ష యందు పుత్తీర్ణత.

వయోమితి:

పై పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా నియామకం జరుగును. హెచ్చు విద్యార్హతలు గలవారికి బోనస్ మార్కులు ఇవ్వబడును.

దరఖాస్తు చేయవలసిన విధానము;

పూర్తిస్కేప్ సాదా కాగితం పైన ఈ క్రింది వివరాలను తెలుపుచూ, అభ్యర్థి యొక్క స్వదస్తూతితో లేదా పైపు చేయబడిన దరఖాస్తు భర్తీ చేయవలెను. ఆఫీసు ఉపయోగం నిమిత్తము దరఖాస్తు పైన (పోస్టాగ్రాఫ్ కొరకు) ఇవియు దిగువ భాగంలో తమవంత స్థలం వదలి పెట్టవలెను.

(1) దరఖాస్తు చేసిన ఉద్యోగం పేరు (పెద్ద అక్షరములలో) (2) దరఖాస్తు చేసినదివిజన్ (పెద్ద అక్షరములలో) (3) అభ్యర్థి పూర్తి పేరు (పెద్ద అక్షరములలో) (4) తండ్రి/భర్త పేరు (5) వ్రస్తుత చిరునామా (6) శాశ్వత చిరునామా (7) పుట్టిన తేది (8) పుట్టిన స్థలము (9) 1—7—1983 తేదినాటికి వయస్సు (10) మీరు యస్ సి/యస్ టి లకు చెందినవారా? కులం తెలుప వలెను. (11) మాజీ సైనికులా? అయితే (i) డిస్చార్జి అయిన తేది తెలుపవలెను.) (12) మీరు వికలాంగులా? అయితే వివరాలు మరియు డాక్టర్ సర్టిఫికెటుతోపాటు విదర్భనం వంపండి. (13) విద్యార్హతలు: (i) పాసైన పరీక్ష పేరు (ii) యూనివర్శిటీ/బోర్డ్ పేరు (iii) పాసైన సంవత్సరం (iv) తీసుకొన్న సబ్జక్టులు (v) ఒక్కొక్క సబ్జక్టుందు పొందిన మార్కులు (vi) మొత్తం మార్కుల శాతం. (14) మీ పేరు సమోదు కాబడిన ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీ పేరు, రిజిస్ట్రేషన్ నెంబరు మరియు తర్వాతి రెన్యూవల్ తేదీతో సహా (15) మీరు ఏదైనా వయస్సు మినహాయింపు క్రింద దరఖాస్తు చేస్తున్నారా? అయితే ఏ వర్గం క్రింద? (16) మీరు ఏప్పుడైనా ప్రభుత్వోద్యోగం నుండి తొలగించ బడినారా / డిస్మిస్ చేయబడినారా? అయితే కారణాలు తెలుపండి. (17) మీరు పీ& టీ సర్వీసులో వున్నారా? అయితే హోదా మరియు ఆఫీసు పేరు తెలుపండి. (i) నిరవధిక సర్వీసు ప్రారంభమయిన తేది.

DECLARATION:

I, ... hereby declare that the statements made in this application are true to the best of my knowledge and belief. If any information furnished herein is found to be false or incorrect my selection, if made will be null and void without prejudice to such further action as the P & T Department may decide to take against me for furnishing false or incorrect information.

Place:
Date: Signature of applicant.

శిక్షణ:

శిక్షణ 3 నెలలు. ఈ కాలములో నెలకు రూ. 130/— స్టయిఫెండు చెల్లించబడును. 1983 అక్టోబర్/నవంబర్‌లో మొదటి జట్టు శిక్షణకు ఏలువ బడుదురు.

సూచన:

దరఖాస్తుదారు అతను/ఆమె దరఖాస్తుచేయు డివిజన్‌నందు చేరు ప్రాంతం పరిధిలోని ఏదో ఒక ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజియందు అతని/ఆమె పేరు రిజిస్టరు కాబడి వుండవలెను. (2) వయస్సు, అర్హతలు యస్ సి/ఎస్ టి, మాజీ సైనికులు వగైరా క్లెయిములు విదర్భనమునకై సర్టిఫికేట్లు/టెస్టిమోనియల్స్ తొలుత్రబా కాపీలను మాత్రమే గజిటెడ్ అధికారిచే అటెస్టు చేయించి దరఖాస్తులోపాటు పంపవలెను. (3) అసంపూర్తి దరఖాస్తులు లేదా సరియైన సర్టిఫికేట్లు/సమాచారంతో లేని దరఖాస్తులు తిరస్కరించబడును. (4) దరఖాస్తుతొలుత్రబా కడిచైవున దరఖాస్తుదారులు ఇటీవలి పాస్‌పోర్ట్ సైజు ఫొటోగ్రాఫు ఒకటి అంటించవలయును. మరొక ఫోటో కాపీని దరఖాస్తులో పంపవలెను. ఈ ఫొటోను ఒక గజిటెడ్ అధికారిచే వారి అధికార ముద్రలో సహా అటెస్టు చేయబడి వుండవలెను.

పర్వీసు నిబంధనలు:

విన్నికైన అభ్యర్థులు కేంద్ర ప్రభుత్వంలో కనీసం ఐదు (5) ఏండ్లుపాటు పనిచేయగలమని హామీగా బాండు ఇవ్వవలెను. ఎన్నికైన అభ్యర్థులు సాధారణముగా నియామకపు యూనిట్ ప్రాంతీయ పరిధిలోగా నియమింపబడుదురు. ఐతే భారత దేశములో ఎక్కడికైనను బదిలీ చేయబడుదురు.

ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి పరిధి:

డివిజన్ పేరు	ట్రాఫిక్ డివిజన్ పరిధిలోకి వచ్చు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి
హైదరాబాద్ టెలిగ్రాఫ్ ట్రాఫిక్ డివిజన్.	హైదరాబాద్/రంగారెడ్డి/సికిందరాబాద్.

దరఖాస్తులలో స్వంత చిరునామాగల్గి 22.5×10 సెం.మీ. సైజుగల స్టాంపులు అంటించని 2 కవర్లు జతపర్చి, చీఫ్ మేనేజర్ టెండెంట్, టెలిగ్రాఫ్ ట్రాఫిక్, హైదరాబాద్ డివిజన్, సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీస్, అబిడ్స్, హైదరాబాదు-500001 వారి కార్యాలయమునకు పంపవలెను. దరఖాస్తులు పంపు కవరుపై "Application for Recruitment To the Cadre of Telegraph Asistants in Hyderabad Telegraph Traffic Division" అని స్పష్టంగా వ్రాయవలెను.

భర్తీచేసిన దరఖాస్తులు అందుకోబడు చివరి తేది 26-8-1983.

అమెరికాకు చెందిన మొట్టమొదటి మహిళా వ్యోమగామి శాలీరైడ్ ఛాలెంజరిలో వివిధ కార్యకలాపాలను నిర్వహిస్తూ ఉండటం ఈ ఫొటోలో చూడవచ్చును. పైవరుసలో ఆమె భూమిమీద ఉన్న కంట్రోలర్స్‌తో మాట్లాడుతున్నారు. ఒక ప్రయోగానికి సంబంధించి ఫొటోలు తీస్తున్నారు. క్రింది వరుసలో ఆమె నిద్రపోతూ ఉండటం, స్కూబ్రైవర్‌తో పనిచేస్తూ ఉండటం చూడవచ్చును.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:

స్వరాజ్యం - వెంకటేశ్, తిరుమల మిరాడీలక్స్, సత్యం, విమల్ ప్రకాశ్, రాజేశ్వరి, శ్రీదేవి రాధిక.
ముక్కు పుడక - సంగం, ప్యారడైజ్ కోణార్క్, మీరా, గోకుల్ శోభన
పెంకి పటం - సుధ
దొంగంత దొంగ - అప్సర
అడవివింహాలు - రామ్
పులి-జెబ్బులి - బాలాజి
సంపూర్ణరామాయణం - కల్పన
ఇల్లాలికోరికలు - విజయలక్ష్మి
రామరాజ్యంలో భీమరాజు - జనంత్, ప్రభాత్,
రోషగాడు - శాంతి, చిత్రాజీ,
కళ్యాణమండం - శ్రీ లక్ష్మి టాకీస్
పెళ్లి చేసి చూపిస్తాం - దీపక్
అగ్నిశ్వాసం - సుదర్శన్-70, మేనక
మగమహారాజు - మహేష్, అంజలి
దుర్గాదేవి - సుదర్శన్ 35, అలంకార్.
సాగర సంగమం - దేవి,
కుండకాపురము - కారకరామా
బహుదూరపు బాటసారి-సంధ్య 35,
ముందడుగు - సంధ్య 70
మాయగాడు - జగత్

హిందీ:

నమక్ హరామ్ - యశోధర
వూల్ అవుర్ పత్థర్ - జీయా
జాసీదోస్ - పర్‌హీన్, మంజు, రజాడీలక్స్, అమరావతి అంబ, కమల్, మను, సుధాడీలక్స్,
హమ్ కిసీ సే కమ్‌నహీ - ప్రభాత్
అమర్ అక్బర్ అంథోని - వెంకటరమణ
డేట్ ప్రేమ్ - శ్రీ రమణ
చోర్ మచయేషోర్ - మనోహర్
సావన్‌బాదోన్ - అశా
పిల్ పీలా - సైక్లైన్
రాజ్‌కుమార్ - లత
రామ్ అవుర్ శ్యామ్ - అశోక్, శ్యామ్
పద్మ - జ మృ ద్,
అర్ - రామకృష్ణ-70,
జస్టిస్ చౌదరి - వన్నె, అల్కా అంబా
మంగ్రూ - సంతోష్ 70, నటరాజ్, మారణ్,
బోర్-పోలీస్ - రామకృష్ణ 35.
కౌశల్ - రాయల్, అనంత్
రిస్తా కాగజ్ కా - నవరంగ్
మహాన్ - మహేశ్వరి,
అంధా కానూన్ - పరమేశ్వరి
అవతార్ - దిల్‌షాద్
హిమ్మత్‌వాలా - విక్రాంతి,

ఇంగ్లీషు:

వైల్డర్‌నెస్ ఫామ్లీ - కిశోర్
కానన్ ది బార్బేరియన్ - పద్మావతి
మెడిసన్ డైమ్స్ - టివోలి
వార్ ఏ హైజాక్ - సంగీత్-70
కిల్లర్ నై-009 - మహేష్
కైల్ బ్లేడ్ అపాచీ - స్టెర్లింగ్
మాడ్ మనీ కుంగ్ ఫూ - శ్రీనివాస 35,
సాపెక్‌హార్వర్స్ - ప్రభాత్ 70
కాన్సెల్ అండ్ వి. డి. - టివోలి.

మలయాళం;

కామరాత్రులు - సాగర్
చుడ - లైట్ హౌస్
ట్రైప్సీ - క్రీంలాండ్
యవ్వన దాహం - ప్యాలా

తమిళం

బాలనాగమ్మ - స్టెర్లింగ్
ఓడు పుల్లాంగ్ తుయిల్ అడువు
ఊదుగిరడు - టివోలి టిన్సీ

ఇంగ్లీషు:

ది గ్రేట్ ట్రైన్ రాబ్బరీ - ప్రభాత్ (1-45)
దిలాన్ట్ బాల్టన్ - సంగీత్ (1-45)

మలయాళం:

యవ్వన దాహం - కిశోర్
సెక్స్ ఎంబిలి - ప్రభాత్-70
సిర్క్ ఇ నైట్స్ - అశోక్

దేవి కన్యాకుమారి - శ్రీ లక్ష్మీటాకీస్
కళ్ళు లర్ కళ్ళు - సుభాష్
తరంగిణి - శాంతి

హిందీ:

సద్మ - ప్రభాత్
చోర్ సిపాహి - పద్మావతి (11.30గం)
అప్నాపన్ - ప్రభాత్ 35
బే-ఖబర్ - రాయల్
సుప్ మేరీ లైలా - దిల్‌షాద్
డిస్కో డాన్సర్ - పరమేశ్వరి, నటరాజ్
నమక్‌హలాల్ - మహేశ్వరి 71
అర్ - ఆనంద్
మామూమ్ - సంతోష్
ఆనోప్యార్‌కోరే - వన్నెన్ 35 సంగీత్-70
అమ్మేసామ్మే - నవరంగ్
దిల్ అఖరి దిల్‌హై - పర్‌హీన్
కీచర్ - రాజా దీలక్స్
వారంటా - జమ్మూద్

తమిళం

బాలనాగమ్మ - స్టెర్లింగ్
ఓడు పుల్లాంగ్ తుయిల్ అడువు
ఊదుగిరడు - టివోలి టిన్సీ

ఇంగ్లీషు:

ది గ్రేట్ ట్రైన్ రాబ్బరీ - ప్రభాత్ (1-45)
దిలాన్ట్ బాల్టన్ - సంగీత్ (1-45)

మలయాళం:

యవ్వన దాహం - కిశోర్
సెక్స్ ఎంబిలి - ప్రభాత్-70
సిర్క్ ఇ నైట్స్ - అశోక్

పాకిస్తాన్ ప్రతిపక్ష నాయకులపై నిషేధాజ్ఞలు

కరాచీ, ఆగస్టు 6:

ప్రతిపక్ష నాయకులు సైనిక శాసనం దిక్కరించి పంజాబ్‌లో ప్రవేశించితీరుతామని ఒక సమావేశంలో నిశ్చయించారు. కాని వారు అలా ప్రవేశించకుండా ప్రభుత్వం నిషేధాజ్ఞలు జారీచేసింది. ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమ నాయకులు 12 మందికి ఈ నిషేధాజ్ఞలు వర్తిస్తాయి. ఆగస్టు 14వ పంజాబ్‌ల నిరసన సమావేశాలకు హాజరవాలని వారు తీర్మానించారు.

పరిగా అదే రోజున దేశాధినేత మహమద్ జియా ఉల్-హక్ ప్రొ త్తరహా ప్రభుత్వ స్థాపన గురించి ప్రకటన చేస్తారు. రాజకీయ పార్టీలు సైనిక శాసన నిబంధనలను దిక్కరిస్తాయి.

పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ అధ్యక్షులు శ్రీ గులాం ముస్తఫా పాలిని నుంచి తిరిగి రాగానే ఈ నిషేధం విధింపబడింది. భుట్టో భార్య శ్రీమతి నస్రత్ చికిత్సకై పారిస్‌లో వున్నారు. ఆమె కూడా నిరసన ప్రదర్శనలను బలపరిచారు.

శ్రీ జియాఉల్ హక్ నియమించిన కమీషన్ అధ్యక్ష తరహా రాజకీయ వ్యవస్థ నెలకొల్పాలని సూచించినట్లు తెలిసింది. ప్రధాన కార్యనిర్వాహణాధికారిని "అమీర్" అంటారు. ప్రజలే ఇతనిని నేరుగా ఎన్నుకుంటారు. కేంద్ర రాష్ట్ర శాసన సభలకు కూడా ఎన్నికలు జరుగుతాయి. కాని పార్టీల పద్ధతి వుండదు.

మొత్తం 15 మంది సభ్యులుగల ఈ కమీషన్‌కు మౌలానా డాఫర్ ఆహమద్ అన్సారి అధ్యక్షులు. ఎన్నికల ప్రచార సభలు, ఊరేగింపులను పరిమితం చేయాలని ఈ కమీషన్ అభిప్రాయపడిందని "జంగ్" పత్రిక ప్రచురించింది. వారి ఎన్నిక ఖర్చులు ప్రభుత్వమే భరించాలి. రేడియో, టి. వి. లలో ప్రసంగించేందుకు అభ్యర్థులకు అవకాశమివ్వాలి.

స్వచ్ఛంద సంస్థలు బలహీన వర్గాలవారిని ఆదుకోవాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కర్నూలు, ఆగస్టు 6:

చేనేత్ వాడు కర్నూలు పట్టణంలో ధర్మాపేట హరిజన గిరిజనులకై స్టేట్ బాంక్, ఇండియన్ ఓవర్‌సీస్ బాంక్‌ల ద్వారా కట్టుమిషన్లు, కిజెలు, హిప్పోహాల్టర్ మొదలగునవి రుణాలుగా ఇస్తిం దాడు.

ఈ సందర్భంగా జరిగిన సభలో సంకొట్టాడు శాసన సభ్యుడు శ్రీ వి. శేషయ్యనరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యస్.సి. వి.సి. కార్పొరేషన్ ముఖ్య అధికారి శ్రీ జీవరత్నం సభకు అధ్యక్షత వహించారు. ప్రాజెక్టు చేర్‌మెన్ డాక్టర్ వెంకటేశ్వర్లు సభికులను స్వాగతం పలుకుతూ, బలహీనవర్గాలను, హరిజన గిరిజనులను తమ సంస్థద్వారా దత్తత తీసుకొని వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి ఇలాటి సభకం చేపట్టామని వివరించారు. ఈ పథకం విషయంలో సహకరించిన బాంక్ మేనేజర్ శ్రీ శర్మ శ్రీ మూర్తిలను శ్రీ జీవరత్నంను అభినందించారు.

ముఖ్య అతిథి శ్రీ శేషయ్యనా రెడ్డి మాట్లాడుతూ బలహీన వర్గాలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికిను ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుచేస్తోందని అయినా స్వార్థపరులు సంస్థలుకూడా ఇలాంటి పథకాలు చేపట్టి నప్పుడే మరింత త్వరితంగా పురోగతిని సాధించే అవకాశం కలుగుతుందని అన్నారు.

శ్రీ జీవరత్నం మాట్లాడుతూ ప్రభుత్వం వారు ముఖ్యంగా హరిజన, గిరిజనులు, బలహీన వర్గాల వారికోసం కోట్లుఖర్చు చేస్తున్నా ఇంకా అనేకలక్షల మంది దరిద్ర దేశ దాటని వారు మిగిలిపోతున్నారని, అలాటి నిరుపేదలను ఆదుకునేందుకు డాక్టర్ వెంకటేశ్వర్లు లాంటి యువకులు పూనుకోవడం హర్షదాయకమన్నారు. రాష్ట్ర శేనేత్ ఉపాధ్యక్షులు శ్రీ బుచ్చన్న శ్రీ సూర్యనారాయణ ఐ.ఓ.బి. బాంక్ మేనేజర్, శ్రీ శర్మ ఎస్.బి.ఐ. మేనేజర్ శ్రీ మూర్తి ప్రముఖులు కూడా సభలో ప్రసంగించారు. తర్వాత శ్రీ శేషయనా రెడ్డి 51 పేద బరీదు చేసే 30కిజెలు, 20 పేద బరీదు చేసే 16 కుట్టు మిషన్లు, 30 పేద బరీదుచేసే 1 హిప్పోహాల్టర్ డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు ద్వారా పంపిణీ చేశారు. (వి)

పెద్దమంగళారం జి. ప. ఉ. పాఠశాల కూలక తప్పదు

హైదరాబాదు, ఆగస్టు 6:

రంగారెడ్డిజిల్లా చేవెళ్ల తాలూకా పెద్దమంగళారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం కూలడం ఇతనో చెప్పలేం. గత పారంరోజులుగా మొ తరగతులుండి ఐదుతరగతులువరకు విద్యార్థులకు పవతిలేక ఇళ్ళకు పంపించాల్సి వచ్చింది. కూలడానికి సిద్ధంగా ఉన్న గదులను పిల్లల్ని పంపటానికి ఉపాధ్యాయులు వెనకాడుతున్నారు. విద్యార్థులతల్లిదండ్రులు కూడా పాఠశాలకు పంపటానికి ఇష్టపడటం లేదు. గత రెండు సంవత్సరాలుగా అధికారులకు విజ్ఞప్తులుచేస్తూనే ఉన్నా భవన నిర్మాణానికి జిల్లా పరిషత్ వాడు పూనుకోవటంలేదు.

అతి స్వల్ప మరమ్మతులను నిర్లక్ష్యం చేయటంవల్ల పాఠశాల భవనం కుప్ప కూలేస్థాయికి చేరింది. జిల్లా పరిషత్ అధికారులు పాఠశాలకు వైన్స్‌హాల్ సదుపాయం కల్పించలేదు.

ఏడు, ఎనిమిది, తొమ్మిది తరగతుల విద్యార్థుల సంఖ్య పెరిగిన కారణంగా షెడ్డు ఏర్పాటు చేసి అవసరమైన ఉపాధ్యాయుల నియామకానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

గొట్టపుబావి అట్టహాసం

చేవెళ్ల తాలూకా పెద్దమంగళారం గ్రామంలో బలహీన వర్గాలగృహ సముదాయం వద్దిలో నివ్విన గొట్టపుబావి అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిరుపయోగంగా ఉంది. గొట్టాలు దింపటంలో జరిగిన పొరపాటు కారణంగా నీరుపైకి రావటంలేదు. ఈ విషయం తెలిసి ఉన్నా హాండిల్ అమర్చి చుట్టూ సిమెంట్ అరుగు నిర్మించి తమపంతు అయిపోయినట్లుగా చేతులు దులుపుకున్నారు. జరిగిన పొరపాటు నరిదిద్ది గొట్టపుబావిని ఉపయోగంలోకి తేకుండా అధికారులు ప్రవర్తించిన తీరు ఆశ్చర్యంగా ఉంది. గొట్టపుబావి నిర్మాణానికి సుమారు అరువేలు ఖర్చు అవుతుందని తెలిసింది. ఈ కాలనీలో ఉన్న గొట్టపుబావి ఉపయోగంకొరకు వెంటనే చర్యలు తీసుకోవాలని కాలనీ వాసి శ్రీనివాసరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మానుకోట కాల్పులు ఖండన

నిజామాబాదు, ఆగస్టు 6:

మానుకోటలో రాడికల్ యువజన సంఘం సభ్యులపై జరిగిన పోలీసు కాల్పులను నిజామాబాదు జిల్లా పౌరహక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సి.హెచ్. మధు ఖండించారు.

విరసం సభ్యుడు శ్రీ వరవరరావు అరెస్టును కూడా ఆయన ఖండించారు.

తూప్రాన్‌లో మహంకాళి జాతర

తూప్రాన్, ఆగస్టు 6

మెదక్ జిల్లా గజ్వేల్ తాలూకాలోని తూప్రాన్ గ్రామములో యాధా ప్రకారము ఈ సారి కూడా ఉజ్జయినీ మహంకాళి జాతరను ఘనంగా జరపడానికి చురుకుగా పన్నాహాలు జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల లోపే మరో భాగంగా శ్రీ మహాలక్ష్మీ దేవి, శ్రీ ముత్యాలమ్మ దేవి ఉత్సవాలు కూడా జరపాలని ఇత్సవట దేవస్థాన కమిటీ తీర్మానించింది. ఈ నిర్ణయము మేరకు ఈ నెల 7 నుండి 9 వరకు వరుసగా మూడు రోజులు ఈ ఉత్సవాలు జరుగుతాయని కమిటీ వారు తెలిపారు.

రాఘవేంద్రస్వామి బృందావన్ ప్రతిష్టాపన

గజ్వేల్ తాలూకా లోని వాతవరం శ్రీ లక్ష్మీ నృసింహ్మ స్వామి దేవాలయ పరిసరం లోనే శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనం కొందరు భక్తులు నిర్మించి దేవాలయ ప్రతిష్టాపన చేయించారు. ఈ ఆలయములో బాలు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్టాపన కూడా జరిగినట్లు వాడు తెలిపాడు.

హైదరాబాదు, ఆగస్టు 6:

ఎల్లోరా ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ ఇంజన్‌లో కొన్ని సాంకేతిక కారణాల వల్ల మొదట్లో అమర్చినట్లు కాక 13 తేదీ నుండి నడుస్తుందని దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. మన్మాడ్ పూర్ణా పాసింజరు బయలుదేరే వేళలు కూడా అవాటి నుండే అమలులోకి వస్తాయి.

డా॥ వి. విసుబ్బారావు R.M.P
ప్రసిద్ధ సెక్స్‌పర్ట్ నిర్వాత
గౌతమరసాయనశాల, బాపట్ల

BREASTONE
పత్రోజ సౌందర్య
వనితా
రూపమునకు
గౌతమరసాయనశాల, బాపట్ల

★ విజ్ఞప్తి ★

తిరుపతి S.V. ఓరియంటల్ కాలేజిలో ముప్పది సంవత్సరములకు పైగా సాహిత్యాచార్యత్వమును నిర్వహించి ఆగస్టు 83లో పదవీ విరమణ చేయనున్న పంప్కృతాంధ్ర హిందీబాషలలో ప్రసిద్ధపండితుడగు శ్రీ N.C.V. పరవస్తోచార్యులవారిని పన్నానించుటకై S. V. O. C. ప్రిన్సిపాల్ డా. K. S. R. జిత్ గారి అధ్యక్షతన పన్నాన సంఘమేర్పడినది. శ్రీ ఆచార్యుల వారి శిష్యులు, అభిమానులు దయతో క్రింది అడ్రస్సుకు ఉదారముగా విరాళములను డి. డి. లేక చెక్కు ద్వారా పంపి సహకరించ ప్రార్థన.

డి. నాగసిద్ధారెడ్డి, కార్యదర్శి.
శ్రీ N. C. V. పన్నాన సంఘము,
S. V. O. కాలేజి, తిరుపతి.

AMBICA DURBAR BATTI

అంబికా వారి మనవి

అంబికా దర్బార్ బత్తి వాడకపుదార్లు అందరికి తెలియపర్చునది ఏమనగా అంబికా దర్బార్ బత్తి రేట్లు ది.1-8-1982 నుండి ఏ రేట్లు అమలులో ఉన్నవో అవే రేట్లు యిప్పుడు కూడా అమలులో ఉన్నవి. మేము కొత్తగా రేట్లు ఏమియు పెంచలేదు. ఈ విషయం వాడకపుదార్లు గమనించ గోర్తాము. మేము రేట్లు మార్పుచేసినచో అది పత్రికా ముఖంగా మీకు తెలియ పరుస్తాము.

ఇట్లు
అంబికా కెమికల్ ప్రొడక్ట్సు (రిజిష్టర్డు)
పవరుపేట, ఏలూరు.

VANI/ELR

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
1983 దీపావళి కథల పోటీ
మొత్తం రు. 6000ల బహుమతులు

ఎప్పటిలాగే ఈ సారి కూడా దీపావళికి కథానికల పోటీ పెడుతున్నాము..... పోయిన సేడాదిలాగే యీ సారికూడా సంపాదకుని ఎన్నికలో ఉత్తమంగా వచ్చిన ఆరు కథలను ఆంధ్ర సచిత్ర వార పత్రిక' దీపావళి సంచికలో, ఆతరువాతి సంచికలో వేస్తాము. అటుతరువాత పాఠకుల చాలటో నిర్వహిస్తాము.

ముగింపు తేదీ 31.8.83 → బుధవారం...

పోటీలో ఎన్నికైన ఆరు కథలకు ఒక్కొక్కదానికి రు. 600/- లు చొప్పున బహుమతులు ఇస్తాము. అటు తరువాత చాలటో లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో వచ్చిన మూడు కథలకు రు. 650/-, రు. 550/-, రు. 450/- ల వంతున అదనపు బహుమతులు యివ్వడమేగాక మిగిలిన మూడు కథలకు రు. 250/- ల చొప్పున మూడు కన్సోలేషన్ బహుమతులు అందజేస్తాము.

1. కథ రాసేటప్పుడు ఆంధ్ర సచిత్ర వార పత్రికలో వాడుగు పేజీలు మించకుండా వుండాలి. 12 అరటాపులు దాటకుండా వ్రాస్తే రాయి. విడివి ఎక్కువ అయిన కథలకు బహుమతి రాగం అవకాశాలు చాలా తక్కువ అని గమనించాలి.
2. కథాన్నువు తెలుగువారి సామాజిక జీవితానికి సంబంధించి వుండాలి.
3. అనువాదం, అనుసరణ, అనుకరణ, కాపీ కథలు పంపకూడదు. ప్రసార మైనవి, ప్రచురణ అయిన లేదా అర పత్రికలకు పంపబడి పరిశీలనలో వున్న కథలు అసలే పంపకూడదు.
4. పై అంశాల మేరకు రాసే పత్రం పతి కథలోపాటు విరిగా వుండి తీరాలి. కలంపేరు వాడినా అసలు పేరు, చిరునామా వివరాలు వ్రాయాలి.
5. కథలోపాటు రచయిత పేర్లు పడవు. కథల్లో తరువాత వారి పరిచయం లోపే వేస్తాము.
6. రచనపై పేజీలు వస్తే రచయితకే బాధ్యత. పరిశీలించి వుంటుంది.
7. పోటీలో నెగ్గిన కథల రచయితలు తమ ఫోటో, జీవిత చరిత్ర వివరాలు మొదలైనవాటిని పంపినట్లయితే ప్రచురణకు అంగీకరించాలి.
8. ముగింపు తేదీ దాటిన తరువాత అందిన కథలను పరిశీలించి వీలువెంబడి పరిశీలిస్తాము. పోటీకి పంపిన కథలను తిప్పి పంపేస్తుంటాము. తిప్పి పంపలేము.

SRVR

VANI/ELR

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ రుధిరోద్గారి నామ సం. ఆషాఢ బ. చతుర్దశి ఆదివారం

1983 వ సం. ఆగస్టు 7 ఆదివారం. త్రయోదశి: వ. 8.17, చతుర్దశి: తె. 4.39, పుష్య సా. 7.17., వర్జ్యం : వ. 8.37 ల. 10.03 వరకు., దు. 2.18 ల. 3.42 వరకు.

1983వ సం. ఆగస్టు 8 సోమవారం. అమావాస్య: రా. 12.48, పుష్య : సా. 4.21, వర్జ్యం: రా. 3.31 మొదలు 4.55 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
వొరులకు నవి పేయకునికి పరాయణము పరమ ధర్మవథమంటికెల్లన్,
[మహాభారతము]

శ్రీ రుధిరోద్గారి నామ సం. ఆషాఢ బ. చతుర్దశి ఆదివారం

జగన్నాథ మిశ్రాకి అధిష్ఠాన వర్గం సూచన

బీహార్ ముఖ్యమంత్రి డాక్టరు జగన్నాథ మిశ్రాను పదవి నుంచి తప్పుకోవలసిందిగా ఎట్టకేలకు కాంగ్రెసు (ఐ) అధిష్ఠాన వర్గం - అనగా ఆ పార్టీ అధ్యక్షురాలు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ - సూచించినట్లు వార్తలు వెలువడ్డాయి. ఈ వార్త నిజమైనా, కాకపోయినా బీహార్ శాసనసభా కాంగ్రెసు (ఐ) పార్టిలో డాక్టరు మిశ్రా పట్ల వ్యతిరేకత క్రమేపి పెరుగుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. శాసనసభా పార్టీ సభ్యుల సంఖ్య 192 కాగా, వీరిలో సుమారు 60 మంది ముఖ్యమంత్రిని వ్యతిరేకిస్తున్నారని చెప్పబడుతోంది. ఈ అసమ్మతి వర్గీయులు గత నెలలో మాజీ మంత్రి శ్రీ ఎల్. పి. సాహి ఇంట్లో సమావేశమై తమ వ్యూహాన్ని రూపొందించుకున్నారట. సమావేశంలో జరిగిన నిర్ణయాన్ని అనుసరించి దాదాపు 40 మంది కాంగ్రెసు (ఐ) శాసన సభ్యులు ఢిల్లీ వెళ్లి అఖిల భారత కాంగ్రెసు సంఘం (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ రాజీవ్ గాంధీని కలిసి, డాక్టరు మిశ్రాని తొలగించ వలసిన అవశ్యకతను వివరించారు. రాష్ట్రంలో అవినీతి పెచ్చు మీరిందనీ, శాంతి భద్రతలు దెబ్బతిని పోయాయనీ, డాక్టరు మిశ్రా పదవిలో కొనసాగినంత కాలం ఈ పరిస్థితిని మెరుగు పరచటం సాధ్యం కాదనీ వీరు శ్రీ రాజీవ్ గాంధీకి విన్నవించటంగా తెప్పించినట్లు తెలిసింది. ఇందుకు ప్రతిగా డాక్టరు మిశ్రా తన అనుచరులైన పలువురు శాసన సభ్యులను ఢిల్లీకి పంపి, అసమ్మతివర్గం కూట వివవద్దని కాంగ్రెసు (ఐ) కార్యనిర్వాహక అధ్యక్షునకు, తదితర సీనియర్ నాయకులకు చెప్పించారట. దరిమిలా జులై 26వ తేదీన ముఖ్యమంత్రి కాంగ్రెసు (ఐ) శాసనసభా పార్టీ సమావేశం ఏర్పాటుచేసి, "ఢిల్లిలో తనకు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్రని" గూర్చి చెప్పినట్లు తెలిసింది. డాక్టరు మిశ్రాని ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగిస్తే కొత్త నాయకుని ఎన్నిక వ్యవహారం శాసనసభా పార్టీకే విడిచిపెట్టాలనీ "పైనుంచి" ఎవరినీ రుద్దరాదనీ, ముఖ్యమంత్రికి బాగా పన్నిహితులైన ఇద్దరు సభ్యులు ఆ సమావేశంలో అధిష్ఠానవర్గాన్ని కోరినట్లు వార్తలు తెలుపుతున్నాయి. డాక్టరు జగన్నాథ మిశ్రాయే వీరిచేత ఈ సూచన చేయించి ఉంటారని భావించటంలో తప్పులేదు. అసమ్మతి వర్గం బెడద ఉన్నప్పటికీ, శాసనసభా పార్టీలో ఇంకా డాక్టరు మిశ్రాకే అధిక సంఖ్యాకుల మద్దతు ఉన్నట్లు చెప్పబడుతోంది. అందువల్ల కొత్తనాయకుని ఎన్నిక వ్యవహారాన్ని అధిష్ఠానవర్గం శాసనసభా పార్టీకి విడిచిపెట్టడమే జరిగితే డాక్టరు మిశ్రా వర్గానికి చెందిన వారే ఎన్నిక కావటం తథ్యం అని భావించవచ్చు. అధిష్ఠానవర్గం ఇందుకు అంగీకరించినట్లయితే డాక్టరు మిశ్రాని పదవి నుంచి తొలగించి ప్రయోజనమే ఉండదు. కనుక ఎన్నిక ప్రసక్తి ఉండకపోవచ్చు. ఏది ఏమైనా డాక్టరు మిశ్రా అధిష్ఠానవర్గం సూచనను అంత తేలికగా ఆమోదించి పదవి నుంచి తప్పుకుంటారని ఊహించటం కష్టం. ఒక వేళ తప్పుకున్నా ఆయన మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ అంతూలేవలె పార్టీలో ఒక బలమైనవర్గానికి నాయకత్వం వహించి, కొత్త ముఖ్యమంత్రికి వక్కలో బల్లెంవలె తయారు అవుతారనటంలో సందేహంలేదు. డాక్టరు మిశ్రా అవినీతి పరుడుగానే కాక, దురహంకారిగా, "ప్రెస్ బిల్లు" వంటి దుష్ట శాసన నిర్మాతగా కూడా పేరు మోసినవారు. ఇలాంటి వ్యక్తిని పార్టీ అధిష్ఠాన వర్గం ఇంత కాలం పదవిలో కొనసాగనివ్వటమే ఆశ్చర్యం అనుకుంటే, సుప్రీం కోర్టుతీర్పు ఒకటి తనకు అనుకూలంగా రావటంతో డాక్టరు మిశ్రాకి కొత్త ఊపిరి వచ్చినట్లు అయింది. కాంగ్రెసు (ఐ) అప్రతిష్ఠపాలు కావడానికి, ప్రజాభిమానం కోల్పోడానికి అంతూలే, మిశ్రా వంటి వారే కారణమంటే అతిశయోక్తికాదు. ఇలాంటి వారిని తొలిగించి కాంగ్రెసు (ఐ)ని క్షాళనం చేయడం ఎంత ముఖ్యమో, పార్టిలో ప్రజాస్వామ్య పద్ధతులను ప్రవేశపెట్టడం కూడా అంత ముఖ్యమని ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్ర శాసనసభలకు జరిగిన ఎన్నికలు స్పష్టం చేశాయి.

తుపాన్‌లు యీ కాలంలోనే ఎందుకు వస్తాయి?

ప్రతి సంవత్సరము మనకు వార్షికంగా నిర్ధ్వంసమును కలుగజేస్తున్న ప్రకృతి శక్తులలో తుఫానులు మొట్టమొదటివి. అటువంటి తుఫానులు పుట్టు పూర్వోత్తరాలు తెలుసుకోవడం ఎంతైనా అవసరం కదా. వాతావరణంలో జరిగే ప్రతీ అలజడికి ప్రత్యక్షంగానో పరోక్షంగానో సూర్యుని వలన వచ్చిన వేడిమియే కారణము. ఒక సంవత్సరములో సూర్యుని నుంచి ఎండ రూపంలో వస్తున్న సౌరశక్తి విలువ (97.10వర్గం16కి.వా.ల)ప్రపంచము మొత్తం మీద ఒకవత్సరములో ఉత్పాదన చేసిన విద్యుత్‌శక్తి కంటె 240 వేల రెట్లు అధికము. ఇంతటి శక్తిని భూమి, భూమి పైనున్నవీరు గ్రహించుచున్నవి. భూమికన్న వీరు అధికఉష్ణగ్రహణశక్తి నికలిగియున్నది. అందువలన సముద్రములపైనగాలిక్రమేవేడెక్కును. గాలి వెచ్చగా మారుట వలన సాంద్రత తగ్గి తేలికగా మారి పైకి పూర్వ్వముగా ప్రయాణము చేయును. అందువలన ఆప్రదేశమందు గాలితగ్గి అల్పపీడన మేర్పడును. ఏ ఆటంకములు లేక పోవుట వలనను, మరియు అవిచ్ఛిన్న ఉష్ణప్రసరణము వలన భూమిమీదకంటె సముద్రముల పైన ఈ అల్పపీడన ప్రదేశములు పెంచి పోషించబడును. అల్ప పీడన ప్రదేశమును ఆక్రమించుటకు చక్రాలయున్న గాలి పుడులు తిరుగుచు ఆవరించుటవలన వీటిపేవాయుగుండాలనియు, చక్రవాతములు అనియు అందురు. వీనినే మనము తుఫానులు అందుము. హిందూమహాసముద్రం, బంగాళాఖాతం, అరేబియా సముద్రమందు జనించిన తుఫానులను పైక్లోనులనియు దక్షిణ పసిఫిక్ మహాసముద్రము, వెస్ట్ ఇండీస్ దీవులు, అమెరికా సంయుక్త రాష్ట్రమందు జనించిన వాటిని హరికేన్‌లనియు, పడమర పసిఫిక్ మహాసముద్రము, చైనా సముద్రము, జపాన్ మరియు ఫిలిప్పైన్ దీవుల యందు వీనిని టైఫూన్‌లనియు, ఆస్ట్రేలియా ప్రాంతమందు విల్లీ విల్లీస్ అనియు అందురు. వీటన్నిటిలోను టైఫూన్‌ల మళ్లీ మళ్లీ రాకడ హెచ్చు. వీటి పుడి ఉత్తరార్ధ గోళంలో అవవ్య దిశలోను, దక్షిణార్ధ గోళంలో నవ్య దిశలోను తిరుగును. ఈ చక్రవాతముల మధ్య భాగము వృత్తాకారంలోనుండును. వృత్తాకార వ్యాసము 15 కి. మీ. నుండి 30 కి.మీ.వరకు యుండును. వృత్తాకారం గాలులు చాల మందముగా వీచును ప్రశాంతముగా యుండును. వృత్తాకార చుట్టు గాలుల వేగము మాత్రము చాల హెచ్చుగా యుండి తరచు 150 కి. మీ. కంటె హెచ్చుగా కూడ యుండవచ్చును. దీని పుడి యొక్క వ్యాసము మాత్రము సమారుగా 50 కి. మీ. వరకు యుండి, గంటకు 30కి. మీ వేగముతో ప్రయాణము చేస్తాయి. చక్రవాత మధ్య నున్న అల్ప పీడన కేంద్రములోనికి చొరబడడానికి గాలి ప్రయత్నమే వీని ప్రయాణమునకు దోహదము. వీనికి సముద్రములపైన ఏ ఆటంకములు లేక పోవుట వలన అల్పపీడన ప్రదేశము మరక్షీతముగా యుండి, సముద్రము దాటి ఒడ్డు చేరవెంటనే నేల మీద వస్తువుల రాపిడికి, గాలి చెల్లా చెదిరిపోయి, వృత్తికలోనికి గాలి చొరబడి పీడనము హెచ్చించుట వలన పుడిగుండము తొక్క ఉధృతము తగ్గిపోవును. ఇవి వచ్చేముందు గాలిలో తేమ హెచ్చుగాయుండి ఉక్క పోయుట, ఆకాశమువందు తెల్లని మేఘములు ఆవరించుటయు మనము చూస్తాము. తరువాతదశలో గాలి వేగము హెచ్చి వర్షము కుండ పోతగా పడుతుంది. ఆతరువాత కొన్ని గంటలకు గాలి ఉధృతం అకస్మాత్తుగా తగ్గి నిశ్చలస్థితికి వస్తుంది. అటువంటి స్థితిలో ఆప్రదేశమందు అల్ప పీడన కేంద్రము అనగా వృత్తిక యున్నదన్నమాట. తరచుగా అక్కడ మేఘములు గాని వర్షముగానియుండవు. కేంద్రకము ఆప్రదేశమును దాటిపోయిన తరువాత మరల బలమైన తుఫానులు గాలులు ఇంతకుముందు గాలులు వీచే దిశకు వ్యతిరేకదిశలో ప్రారంభమయి అధిక వర్షపాతం నిచ్చును. దాలా సందర్భాలలో ఈ వృత్తిక లక్షణము తెలియని నావికులు, తుఫాను మంది బయట పడదామనే ఆతృతతో, తొందరగా నావను నడిపి కేంద్రకము బయటకువచ్చి అచ్చట పూర్తి తుఫాను తాకిడికి గురికావడం కలదు.

వాయుగుండాలకు ఈదురుగాలులు అధికవర్షము నిచ్చు శక్తిగురించి 'ఫెర్రల్' అనే శాస్త్రజ్ఞుని సిద్ధాంత ప్రకారము వీని కేంద్రమునందు పైకి పోయిన గాలులు చల్ల బడుటవలన, గాలిలోని తేమ నీరుగా మారి వర్షముగా కలుగజేస్తుగుప్తోష్ణముగా కూడా విడుదలచేయుటు ఈ గుప్తోష్ణము వలనుటు ప్రక్కల గాలి వేడెక్కి పైకి ప్రయాణము చేసి మరికొంత గాలిలోనికి చొరబడడానికి దోహదము చేస్తుంది. పుడిగుండాలు ఉత్తరార్ధ గోళంలో భారతదేశము ఉత్తరార్ధ గోళంలో యున్నది అగస్టు, సెప్టెంబరు మాసాలలో హెచ్చుగావస్తాయి ఇంత వినాశ శక్తి కలిగియున్న తుఫాను లను వేడు ముందుగా తెలుసుకొని,ముందు హెచ్చరికల వలనను, మరియు కృత్రిమ వర్షపాత ప్రక్రియ ద్వారా వశపరచుకొని యున్న, వీని వలన కలుగు నష్టములను చాల వరకు తగ్గించుచున్నారు.

—డా. ధవళ సత్యనారాయణ

రాష్ట్రపతిపాలనవిధింపు 356రాజ్యాంగప్రకరణ

(గత సంచిక తరువాయి)

2

1972 లో ఒరిస్సాలో అధికారములో ఉన్న నందినీ శతపతి మంత్రిమండలిలోని 25 గురు కాంగ్రెసు సభ్యులు బిజూపట్నాయక్ స్థాపించిన ప్రగతి పార్టీలో చేరడం ద్వారా, నందినీ శతపతి శాసన సభలో మెజారిటీ కోల్పోయింది. ఆమె శాసనసభను రద్దు చేయమని కోరింది. కాని, బిజూపట్నాయక్ మంత్రిమండలి ఏర్పాటుకు తనకు అవకాశము ఇవ్వవలసిందిగా కోరడం, 140 మంది గల శాసన సభ్యులలో, 75 మంది గవర్నరుకు కలవడం కూడా జరిగినప్పటికి గవర్నరు రాష్ట్రపతిపాలన విధించమని రాష్ట్రపతికి సలహా ఇచ్చారు. ఈ చర్య పై కూడా వి.వి. గిరి చర్యను ప్రతి పక్షాలు గర్హిస్తూ, రాష్ట్రపతి చర్య అవివేకి కరమైనది, రాజ్యాంగ విరుద్ధము , రాజకీయమైనది అని విమర్శించడం జరిగింది. పై రెండు సందర్భాలలోను రాష్ట్రాలలోరాష్ట్రపతి పాలన విధించటం రాజ్యాంగ వ్యతిరేకార్యమ, అని, ఉత్తర ప్రదేశ్ హైకోర్టులోను , ఒరిస్సా హైకోర్టులోను రిట్ పిటిషన్లను దాఖలా చేయడంజరిగింది.

ఉభయ కోర్టులు కూడ రాష్ట్రపతి నాని, గవర్నరు నాని, రాజ్యాంగములోని 361 ప్రకరణ 163(2) ప్రకరణ లనుసరించి వారు అధికారంలో ఉండగా చేసిన పనులకు బాధ్యత వహించరు.

అంబేద్కర్ ఈ విషయం పై తన అభిప్రాయాన్ని తెల్పుతూ 'ప్రధాన మంత్రి పార్లమెంటును రద్దు చేయమని కోరినప్పుడు ప్రతిపక్ష నాయకునికి గాని, మరే ఇతర పార్లమెంటు సభ్యునికి గాని, పార్లమెంటును రద్దు చేయకుండా, ప్రభుత్వాన్ని నడిపే అవకాశాన్ని కల్పించాలని , కాని అటు అవకాశాన్ని ఎవరూ పొందలేనపుడు రద్దు పరచ వచ్చని భావించాడు.

ప్రముఖ రాజ్యాంగ నిపుణుడైన డి. డి. బసు, 'అన్ కాన్‌స్టిట్యూషన్' అనే తన పుస్తకములో "సాధారణంగా రాష్ట్రపతి మంత్రిమండలి సలహాను పాటించ వలసి ఉన్నప్పటికి, కొన్ని పరిస్థితులలో మంత్రి మండలి సలహాలు పాటించటం సాధ్యం కాక పోవచ్చు. అటువంటివి (1) ప్రధాన మంత్రిని నియమించటం, (2) పార్లమెంటును రద్దు చేయడం కాని అధ్యక్షుడు గమనించదగినవి, ఒకటి తను నిష్పక్షపాతముగా ఉండటం, రెండు ఏ పార్టీని సమర్థించక పోవటం. అదే విధంగా పార్లమెంటును రద్దు చేయమని ప్రధాన మంత్రి కోరడం పార్టీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చేయరాదు.

ఇదు అభిప్రాయంలో "ప్రజల నుండి ఏదైనా నిర్ణయము పొందడానికి గాని, లేదా ఏదైనా కొత్త సమస్యలు వచ్చినప్పుడుగాని, పార్లమెంటును రద్దు చేయమని కోరవచ్చు."

1967నుండి రాష్ట్రపతి రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన విధించే విషయాలలో, రాష్ట్రపతి రాజ్యాంగబద్ధంగా వ్యవహరించడం లేదని భావిస్తున్నాయి. అధ్యక్షుడు గాని, గవర్నరుగాని రాజ్యాంగ ప్రతిష్టంభన వచ్చిందని పరిస్థితి కారణాలలో భావించినప్పుడుగాని, లేదా ఏపార్టీ మెజారిటీ పై ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదని భావించినపుడు గాని మాత్రమే శాసనసభలను రద్దుపరచాలి.

అధ్యక్షుని అధికారాలు, గవర్నరు అధికారాల విషయంలో వారు నిష్పక్షపాతంగ, పార్టీలకు అతీతులుగా వ్యవహరించడం మాత్రమే కాక అత్యవసర అధికారాలను ఉపయోగించడంలో పరిస్థితి కారణాలను ఉదహరించ కలిగేటట్లు ఉండే ఎటువంటి విమర్శలకు అవకాశము ఉండదు.

కాని ఆచరణలో మాత్రము వారు మంత్రిమండలి మాటను తప్పక పాటించాలి. అదే విధంగా డి.డి. బసు భావించినట్లు ఏ ప్రధాని గాని, ముఖ్యమంత్రి గాని శాసన సభలను రద్దు చేయామని ఇచ్చే సలహా వారి పార్టీ ప్రయోజనాలను ఆశించి మాత్రము ఇవ్వరాదు. ఇచ్చినప్పటికి ఈ విషయంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వ అవకాశాలను అధ్యక్షుడు గాని, ముఖ్యమంత్రి గాని పరిశీలించి అటువంటి అవకాశము లేదని నిర్ధారణ అయినపుడు మాత్రమే రాష్ట్రపతి సలహాను ప్రవేశ పెట్టడమను ఉచితము, బహుళకము అవుతుంది.

(అయిపోయింది)

— రఘువాధ్ కె.

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

53 వ సర్గ

పతాకాలం కృతం దీప్తం
తప్తకాంచన భూషితం
రథం ప్రదక్షిణం కృత్వా
సమారోహద్భయా పతిః 7

చిత్రమైన పతాకపైన గాలికి రెప రెపలాడుతూంది. మేలిమిబంగారు రేకు పొదిగినదా రథం. ముత్యాలజాలులూ ఏవేవో అలంకారాలతో కనుపండువుగా ఉంది. సేనాపతి అయిన ఆ వజ్రదంష్ట్రుడు ఆదారం ప్రకారం ఆ రథాన్ని ప్రదక్షిణం చేసి అధిష్ఠించాడు.

యష్టిశక్తోమరైశ్చిత్రైః
శ్లక్ష్ణైశ్చ ముసలైరపి
భిందివాలైశ్చ పాశైశ్చ
శక్తిభిః పట్టిశైరపి 8
ఖడ్గైశ్చక్రైర్గదాభిశ్చ
నిశితైశ్చ పరశ్వధైః
పదాతయశ్చ నిర్యాంతి
వివిధా శస్త్ర పాణయః 9

ఆ సేనానాయకుణ్ణి భటులు అనుసరించి వెళ్ళడం మరీ అట్టహాసంగా ఉంది. ఇనుపకర్రలూ. గడ్డపారల్లాటి ఆయుధాలూ, గండ్రగొడ్డళ్ళూ, రోకళ్లూ పట్టాకత్తులూ, చక్రాలు, గదలు, పెద్ద పెద్ద శాళ్లు తలుపులూ పలువిధములైన ఆయుధాలు సమకూర్చుకుని వెంటనడిచారు కాల్బటులు.

విచిత్ర వాసస్సర్వే దీప్తా
రాక్షస పుంగవాః
గజా మదోత్కటా శ్శూరా
శ్చలంత ఇవ పర్వతాః 10

వజ్రదంష్ట్రుని అనుసరించి యుద్ధానికి వెళ్తున్న రాక్షస వీరులందరూ పద్ధతిననుసరించి ఒకే రకమైన విచిత్రవస్త్రధారణతో ఉన్నారు. అవస్త్రాలతో, తొడుక్కున్న వింత వింత సగలతో, దగదగ్గలాడుతున్నారు. అలాగే ముందు నడుస్తూన్న ఏనుగులు మత్తెక్కి ఉన్నా, తాకితే దంతాలతో ఒక్క పోటు పొడిచే శౌర్యం కలవై నడగొండల్లా ఉన్నాయి.

తే యుద్ధకుశలైరూఢాః
తోమరాంకుశ పాణిభిః
అన్యే లక్షణ పయుక్తాః
శూరారూఢా మహాబలాః 11

తోమరాలూ, అంకుశాలూ ధరించిన యుద్ధవీరులు గజయుద్ధములో మొనగాళ్ళు ఆ యేనుగులపై కూర్చుని వాటిని నడుపుతున్నారు. కొన్ని శుభ లక్షణ లక్షితములైన గజాలు సహజ శౌర్యసంపన్నములు, సురగిరిని కూడా పాడులోంచి పెల్లగించే బలిష్ఠములు. అలాటి గజసైన్యాన్ని తీసుకుని బయల్దేరాడు వజ్రదంష్ట్రుడు.

(సశేషం)

దినఫలం

7_8_83 ఆదివారం

శక సం. 1905 .శ్రావణం.16

★ మేషం : సాయంకాలానికిఒకానొక విషయంలో అనుకూలతచేకూరుతుంది. రాజకీయంగా ఎలాంటిఆలోచనలుపెట్టుకోకండి మేలు జరగదు.

★ వృషభం : విశ్రాంతి తీసికోవాలని అపేక్షించినా విశ్రాంతి దొరకనిదినం. మిత్ర వర్గం యింటికి రాగలరు.అందులకు కోడు బంధు వర్గీయులు వస్తారు.

★ మిథునం : పది మందిలో పేరు ప్రతిష్టలుంటాయి. మాటకుమన్నవలభిస్తుంది. బాల కాలంగా విరోధించిన మిత్రు డుయదా ప్రకారంగా ఉంటాడు.

★ కర్కాటకం : అధికారుల వలన జరుగవలసిన పనులుసకరంగా నెరవేరవు. శుభ కార్యాలోచనలకుఅవకాశమున్నది. క్రయ విక్రయాల నిమిత్తం గార్కి దరఖాస్తులు పంపియున్నాము. దరఖాస్తుల విషయమై ఏ విధమైన జవాబు రాలేదు. ఒకసారి తహసీల్ దారుగారు మా విషయములను చర్చించి మీకు పట్టాలు వచ్చే ఏర్పాట్లు చేస్తామని చెప్పియున్నారు. యింతవరకు ఏమియు లేదు, ప్రభుత్వంవారు ఈ విషయములపై సత్వరచర్య తీసుకొని పేద ప్రజలకు న్యాయము చేకూరుస్తారని ఆశిస్తున్నాము. (తెలుగుదేశం ప్రధాన నాయకులు మాకు ఏదో చేస్తారని మేం శ్రమించి నందుకు ప్రతిఫలం ఈ విధంగా ముట్టినది గమనించగలరు)

నాగిరెడ్డి నారాయణమూర్తి, వెనుకబడిన వర్గముల కన్వీనర్, తాడేశ్వరం.

దూర దేశాలకు పోగలరు.

★ సింహం : వ్యవహారంగంలో,పత్రికారంగంలో, గ్రామ పెద్దరికంలో మీకు ప్రతిష్ట పెరుగుతుంది. విందు వినోదాలుంటాయి.

★ కన్య : వస్తువాహనాలుసమకూర్చుకొనుటకు, మిత్రుల వలనజరుగవలసిన పనులు సుకరంగా నెరవేరటం గమనించగలరు.

★ తుల : బాల కాలంగా సందర్శించాలన్న వీలుగాని ప్రదేశానికి ప్రయాణించగలరు. వ్యయానికి సరిపోయేటంతటి ధన వసతికి లోపం లేదు.

★ వృశ్చికం : వస్తువులను కొనుగోలు చేయుటకో, బంధువులమనుభవివయాలు సంప్రదించుటకో, వస్తువాహనాలు సమకూర్చుకొనుటకో ప్రయాణించగలరు.

★ ధనుస్సు : బంధు విరోధం,మిత్రులతో కలహం, అయిన వారి నుండి కావటం, అన్నుకొన్న కార్యాలోవిలంబన కావటం గమనిస్తారు.

★ మకరం : సుఖశాంతులకుఅవకాశం ఆరోగ్యాభివృద్ధికి అవకాశం, నూతన మిత్రులను కలిసికోవటంజరుగుతుంది.

★ కుంభం : వ్యాపార నిమిత్తం కొందరు ప్రయాణం చేయనున్నారు. కష్టపడకుండా ధనలబ్ధిచేకూరబంగమనించగలరు. అస్తిని అభివృద్ధి నందించుకుంటారు.

★ మీనం : స్వార్థపరులు వెంటపడుతారు. గమనించి మెలగండి. అప్పులు వసూలు చేసికోవటానికి యత్నించటం ఎంతైనా మేలు. దైవ దర్శన కార్యక్రమంనెరవేరుతుంది. విశ్రాంతిఅవసరమైన దినమే.

విద్వాన్‌కొటనత్యరంగయ్యశాస్త్రి

కోట బొమ్మాలిని పరించిన జిల్లా పరిషత్ పదవి

శ్రీకాకుళం జిల్లాపరిషత్ చైర్మన్‌పదవి ఎనికాంగ్రెసేతరరాజకీయపార్టీకి చెందిన వ్యక్తిగా అధిష్ఠించిన ఘనత కోటబొమ్మాలి సమితి అధ్యక్షుడు శ్రీ బగ్గు లక్ష్మణరావుకు లభించింది. వయస్సులో చిన్నవాడైనా శ్రీ లక్ష్మణరావుకు మంచి రాజకీయ అనుభవం వుంది. ఎన్నికలకు ముందే ఈ జిల్లా నుండి తెలుగుదేశం పార్టీలో చేరిన తొలిసమితి అధ్యక్షుడీయన.

1946 అక్టోబరులో కోటబొమ్మాలి సమితి అచ్యుతాపురం గ్రామంలో శ్రీ లక్ష్మణరావు జన్మించారు. వీరి తల్లిగారు స్వర్గీయ బగ్గు సరోజినమ్మ మాజీ శాసన సభ్యురాలు. విజయవాడ లయోలా కళాశాలలో ప్రీయూనివర్సిటి పూర్తిచేసి శ్రీకాకుళం ప్రభుత్వ కళాశాల నుండి 1968లో బి. ఎ. డిగ్రీ పుచ్చుకున్నారు. 1970లో అచ్యుతాపురం గ్రామసర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై, 1981 వరకు కొనసాగుతూ తిరిగి 1981లో సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

1970 నుండి 1978 వరకు కోటబొమ్మాలి సమితి ఉపాధ్యక్షునిగా పని చేసారు. 1971 నుండి 1978 వరకు అచ్యుతాపురం సహకార సంస్థ అధ్యక్షునిగా వున్నారు. 1977 - 80లో నరసన్నపేట తాలూకా మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులుగా, శ్రీకాకుళం భూమి తనఖా బ్యాంకు ఉపాధ్యక్షునిగా వున్నారు. 1981 జూన్‌లో కోటబొమ్మాలి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.

(శ్రీకాకుళం కం)

లేఖలు

బ్యానర్‌లు : అపార్థాలు

అర్యా, 20_7_83 న ఆంధ్రపత్రిక లో ప్రచురించిన 'విజయవాడ మారుతున్నదా ?' అనే వ్యాసం కొందరికి కష్టం కలిగించినట్టుగా తెలిసింది. అందుకు చాలా చింతిస్తున్నాను — కానీ, ఆ వ్యాసంలో ఒకరిని వ్యక్తిగతంగా గానీ .... ఒక వర్గాన్ని గానీ బాధ పెట్టాలనే ఉద్దేశంతో రాయలేదు —.

విజయవాడలో పోలీసు అధికారి శ్రీ వ్యాస్ వచ్చిన తర్వాత....వచ్చిన మార్పుల గురించిహర్షంవెలిబుచ్చుతూ వున్న కొన్ని యిబ్బందులను తెలియజేయడం జరిగింది —.

అదే వ్యాసంలో చివరిగా చెప్పినది అసభ్యకరమయిన బ్యానర్‌లను తీసివేయడమే గాక .... ఆ బ్యానర్‌లు పెట్టిన వారికి జుల్మానాగురించి రాశాను. కానీ .... ఊళ్ళో గల బ్యానర్‌లు అన్నీ తీసివేయాలని లేదు. ఈ వ్యాసం ప్రచురించిన మూడవ రోజున విజయవాడలో గల బ్యానర్‌లన్నీ తొలిగించడం — కేవలం కాకతాళీయం — ఈ వ్యాసానికి — ఈ బ్యానర్‌లు తీసివేయడానికి ఎటువంటి సంబంధం లేదని మనవి చేస్తున్నాను —.

రోడ్డుకు అడ్డంగా వున్న బోర్డులు, జండాలు మొదలయినవి తొలిగించవలసిందిగా కోరుతూ —కార్పొరేషన్ మేయర్ గారు ప్రకటించిచాలారోజులు అయింది —

ఆ తర్వాత - కార్పొరేషన్ వారే స్వయంగా అడ్డంకులను తొలగించడం జరిగింది —.

అదే విధంగా —

విజయవాడ అలంకార్ థియేటర్ సెంటర్‌లో కీ. శే. గూడవల్లి రామబ్రహ్మం గారి విగ్రహం చుట్టూ ఒక పార్కు లాగా నిర్మించాలనే ఉద్దేశంతో — విగ్రహం చుట్టూ గల బ్యానర్‌లన్నీ తొలగించడం జరిగిందని తెలిసింది —.

అయితే — ఇదంతా ఆంధ్రపత్రికలో ప్రచురించిన వ్యాసం వల్లనే జరిగిందనే మాట వాస్తవం కాదు —

ఈ వ్యాసం ప్రచురణకు 4రోజులు ముందుగా — ఒక ఇంగ్లీషు చిత్రం బ్యానర్ అలంకార్ మూడలిలో కడుతూ వుండగా చూసిన పోలీసు అధికారి అక్కడికి అక్కడే ఆ బ్యానర్ ను ముక్కలు ముక్కలు చేసి — ఆ బ్యానర్ తాలూకు వారిని మందలించడం జరిగింది —. -ఇందుకు తగిన ఆధారాలు వున్నాయి —.

విజయవాడలో బ్యానర్ లులేకుండా చేసి .... బ్యానర్ ఆర్టిస్టుల జీవనోపాధికి హాని కలిగించాడని నన్ను ఎవరయినా నిందిస్తే అది న్యాయం కాదు ;—

బ్యానర్ లన్ని తొలగించాలనేఉద్దేశం కార్పొరేషన్ వారికి .... పోలీసు అధికారులకు కూడా వున్నట్టుగా వారెవరూ వెల్లడించలేదు —కేవలం .... పన్ను కట్టనివి తొలగిస్తున్నట్టుగావారు చెప్పారు —.

ఏది ఏమయినా —

అసభ్యకరమయిన బ్యానర్ లు, కట్ అవుట్ లూ వుండాలని .... ఎవరూ కోరుకొరు — ఈ విషయమై — శ్రీమతి మోటూరి ఉదయంగారుమొదలయినమహిళలంతా.... సంవత్సరం క్రితమే కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేశారు — స్త్రీని అసభ్యంగా చూపించడం .... అశ్లీలకరమయిన పోస్టర్లు, బోర్డులు పెట్టడంపై చర్య తీసుకోవాలని వారుకోరారు —

నా వ్యాసంకేవలంయివన్నీదృష్టిలో పెట్టుకొని రాసినదే కానీ .... ఎవరినీ బాధ పెట్టాలని కాదు — ఈవిషయమై పత్రికా వారికి పిర్యాదు యిచ్చినఅడ్వర్టైజర్స్ అండ్ బ్యానర్స్అసోసియేషన్ వారిని - ఇతర పెద్దలను .... మరోసారి ఆ వ్యాసంచదవవలసిందిగాకోరుతున్నాను —.పత్రికారచయితగావిజ్ఞం చెప్పరంలో, రాయడంలో తప్పు లేదని భావిస్తున్నాను - అసోసియేషన్ అధ్యక్షులను, మెంబర్లను యీవిషయమైపరోసారి ఆలోచించమనీ — నాకుతెలియకుండా కొందరికి బాధకలిగించినందుకు క్షమించగోర్తున్నాను —

— గీతా సుబ్బారావ్, విజయవాడ

కార్యదర్శుని లక్షణం

అర్యా, కాషాయ వస్త్రధారియైన మన ముఖ్య మంత్రి శ్రీ యన్. టి. రామారావు రంజాన్ పండుగ రోజున మరియు అంతకు ముందు జూబిలీ హాలులోను ముసల్మానులతో "నమాజు" చేసినట్టు వార్త.... సంతోషం.

కాషాయ వస్త్రములు ధరించటం కాని "నమాజు" చేయటం కాని తప్పు కాదు. కాని అనేకానేక సమస్యలతో సతమతమౌతున్న సామాన్య ప్రజలకు ఇవేవి సంతృప్తి నీయజాలవు. ఇలాంటి వెన్నోగతంలో ఈ రాష్ట్రాన్ని పాలించిన వారు చేసియున్నారు. నాటి తప్పుడు విధానాలనుండి విసుగు చెందిన తెలుగుప్రజలు రామారావుగార్కి అధికారం కిట్టబెట్టారు.

అధికారంలోకి వచ్చిరాగానే ఢిల్లీ పీఠాన్నలంకరించాలనే కాంక్షతో మునిగి తేలుతున్నారు. ప్రతిపక్షాల సమావేశం ఏర్పాటుచేసి తానేదో జాతీయ నాయకుడైనట్టును, మరేదో కాబోతున్నట్టు భ్రమ పడసాగారు.

—ఆచరణాత్మకమైన కార్యములు చేపట్టడమే కార్యదక్షుని లక్షణం!—

అన్వర్ అలీ, గోకాం ఎదుట, బోధన్.552 185.

వ్యాయం చేకూరాలి

అర్యా, మా గ్రామం తూ॥గో॥ జిల్లా; అలమూరు తాలూకా తాడేశ్వరం ఈగ్రామంలో సుమారు 460 మంది వెనుకబడిన వర్గముల వారి యిండ్ల స్థలమును గురించి కలెక్టరు గార్కి (24_1_83)న, అదేరోజున సబ్ కలెక్టరు గార్కి 7.3.83న ముఖ్యమంత్రి గార్కి దరఖాస్తులు పంపియున్నాము. దరఖాస్తుల విషయమై ఏ విధమైన జవాబు రాలేదు. ఒకసారి తహసీల్ దారుగారు మా విషయములను చర్చించి మీకు పట్టాలు వచ్చే ఏర్పాట్లు చేస్తామని చె

జనగామలో విద్యార్థి పరిషత్ వర్కర్ల హత్యకు రాడికల్స్ విఫలయత్నం

జనగామ, ఆగస్టు 6:

జనగామకు చెందిన అఖిల భారత విద్యార్థి పరిషత్ నిర్వాహకుడు శ్రీ రవీంద్ర రెడ్డి శ్రీ దేవేందర్‌రెడ్డిని హత్య చేయటానికి జరిగిన ప్రయత్నాలు విఫలమైనట్లు ప్రసుతం మకాం చేస్తున్న వరంగల్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ రామారావారి యాదవ్ పేర్కొనారు. హత్యా ప్రయత్నం చేసినవారు రాడికల్ వర్గానికి చెందిన వారని భావించబడుతున్నది.

వరంగల్‌కు చెందిన శ్రీ వెంకటస్వామి తన బంధువును కలవటానికే నిమిత్తం జనగాం వచ్చి రవీంద్ర హోటల్‌లో టీ త్రాగుచుండగా ప్రక్కన కూర్చొని మాట్లాడుచున్న నలుగురు ఎ. బి. వి. పి. సభ్యులపైనే హత్యచేసే పథకాన్ని గురి పి మాట్లాడుకోవటం విని పించింది. అందు మీదట శ్రీ వెంకటస్వామి ఆ సమాచారాన్ని అందచేయవలసిన వారికి అందచేశారు.

ఈ సమాచారం అందిన వెంటనే ఎ. బి. వి. పి. కార్యకర్తలు డి. ఎస్. పి. గృహంలో తలదాచుకున్నారు. అయినా రాడికల్స్ తమ పథకాన్ని అమలు చేయటానికి నిశ్చయించుకొని కత్తులు, గొడ్డళ్ళు తదితర మారణాయుధాలు ధరించి డి. ఎస్. పి. గృహంపై దాడి చేశారు. అంతకు ముందే టెలిఫోన్ తీగలను కత్తిరించారు. తలుపులు పగుల గొట్టారు.

ఈ దశలో డి. ఎస్. పి. పెరికి పట్టి హెచ్చరికలు చేస్తూ వారిని తరిమివేశారు. దుంకగులు పారిపోయారు. చీకటిలో అదృశ్యమై పోయారు. పారిపోతున్న వారిలో ఒకరైన పూర్ణ చంద్రరావు విసిరిన బ్లర్ డి. ఎస్. పి. కుడి భుజానికి తగిలింది.

కాగా హత్యా ప్రయత్నం, అస్థిని నష్ట పరచటం మున్నగు సెక్షన్ల కింద కేసు పెట్టి నిందితుల కోసం గాలిస్తున్నారు. (రం)

సంక్షోభంలో రాజ్యాంగ సవరణ ఎమిటి?

బెంగుళూరు, ఆగస్టు 6:

దేశం సంక్షోభంలో మునిగి తేలుతున్న ఈ తరుణంలో రాజ్యాంగ సవరణను అవకాశమివ్వడాన్ని ప్రముఖ న్యాయవాది పెత్ ఎన్ ఎ పాల్కివాలా వ్యతిరేకించారు. అలాంటి ప్రయత్నం ఏదయినా చేస్తే దేశ సమైక్యతకు ముప్పు తలుగవచ్చని హెచ్చరించారు, కేంద్ర—రాష్ట్ర సంబంధాలపై ఏర్పాటయిన సదస్సు వర్షించిన పరంలో ఆయన ఇంకా ఇలా పేర్కొన్నారు.

"రాజ్యాంగాన్ని సరయిన విధంగా అవగాహనలో పాటించితే సవరణ అవసరం ఏమీ వుండదు కేంద్రం రాజ్యాంగ లక్ష్యాలకు విరుద్ధంగా వ్యవహరించడం మూలంగా ఈ సమస్య జటిల మయినదని. ఇలా వ్యవహరించడం రాజ్యాంగాన్ని మోసపుచ్చడమే అవుతుంది. రాజ్యాంగంలో ఎన్ తీవ్ర లోపాలు కనుపించాయని కొందరు భావించారు. కాని ఇది చాలా ఉన్నతమైన రాజ్యాంగం ఉదాత్తమయిన ఆశయంతో రూపొందుకున్నది.

ఆర్థిక అంశాల విషయంలో రాజ్యాంగ పథకం గౌరవించబడితే రాష్ట్రాలు ఇంకా సమృద్ధంగా అవుతాయి. రాజ్యాంగ లక్ష్యానికే భంగం కలిగింది.

ఇది రాజ్యాంగాని ఉల్లంఘించడం కాగలదు. కనుక వాణిజ్య వరిశమ రంగంలో రాష్ట్రాలు యదార్థ స్థితిని పునరుద్ధరించాలి."

అమెరికన్ పౌరుల అంతరిక్షయానం

వాషింగ్టన్, ఆగస్టు 6:

వచ్చే ఏడు ఏళ్ళలో అమెరికా అంతరిక్షంలోకి పౌరులను పంపుకుంటుంది కొత్త గ్రహాలకి మనుష్యులతో ఒక వ్యోమనౌకను పంపడానికి నన్నాహాలు ప్రారంభిస్తుందని "నాసా" అధికారి శ్రీ జేమ్స్ బెగ్స్ తెల్పారు.

అమెరికా వ్యోమ నౌకలు శుక్ర గ్రహాన్ని పరిశోధిస్తాయని, బృహస్పతి గ్రహాంతరాలు పరిశ్రమణాలు చేస్తాయని, ఒక శాశ్వత స్పేస్ స్టేషన్‌కు నాసా వారం వారం షటిల్స్‌ను పంపుకుంటుందని ఆయన తెల్పారు.

ఈ శతాబ్దాంత అభరు వరకు "నాసా" కార్య క్రమాలను కొనసాగిస్తూ ఆయన 1985 నాటికి స్పేస్ షటిల్‌లో పౌరులు అంతరిక్షంలోకి వెళ్ళగలరని ఆశిస్తున్నట్లు చెప్పారు.

మొదట్లో కళాకారులను, రచయితలను జర్నలిస్టులను స్పేస్ షటిల్స్ పంపడం జరుగుతుందని. వారు ప్రజలకు తమ అనుభవాలను విప్పి చెప్పగలరని అన్నారు.

ఒక షటిల్‌లో స్పేర్ సీట్లు మూడే ఉంటాయని, షటిల్‌లో తినుటకు వెళ్ళే పౌరులను ఎలా ఎంపిక చేయాలి? వారి పట్ల చాలా క్రింద ఎంత డబ్బు తీసుకోవాలో నాసా ఇంకా నిర్ణయాలు రూపొందించలేదని శ్రీ బెగ్స్ తెల్పారు.

అంతరిక్షంలో మరింత దూరానికి తొంగిచూడటానికి, అవటి కిందలను మరింత స్పష్టంగా చూడటానికి ఈ దశాబ్దాంతో 250 సెంటిమీటరు రిఫ్లెక్టర్ టెలిస్కోప్‌ను పంపాలని కూడా నాసా తలపెట్టినట్లు ఆయన తెలియజేశారు.

ఇందిరా గాంధి ఇష్టం: మిశ్రా ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 6:

పార్టీ కేంద్ర నాయకత్వం తన భవిష్యత్తు గురించి ఏ నిర్ణయం గైకొన్నా దానికి కట్టుబడి వుంటానని బీహార్ ముఖ్యమంత్రి డా॥ జగన్నాథ్ మిశ్రా ప్రధాని శ్రీమతి గాంధీకి తెలిపారు.

కాంగ్రెస్ (ఐ) కార్యవర్గ సమావేశానికి ముందు శనివారం ఉదయం డా॥ మిశ్రా ప్రధానిని కలుసుకున్నారు.

తనకు ఏ మార్గం సూచన అందినా పాలనని, పదవి నుంచి తప్పుకుంటానని శ్రీ మిశ్రా ఆ తర్వాత విలేకరులతో అన్నారు.

శ్రీమతి గాంధీ, శ్రీ రాజీవ్ గాంధి నాయకత్వంలో తమకు అపారమైన విశ్వాసము వున్నదని, వారు ఏ ఆదేశమిచ్చినా పాటిస్తామని ఆయన చెప్పారు.

పార్టీ నాయకత్వంకు ఘర్షణవదే ప్రశ్నలేదని, మండల్ కమీషన్ నివేదికపై నూతన వైఖరిని, కాని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొన్ని సంగతులు చేసినట్లు వచ్చిన వార్తల గురించి ప్రధానికి వివరణలు ఇచ్చినట్లు డా. మిశ్రా చెప్పారు. తన ప్రసంగ విశేషాలను పత్రికలో పంచర్స్ తుద్రి లేకుండా ప్రచురించాయని డా. మిశ్రా ప్రధానికి చెప్పారట.

శ్రీమతి గాంధీ బీహార్ ముఖ్యమంత్రి చెప్పిన వివరాలు పిరిగా విన్నారట గాని ఎలాంటి వ్యాఖ్యా చేయలేదట. ఈ విషయాలన్నీ నాకు తెలియవని ఆమె అన్నట్టు వున్నాయి.

హరిజన, వె. త. ఆర్థిక సంస్థల సిబ్బందికి పి.ఎఫ్., బోనస

హైదరాబాదు, ఆగస్టు 6:

హరిజన, వెనుకబడిన తరగతుల ఆర్థిక సంస్థలలోనూ, జిల్లాస్థాయి సంస్థలలోనూ పనిచేసే ఉద్యోగుల సర్వీసులను కేంద్రీకరణ పద్ధతులో క్రమబద్ధం చేయడానికి, పి. ఎఫ్. బోనస సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం అంగీకరించిందని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల, వెనుకబడిన తరగతుల సహకార సంస్థల సిబ్బంది యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఉద్యోగుల ప్రతినిధులు ప్రభుత్వ చీఫ్‌సెక్ శ్రీ అరేటి కోటయ్య నాయుడు తత్వంలో ముఖ్యమంత్రిని కలుసుకుని గత తొమ్మిది సంవత్సరాలు అనిశ్చితంగా వున్న తమ సమస్యలను వివరిస్తూ మహజరు సమర్పించారు. అ తరువాత సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీమతి ప్రతిభా భారతిని కూడా కలుసుకున్నారు.

జూలైనెల పింఛన్లు చెల్లింపు

సికింద్రాబాదు, ఆగస్టు 6:

పనిమూలంగా అంతరాయం కలిగినందువల్ల జూలై నెల పింఛను ఈ నెల 8 నుంచి 12 16 నుండి 18 తేదీలలో చెల్లిస్తారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల గెజిటెడ్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఉద్యోగుల ప్రతినిధులు ప్రభుత్వ చీఫ్‌సెక్ శ్రీ అరేటి కోటయ్య నాయుడు తత్వంలో ముఖ్యమంత్రిని కలుసుకుని గత తొమ్మిది సంవత్సరాలు అనిశ్చితంగా వున్న తమ సమస్యలను వివరిస్తూ మహజరు సమర్పించారు. అ తరువాత సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీమతి ప్రతిభా భారతిని కూడా కలుసుకున్నారు.

కరీంనగర్‌లో కొత్త పరిశ్రమలకు ప్రోత్సాహాలు

కరీంనగర్, ఆగస్టు 6:

కరీంనగర్ జిల్లాలో కొత్త పరిశ్రమలను ప్రోత్సహించటానికి ఒక కార్యక్రమం చేపట్టబడింది. లఘు పరిశ్రమల సైన్స్ సంస్థవారు జిల్లా పరిశ్రమల కేంద్రం వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వివిధ కేంద్రాలలో ప్రత్యేక సమావేశాలు తర్వలో పరిశ్రమల స్థాపించదలచిన వారితో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. ఈ సమావేశంలో పారిశ్రామిక అభివృద్ధి సంస్థలు, ఆర్థిక సంస్థలూ పాల్గొంటాయి. యువ పారిశ్రామికులు సమర్థంగా ప్రతిపాదనలను అవసరమైతే పరిశీలించి అమోద ముద్ర వేయటం జరుగుతుంది.

ఈ సమావేశాలు 8వ తేదీన రామగుండంలో ని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ శిక్షణ కేంద్రంలోనూ, 9న హుజూరాబాద్ పంచాయతీ సమితి కార్యాలయంలో నూ, 10న జగిత్యాల సమితి మీటింగ్‌హాలులోనూ, 11 12 తేదీలలో కరీంనగర్ జిల్లా పరిషత్ హాలులోనూ జరుగుతాయి. (రం)

తమిళులపై హత్యాకాండ శ్రీలంక అంతరంగిక వ్యవహారంకాదు: డా॥ స్వామి

కర్నూలు ఆగస్టు 6:

శ్రీలంక తమిళులపై జరిగిన హత్యాకాండ అదేశపు అంతరంగిక వ్యవహారంగా పరిగణించటానికి వీలులేదని జనతాపార్టీ నాయకుడు శ్రీ సుబ్రమణ్య స్వామి అన్నారు. కర్నూలులో దాదాపు న్యాయవాదులను అవమానిస్తున్న తంబి శంకరా చాయ్యను దర్శించే నిమిత్తం శ్రీ స్వామి యిక్కడికి వచ్చారు.

శ్రీ లంకలో ఇప్పుడేర్పడ్డ పరిస్థితిని గురించి భారత ప్రభుత్వం ప్రజలకు పూర్తిగా తెలియ చేయటంలేదనిఆయన ఆరోపించారు. శ్రీలంక దౌర్జన్య కాండ విషయంలో ప్రధాని ఇందిరే వ్యవహరించలేదని, జాప్యం చేశారని ఆయన అన్నారు. ఈ హత్యకాండను వెంటనే నిలుపు చేయ వలసిందిగా శ్రీమతి గాంధి శ్రీలంక ప్రభుత్వాన్ని కోరాలని ఇలాకాక పోతే స్వయంగా జోక్యం చేసుకుని సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ఆయన కోరారు.

మామిండ్లమడవలో దారుణ హత్య

సూర్యాపేట, ఆగస్టు 6:

తుంగతూర్తి తాలూకాలోని మామిండ్లమడవ గ్రామంలో ఇందిరా కాంగ్రెస్‌కు చెందిన శ్రీ నూతల పాపిరెడ్డిని ఎవరో దారుణంగా హత్య చేశారు. ఈ సంఘటన ఈ నెల 3వ తేదీన జరిగింది. ఈ హత్యను చేసిన వారు అదే గ్రామానికి చెందిన వారని అనుమానిస్తున్నారు. పోలంలో పశువులు మేపడం గురించి వచ్చిన తగాదా ఈ హత్యకు కారణమని చెప్పుకుంటున్నారు.

ఏపూరు సబ్ ఇన్‌స్పెక్టర్ కేసు నమోదు చేయగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కిరణ్ దర్యాప్తు జరుపుతున్నారు.

బస్సు ట్రాక్టర్ ఢీ

సూర్యాపేటకు 6 కి॥మీ॥ దూరంలో ఈ నెల 5వ తేదీన కూలీలను తీసుకు వస్తూ రోడ్డు మీద ఆగివున్న ఒక ప్రయివేట్ బస్సు అతివేగంగా వచ్చి ఢీకొన్నది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌లో వున్న పలువురు గాయపడ్డారు. వారిలో నలుగురి పరిస్థితి తీవ్రంగా వుంది వీరిని హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చారు. సూర్యాపేట రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్ కేసు నమోదు చేయగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పాండురంగారెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు బస్ డ్రయివరు పోలీసులకు లొంగిపోయాడు (రం)

తె.దే.లో ముగ్గురు ఎం.ఎల్.ఎ.ల చేరిక

హైదరాబాదు, ఆగస్టు 6:

ఇండిపెండెంట్లుగా ఎన్నికైన ముగ్గురు శాసన సభ్యులు తెలుగుదేశంలో చేరారని పార్టీ కార్యాలయం ప్రకటించింది.

వీరు నల్లొండకు చెందిన శ్రీ జి. మోహనరెడ్డి, ఆదిలాబాద్‌కు చెందిన శ్రీ నిహెచ్. హనుమన్ రెడ్డి, బింగిలపూడి (వరంగల్)కి చెందిన శ్రీ కె. విద్యాధరరావు.

వీరి చేరికతో 295 మంది సభ్యులుగల అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ బలం 210కు పెరిగింది.

విద్యుత్ ఆఫీసులో రు. 1 లక్ష దోపిడి

ఇంఫాల్ ఆగస్టు 6:

ఇదటి జిల్లా ప్రాంతంలో విద్యుత్ కార్యాలయంపై గుర్తు తెలియని నలుగురు సాయుధులు దాడి జరిపి రు. 1.03 లక్షలను దోచుకున్నట్టు అధికార వర్గాలు తెల్పాయి.

పోలీసులు వచ్చేలోగా దుండగులు పారిపోయారు. ఇది కార్యాలయ సిబ్బందికి జీతాలు ఇవ్వడానికిగాను తెచ్చిపెట్టిన డబ్బని అధికార వర్గాలు తెలియజేశారు.



ప్రధాన కార్యదర్శి ఎవరు?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 6:

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎవరు? ఇంకా బి. ఎన్. రామారావని ప్రభుత్వ సాధారణ పరిపాలనా శాఖ (జి. ఎ. డి.) వర్గం చేస్తోంది. నవ వాలయంలోని జి ఎ. డి. భవనంలో కింది అంతస్తు లిఫ్టు ప్రక్కన గల బోర్డు ప్రధాన కార్యదర్శి శ్రీ బి.ఎన్. రామన్ అని బాటుతున్నది విదితమే. ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. ఈ సమావేశంలో పారిశ్రామిక అభివృద్ధి సంస్థలు, ఆర్థిక సంస్థలూ పాల్గొంటాయి. యువ పారిశ్రామికులు సమర్థంగా ప్రతిపాదనలను అవసరమైతే పరిశీలించి అమోద ముద్ర వేయటం జరుగుతుంది.

ఈ సమావేశాలు 8వ తేదీన రామగుండంలో ని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ శిక్షణ కేంద్రంలోనూ, 9న హుజూరాబాద్ పంచాయతీ సమితి కార్యాలయంలో నూ, 10న జగిత్యాల సమితి మీటింగ్‌హాలులోనూ, 11 12 తేదీలలో కరీంనగర్ జిల్లా పరిషత్ హాలులోనూ జరుగుతాయి. (రం)

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 6:

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎవరు? ఇంకా బి. ఎన్. రామారావని ప్రభుత్వ సాధారణ పరిపాలనా శాఖ (జి. ఎ. డి.) వర్గం చేస్తోంది. నవ వాలయంలోని జి ఎ. డి. భవనంలో కింది అంతస్తు లిఫ్టు ప్రక్కన గల బోర్డు ప్రధాన కార్యదర్శి శ్రీ బి.ఎన్. రామన్ అని బాటుతున్నది విదితమే. ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. ఈ సమావేశంలో పారిశ్రామిక అభివృద్ధి సంస్థలు, ఆర్థిక సంస్థలూ పాల్గొంటాయి. యువ పారిశ్రామికులు సమర్థంగా ప్రతిపాదనలను అవసరమైతే పరిశీలించి అమోద ముద్ర వేయటం జరుగుతుంది.

ఈ సమావేశాలు 8వ తేదీన రామగుండంలో ని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ శిక్షణ కేంద్రంలోనూ, 9న హుజూరాబాద్ పంచాయతీ సమితి కార్యాలయంలో నూ, 10న జగిత్యాల సమితి మీటింగ్‌హాలులోనూ, 11 12 తేదీలలో కరీంనగర్ జిల్లా పరిషత్ హాలులోనూ జరుగుతాయి. (రం)

శ్రీలంకకు విదేశీ సైనిక సహాయం అవసరం లేదు: జయవర్ధనే

కొలంబో ఆగస్టు 6:

శ్రీలంకకు విదేశీ సైనిక సహాయం అవసరం లేదని అధ్యక్షుడు శ్రీ జయవర్ధనే భారత ప్రధాని శ్రీమతి గాంధికి తెలియ జేశారు.

అధ్యక్షుని పదవాలయం ఊరి చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించ బడింది. శ్రీలంక భద్రతా దళాలు ఎలాంటి అవాంతరం పరిస్థితినైనా ఎదుర్కొన గలవని, శ్రీ లంకవిదేశాల నుండి సైనిక సహాయాన్ని కోరిందన్న వుహాగాన అర్థాలని శ్రీ జయవర్ధనే శ్రీమతి గాంధికి చెప్పారని అందులో విశదం చేయడం జరిగింది.

మామూలు పరిస్థితులు త్వరిత గతిని నెలకొంటున్నవని అల్లర్లలో నిర్వాసితులైన వేలాదిమందికి ఆశ్రయము మందులు పంపితే బాగుంటుందని శ్రీ జయవర్ధనే శ్రీమతి గాంధికి చెప్పారని, కొలంబో నుండి జాఫ్నాకు కొన్నివేల మందికి విమానాలు, నౌకలలో పంపడం జరిగిందని అధికారులు చెప్పారు.

కాందిశీకుల కోసం భారత్ నుండి మూడు విమానాలలో ఆహారం, మందులు దుస్తులు కొలంబోకు వచ్చాయి. సోమవారం నుండి శనివారం వరకు రోజూ విమానంలో 10 టన్నుల చొప్పున వీటిని సప్లయ్ చేసేందుకు భారత్ నిర్ణయించిందని భారత హైకమిషన్ ప్రతినిధి చెప్పారు. కాందిశీకులను ఊళ్ళకు తరలించేందుకు మూడు నౌకలను భారత్ పంపించనున్నారు.

13 మంది సైనికులను చంపినందుకు ప్రతీకారంగా సైన్యం 20 మందిని చంపినట్లు శ్రీలంక ప్రభుత్వం అంగీకరించింది.

కాంగ్రెస్ (ఐ) కార్యవర్గం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 6:

శ్రీలంకలో మామూలు పరిస్థితులను పునరుద్ధరించేందుకు, అల్పసంఖ్యాకులయిన తమిళులు తదితరులకు పూర్తి రక్షణ కల్పించేందుకు గట్టి చర్యలు తీసుకోవలసిందిగా శ్రీలంక ప్రభుత్వాన్ని కోరుతూ కాంగ్రెస్ (ఐ) కార్యవర్గం తీర్మానించింది. సమావేశానికి శ్రీమతి గాంధి అధ్యక్షత వహించారు.

శ్రీలంక సంఘటనలపట్ల కార్యవర్గము తీవ్ర ఆందోళనను, ఆవేదనను వెల్లడించింది. శ్రీలంక సంఘటనల పరిణామాలు ఉభయ దేశాలలో ప్రమాదకరంగా వుంటాయని. శ్రీలంకలో భారత వ్యతిరేక ధోరణులు కనిపించడం దురదృష్టకరమని కార్యవర్గము తీర్మానంలో పేర్కొంది.

భారత ప్రజలు సంయమనం చూపాలని కార్యవర్గం కోరింది.

ప్లాంట్ జెనిటిక్సు: ఉస్మానియాకు యు. జి. సి. రు. 18లక్షలు గ్రాంటు

హైదరాబాదు ఆగస్టు 6.

ఉస్మానియా విశ్వ విద్యాలయానికి యు. జి. సి. రు 18 లక్షలు మంజూరు చేసింది. ఈ మొత్తాన్ని జెనిటిక్స్ డిపార్టుమెంటు ప్లాంట్ జెనిటిక్స్ ప్రయోగాల విస్తరణకు, పరిశోధనల కొనుగోలుకు వినియోగించుకుంటుంది. డిపార్ మెంటు పరిశోధన విభాగంలోని ఈ మొత్తాన్ని మూడేళ్ళ వాడుకోవచ్చు. విద్యార్థులు, పరిశోధన పనులకొన్నిటి పరిశోధనలలో డిపార్టుమెంటు సాధించిన ప్రగతికి గురి చేస్తుంది ఈ మొత్తాన్ని యు.జి.సి. మంజూరు చేసింది. ప్రొఫెసర్ శ్రీ జి. మాధవరెడ్డి ఈ పాజెక్టుకు కోఆర్డినేటరుగా వ్యవహరిస్తాడు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, ఆగస్టు 6:

హైదరాబాద్ మార్కెట్‌లో సరకు లావిరంగా వున్నాయి:

బియ్యం:	
మసూరి పాతవి	రు. 328.00
హంస పాతవి	రు. 245.00
జొన్నలు తెల్లవి	రు. 195.00
పచ్చవి	రు. 142.00
మొక్క జొన్న లోకల్	రు. 205.00
రాగులు	రు. 150.00
సజ్జలు	రు. 136.00
గోధుమ బప్పు	రు. 325.00
పత్తి	రు. 260.00
శనగలు	రు. 320.00
పసుపు కొమ్ములు	
బోట్టపి	రు. 925.00
బోడుగపి	రు. 850.00
మిర్చి మేలిరకం	రు. 525.00
ఉల్లిపాయలు	రు. 132.00
పసియాలు	రు. 510.00
పంతపండు	రు. 380.00
నెల్లం	
అనకాపల్లి రకం	రు. 375.00
నిడాదూబాడు రకం	రు. 300.00
అముదాలు	రు. 530.00
నువ్వులు	రు. 825.00

10 కిలోల హరగాయల రకాలు

హిస్సాంగంజ్:	
బంగాళాదుంపలు	రు. 22.00
ఉమాటాలు	రు. 32.00
బెండకాయలు	రు. 25.00
వంకాయలు	రు. 6.00
పచ్చిమిర్చి	రు. 12.00
పట్టిమండి:	
బంగాళాదుంపలు	రు. 21.00
ఉమాటాలు	రు. ---
బెండకాయలు	రు. 20.00
వంకాయలు	రు. 10.00
పచ్చిమిర్చి	రు. 13.00
పచ్చ అరటిపళ్ళ గెల	రు. 21.00
మోసంబి పండ	రు. 39.00
మిరాలం మండి	
బంగాళాదుంపలు	రు. 21.00
ఉమాటాలు	రు. 25.00
గెండకాయలు	రు. 20.00
వంకాయలు	రు. 12.50
పచ్చిమిర్చి	రు. 11.50
యాపిల్స్:	
రాయలసీమ	రు. 140.00
రాయలి జెడీయస్	రు. 190.00
అనాబ్‌షాహి [కిలో]	రు. 5.00

దొంగతనంలో ప్రావీణ్యం

వరంగల్, ఆగస్టు 6:

పోలీసు అధికారులనే అప్రమత్తపరచే రీతిలో ఇక్కడి ఒక బడ్‌ఫండ్ కంపెనీలో దొంగతనం జరిగింది.

గత రెండవ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ కంపెనీలో రు. 8,990 దొంగతనం జరిగినట్లు క్రైమ్ ఇన్స్‌పెక్టర్ శ్రీ వెంకటరెడ్డి తెలిపారు. ఈ విషయాన్ని ఆయన అందచేసిన తెలుపుతూ తన సర్వీసులో ఇంత చాకచక్యంగా దొంగతనం జరగడం మొదట మారు అనిచెప్పారు.

దొంగతనం చేసిన దొంగ ముందు ఒక ప్రింటింగ్ ప్రెస్‌లో దూరాడని, తర్వాత మెట్లమీదుగా పైకి వెళ్ళి అదాలం చేసికొని బడ్‌ఫండ్ ఆవరణలోకి వచ్చాడని, అక్కడ దొంగతనపు ప్రాంతం బాగంలోని చెక్కదాలా తెలివిగా పూడదీసి లోపల ప్రవేశించాడని, అక్కడినుండి బోల్టుతీసి ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ గదిలో ప్రవేశించి చేయిన్ రూపు నుంచి బాక్సు తెరుచుకుని తీసుకుని పోయాడని శ్రీ వెంకటరెడ్డి తెలిపారు.

తాళం చెవుల గుత్తుల్ని తీసికున్న దొంగ అక్కడే పున్న రెండు అల్మారాలల్లోంచి రు. 8,990 నగదునుమాత్రం తీసికొని బ్యాంకు చెక్కులను అక్కడే వదిలేసి మళ్లీ ప్రైవేటు పద్ధ బోల్టులు పెట్టి, అల్మారాలు మూసి, తాళంచెవుల గుత్తిని యథాస్థానంలో పెట్టి, వచ్చిన దారినే వలయనం అయ్యాడని అయన తెలుపుతూ ఇంత తెలివిగా దొంగతనం స్థానిక దొంగలు ఎవరూ చేయలేరనీ, ఇతరుల స్టూడెంట్ పుంగ దొంగలైనా, వేరే రాష్ట్రానికి చెందిన దొంగలయినా అయి వుండొచ్చని చెప్పారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది. (వి)

ముసీరాబాద్ హోంలోని వృద్ధులకు పింఛను, టి. వి.

హైదరాబాదు, ఆగస్టు 6:

ముసీరాబాద్‌లోని పబ్లిక్ వృద్ధుల హోంలో వుంటున్న 140 మందికి నలభై రు. 30 వందల వృద్ధాప్య పింఛనును సాంఘిక సంక్షేమ శాఖమంత్రి శ్రీమతి ప్రతిభాభారతి ప్రకటించారు. ఈ హోంలో త్వరలో టెలివిజన్‌ను కూడా ఎర్పాటు చేయగలమని ఆమె హామీ ఇచ్చారు.

ఈ హోంలో ఉన్న వారందరూ 60 ఏళ్ళకు పైబడిన వారే. వీరిని అదుకునే వారు ఎవరూ లేరు.

"లిడిల్ ఫ్లవర్స్ ఆఫ్ ది పూర్" అనబడే అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో యీ హోంను నిర్వహిస్తున్నారు. దీనిని 13 మంది సిస్టర్స్ నిర్వహిస్తున్నారు. ఈ హోంను మంత్రి శ్రీమతి ప్రతిభా భారతి నేటి ఉదయం చూసి, అక్కడి జరుగుతున్న కృషిని ఎంతగానో ప్రశంసించారు. మంత్రి వెంట సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీ నిరంజనీరావు, కేంద్రలాంగువేజ్ విభాగం డైరెక్టర్ శ్రీ ఎన్. వి. గోపాలకృష్ణ వెళ్ళారు. మంత్రి గంటసేపు హోంలోని విడి విడి కార్యాలయాలు చూశారు. ఎంతో అభిమానిస్టర్ హెడ్‌ఫాగ్ మంత్రికి హోంనంతా చూపి తాము చేస్తున్న కృషిని వివరించారు. ఇక్కడ జరుగుతున్న సేవా కార్యక్రమం పట్ల మంత్రి హర్షం వ్యక్తంచేస్తూ, హోం ఉన్న వృద్ధులకు పింఛను, టి. వి. ఇప్పిస్తానని తెలిపారు.

సిబ్బంది సమ్మె విరమణతో పట్లు హర్షం

అనంతపురం, ఆగస్టు 6:

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె సామరస్యంగా ముగిసినందుకు ఇక్కడి ప్రజలు, రాజకీయవేత్తలు, విద్యార్థులు ఇతర అనేకవర్గాల వారు హర్షం వ్యక్తం చేశారు. సమ్మె 19 రోజులు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరుగకుండా హుందాగా వ్యవహరించినందుకు ప్రభుత్వాన్ని ప్రత్యేకించి ముఖ్యమంత్రి శ్రీ రామారావును, ప్రభుత్వోద్యోగుల నాయకులను అభినందిస్తూ పలువురు ప్రముఖులు సందేశాలిచ్చారు.

గతం అంతా మరచి, రాష్ట్ర అభివృద్ధికి సిబ్బంది తోడ్పడాలని, అలాగే ప్రభుత్వం కూడా ఎలాంటి కక్ష సాధింపు చర్యలకూ పూనుకోరాదని ప్రజలు కోరుతున్నారు.

తాత్కాలిక ఉద్యోగుల గోడు

వరంగల్, ఆగస్టు 6

ఎస్టీఓల సమ్మె సందర్భంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో తాత్కాలికంగా నియమింపబడిన ఉద్యోగులకు 4 వ తేదీ నుండి విముక్తి లభించింది. అయితే ప్రస్తుతం ఇంకా ఏ శాఖల్లోనైనా ఖాళీగా వున్న పోస్టులలో తమని వెంటనే భర్తీ చేయాలని వరంగల్ జిల్లా తాత్కాలిక ఉద్యోగులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ని రద్దు చేసి, జిల్లా సర్వీస్ సెలక్ట్ కమిటి ద్వారా ఖాళీగా వున్న పోస్టుల్ని భర్తీ చేయాలని వారు కోరారు. సమ్మె కాలంలో పని చేసిన తాత్కాలిక ఉద్యోగులకు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ద్వారా న్యాయ మివ్వాలని కూడ వారు కోరారు. (వి)

భారత్-సౌదీ ఐయుక్త సంఘ సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 6:

భారత్ - సౌదీఅరేబియా సంయుక్త సంఘం తొలి సమావేశం ఈ నెల 9 నుంచి 11 వ తేదీవరకు ఢిల్లీలో జరుగుతుంది. సౌదీఅరేబియా ఆర్థిక మంత్రి షేక్ మహమ్మద్ అబా అల్ ఖిలీల్ ఒక ఉన్నతస్థాయి ప్రతినిధివర్గానికి నాయకుడుగా ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. ప్రతినిధివర్గంలో ముగ్గురు కాబినెట్ మంత్రులు అయిదుగురు ఉప మంత్రులు వుంటారు,

భవనం కూలి 7 గురు మరణం

బొంబాయి, ఆగస్టు 6:

దక్షిణ బొంబాయిలోని ఒక పెంకుటిల్లు ప్రాంతంలో ఏడింతస్థుల భవనం కూలిపోగా ఎడుగురు మృతిచెందారు. 18 మంది గాయపడగా వారిని ఆసుపత్రిలో చేర్చారు. సహాయ చర్యలు సాగుతున్నాయి. పోలీసులు జనాన్ని అదుపు చేస్తున్నారు. అది వాణిజ్య సంస్థలు ఎక్కువగా వున్న భవనం పేరు "అక్షదీప్" సరిగా 5వ తేదీ అర్ధరాత్రి వేళ కూలి పోయింది.

అగ్నిమాపక దళం వారికి సంఘటన కలు తోడ్పడుతున్నారు. భవనంలో కొంత భాగం పైన మార్బుల్ పై విరిగి పడిపోయింది. జవర్ హెడ్ పైప్లు సిగ్నల్ స్తంభాలు దెబ్బతిన్నాయి. ఒక వంతెనలో కూడా కొంత భాగం పట్టాల మీద పడిపోయింది.

త్రిపోలి (లిబియా), ఆగస్టు 6:

త్రిపోలి పట్టణంలో శుక్రవారం మధ్యాహ్నం ఒక మసీదు ముందు పున్న కాడులో పు

హెడ్‌కానిస్టేబుల్ ఏనురత్నంకు రాష్ట్రపతి పతకం

వరంగల్, ఆగస్టు 6:

తన విధ్యుక్తధర్మాన్ని నిరవేర్చి పలువ్యక్తి ప్రాణాలను కాపాడిన హెడ్ కానిస్టేబుల్ శ్రీ పి ఏనురత్నంకు రాష్ట్రపతి పోలీస్ పతకం లభించింది. శ్రీ ఏనురత్నం 1984 జనవరి 26న హైదరాబాదులో రాష్ట్ర గవర్నర్ ఈ పతకాన్ని బహూకరిస్తారు

శ్రీ ఏనురత్నంను అభినందనలు ఎస్ పి. శ్రీరామారావ్ యాదవ్ వరించడం చేశారు. 1982 జూన్ 04 తారీఖున అన్నారావ్ నుండి ఉదయం 7 గంటలకు ఆ గ్రామ సర్పంచ్ శ్రీ జగన్మోహన్ రెడ్డి, శ్రీ ఏనురత్నం స్కూటర్‌పై హన్మకొండకు వస్తున్నారు. శ్రీ రెడ్డికి శ్రీ ఏనురత్నం గన్‌మన్‌గా ఉన్నారు ఆ సమయంలో హనుమకొండ మాటునుండి రాయితీ యూనిట్స్‌కు చెందిన కొందరు దుండగులు నాటుబాంబులు విసిరి కాల్పులు జరిపారు. ఆ కాల్పుల్లో దుండగులలో ఒకడైన నాగరాజు అనే యువకుడు, దాంతో దుండగులంతా నాగరాజుని తీసుకొని కారికి బయలు దేరారు. దాడిచేసిన వారిలో సక్కా మోహన్, నాగరాజు ఉన్నట్లు అప్పుడు పోలీసు వర్గాలు ధృవీకరించాయి. ఆ కాల్పుల్లో నాగరాజు చనిపోయినట్లు రాడికల్స్ వాల్‌పోస్టర్లు వేశారని, తర్వాత మళ్లీ కొన్ని వారాలతో అందరికి సంబంధం లేదట్లు తెలిసిందని నాగరాజు బ్రతికున్నాడో, చనిపోయాడో ఇప్పటికీ తెలియదని ఒక పోలీసు అధికారి తెలిపారు.

ప్రాణాలకు తెగించి జగన్మోహన్ రెడ్డి రక్షించిన శ్రీ ఏనురత్నం 32 సంవత్సరాల క్రితం కానిస్టేబుల్‌గా జీవితాన్ని ప్రారంభించారని 1979లో హెడ్ కానిస్టేబుల్‌గా ప్రమోషనొచ్చిందని, తాయన సహోపాధికి పబ్లిక్ సేఫ్టీ ప్రమోషన్ వరించబోతున్నదని ఎస్ పి. శ్రీ యాదవ్ తెలిపారు. (వి)

ప్రకాశం అధ్యయన సంస్థచే కేంద్ర రాష్ట్రసంబంధాలపై జాతీయసదస్సు

హైదరాబాదు, ఆగస్టు 6.

ఆంధ్ర కేసరి ప్రకాశంగారి 112వ జన్మదిన సందర్భంగా ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ ఈ నెల 23, 24 తేదీలలో కేంద్ర-రాష్ట్ర సంబంధాలపై జాతీయ సదస్సు నొకదాన్ని నిర్వహిస్తున్నది.

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ వి ఆర్. కృష్ణయ్యర్ సదస్సును ప్రారంభిస్తారు. పశ్చిమ బెంగాల్ ఆర్థిక మంత్రి డా॥ అశోక్ మిత్రా ఆర్థిక సంబంధాలపై ప్రధానోపన్యాసం చేస్తారు.

జవహర్‌లాల్ నెహ్రూ కళ్శ విద్యాలయ ఆచార్యులు డా. కె. సోమాద్రి రాజ్యాంగ విధానంపైన, శ్రీ వెంకటేశ్వర కళ్శవిద్యాలయ న్యాయశాస్త్రవిభాగ డా పి కోటేశ్వరరావు వారి తులనాత్మక న్యాయశాస్త్ర విధానంపైన ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్థికశాస్త్ర ఆచార్యులు ప్రొఫెసర్ కె.యస్. ఉపాధ్యాయ కేంద్ర రాష్ట్రాల మధ్య ఆర్థిక విధానంపైన ఉపన్యాసాలు ఇస్తారు

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ యస్ సత్యనారాయణ సదస్సు ఆహ్వాన సంఘ అధ్యక్షులు. డా. ఎస్ శ్రీధర స్వామి డైరక్టరు.

సదస్సులో విశ్వ విద్యాలయాలు, రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు, తదితర ఆధ్యయన పరిశోధన సంస్థలు పాల్గొంటాయి.

సదస్సు నిర్వాహకులు సర్కారియా కమీషన్‌కు ప్రభుత్వానికి నివేదికలు పంపుతారు.

ప్రకాశం గారి జన్మ దినమైన ఆగస్టు 23న తేదీన పూర్వ ప్రభుత్వం "గ్రామ స్వరాజ్య దినం"గా ప్రకటించింది. ఈ ఏడాది మాడి ఆ రోజున గ్రామ స్వరాజ్య దినోత్సవాన్ని జరిపించాలని ప్రభుత్వానికి ప్రకాశం సంస్థ అధ్యక్షుడు కార్యదర్శులు విజ్ఞప్తి చేశారు.

కేంద్ర-రాష్ట్ర సంబంధాల సదస్సులో పాల్గొనదలచిన సంస్థలు వ్యక్తులు, విశ్వ విద్యాలయాలు విద్యార్థులు కళ్శీనారి శ్రీ ఎస్, ఎల్. నరసింహారావు (ఫోన్ 33432)ను గాని, కార్యదర్శి ఎస్.ఎల్. సూర్యనారాయణ రావు (ఫోన్ 37427)ను గాని సంప్రదించవచ్చు.

పాల టాంకర్ల ఏర్పాటు

హైదరాబాదు ఆగస్టు 6:

పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ ఆకాంపూ, రాంగోపాల్ పేట డెయిరీ అధికారుల వద్ద రెండు పాల టాంకర్లను ఉదయం 5 నుండి 9 వరకు ఏర్పాటు చేసింది. ప్రతి రోజు సరఫరా చేసే పాల బాగ్గను పాడవడం కాని, ఇతర కారణాల వల్ల కాని సకాలానికి చేరకపోవచ్చు. ఇటువంటి ఏర్పాట్లతో పదిమంది లయోపరికి ఎదురుగా ఇప్పటికే చేయబడ్డది. కాని ఈ కేంద్రాలలో పాలు కొనేవారు పాత్రలు తెచ్చుకోవలసి వస్తుంది విడి పాలు లీటరుకు 3.10 మాత్రమే.

బెంగుళూరారు 'అభిరుచి'

బెంగుళూరు, ఆగస్టు 6:

బెంగుళూరులని "అభిరుచి" తెలుగు సాంస్కృతిక వేదిక ఏర్పాటుచేసిన శ్రీశ్రీ సంతాపసభలో శ్రీ వల్లంపాటి మాట్లాడుతూ "కార్మికోద్యమ కల్యాణానికి, శ్రామిక జీవన పౌభాగ్యానికి, సమర్పణంగా" కలం పట్టిన వైతాళికుడు శ్రీశ్రీ"అని అభివర్ణించారు.

కన్నడ విప్లవ రచయిత శ్రీ జిరగూరు రామచంద్రప్ప "శ్రీశ్రీ దేశకాలభాషా పరిహద్దులను దాట సర్వత్ర వ్యాపించిన మహాకవి" అనిఅన్నారు" విప్లవసిద్ధాంతాలకు కమనీయ కవితారూపం కల్పించిన యువకవి శ్రీశ్రీ అతనికావ్యకర్త అంధ్ర ప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాల్లో జరుగుచుండటం సంతోషదాయకం కన్నడ విప్లవ కవులు శ్రీశ్రీ. చెరబండరాజు కవితల ద్వారా ప్రేరణ పొందారు. భారతీయభాషా సాహిత్యాలు పరస్పర వినిమయం అత్యవసరం" అని శ్రీ జిరగూరు రామచంద్రప్ప నొక్కి చెప్పారు.

"అభిరుచి" తెలుగుసాంస్కృతిక వేదిక సంచాలకులు విరసం సభ్యులు శ్రీ వి. హెచ్. శివారెడ్డి, శ్రీ భూమన్, శ్రీ పుట్టపరాజు మాట్లాడుతూ కన్నడ విప్లవ రచయిత శ్రీ జిరగూరు రామచంద్రప్ప మాట్లాడారు.

మహాకవి శ్రీ శ్రీ మృతికి సభ రెండు నిముషాలు మౌనం పాటించింది.

శ్రీ పై, చిత్తరంజనరావు సభికులకు, అతిథులకు స్వాగతం పలుకగా, శ్రీ ఎన్గోవి మదనమోహన్ వందన సమర్పణ చేశారు.

స్వాతంత్ర్య సమరంపై తపాలబిళ్లలు

న్యూఢిల్లీ, ఆగస్టు 6:

భారత స్వాతంత్ర్య సమరానికి సంబంధించిన ముఖ్య విశేషాలను చిత్రీకరించే ఒకపదున తపాలా బిళ్లలను జారీచేయడానికి తంతి తపాలాశాఖ నిర్ణయించింది.

ఈ వడనలో ఆగస్టు 9న మూడు తపాలాబిళ్లలు జారీచేయ బడతాయి. వీటిలో ఒకటి 1942 ఆగస్టు 9న జరిగిన క్విట్ ఇండియా ఉద్యమానికి సంబంధించిన పాలా బిళ్ళ.

మిగతా రెండు తపాలా బిళ్లలు స్వాతంత్ర్య యోధులు సుహాదేవ్ దేశాయ్ మీరా బేన్ గౌరవార్థం జారీ చేయబడతాయి.

ఈ మూడు 50పైసల తపాలా బిళ్లలు. ఇవి రంగుల్లో ఉంటాయి తపాలా వినియోగాలను తెలుపుతూ అధికార ప్రకటన వెలువడింది.

కర్ణాటక ఎన్నికల్లో జనతా విజయం

బెంగుళూరు, ఆగస్టు 6:

కర్ణాటక రాష్ట్రంలో ఆదివారంనాడు పురపాలక సంఘాలకు జరిగిన ఎన్నికల్లో అధికార సంఖ్యగా పురపాలక సంఘాలను అధికారంలోవున్న జనతాపార్టీ గెల్చుకున్నది.

రాష్ట్రంలోని మొత్తం 163 పురపాలక సంఘాలలో 123 సంఘాలకు ఎన్నికలు జరిగాయి. వీటిలో 49 సంఘాలలో జనతా పార్టీ పూర్తి మెజారిటీ సంపాదించుకున్నది. కాంగ్రెస్ (ఐ) 19, బి.జె.పి. 2 సంఘాలను కైవసం చేసుకున్నాయి. 37 పురపాలక సంఘాలలో ఏ పార్టీకి మెజారిటీ రాలేదు. నిర్వహ కార్పొరేషన్‌లకు జరిగిన ఎన్నికల ఫలితాలు ఇంకా తెలియవలసి వున్నది.

నాచారంలోని ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి. రామారావు కటిరంలో నిర్మింపబడుతున్న వెంకటేశ్వర ఆలయంలో ప్రతిష్ఠించనున్న శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ పద్మావతి, శ్రీ అండాళమ్మ విగ్రహాలు వీటిని అళ్ళగడ్డకు చెందిన మహాశిల్పి శ్రీ డి. బాల వీరాచారి తిమ్మాపురం శ్రీ డి. రామకృష్ణమాచారి తయారు చేశారు.

చౌక డిపోలలో అవకతవకలు

నంద్యాల ఆగస్టు 6:

ప్రభుత్వ చౌక డిపోలపై ప్రజలు అనేక ఫిర్యాదులు చేస్తున్నారని స్థానిక తెలుగుదేశం శాసన సభ్యుడు శ్రీ ఎం. సంజీవరెడ్డి విలేకరులకు తెలిపారు.

కార్డులపై నిత్యావసర వస్తువులు సరిగా సక్రమంగా అందటంలేదని పామాయిల్ నూనె ఒక కేజీ ఇవ్వవలసి అధికారులు ఆదేశించినా అర్ధకేజీ మాత్రమే ఇస్తున్నారని మార్కెట్లో బియ్యం, గోదుమలూ, కిరోసిన్, పామాయిల్ నూనే దుకాణాలకు సరఫరా అయినా కొందరు దుకాణదారులు వాటిని దొంగదారులో విక్రయించి డబ్బు చేసుకొంటూ అక్రమార్జన చేస్తున్నారని, ఇటీవల ప్రజలే ఇలాంటివి కొన్ని తెలుసుకున్నారని, వెంటనే పోలీసులకు రెవెన్యూ అధికారులకు అప్పగించి వారి పరిశీలన కొనసాగుతోందని ప్రజలు తమకు ఫిర్యాదు చేస్తున్నారని యమ్మెల్యే శ్రీ సంజీవరెడ్డి విలేకరులకు తెలిపారు.

రేషన్ దుకాణాలలో తూకం కూడా సరిగా వుండటంలేదని ప్రజలు ఫిర్యాదు చేయగా తాను ఇటీవల కొన్ని చౌక డిపోలను తనిఖీ చేశానని అక్కడ క్యూలలో వున్న ప్రజలు అవకతవకలను నిర్భయంగా తమకు తెలిపారని ఇలాంటి అవకతవకలకు పాల్పడుతున్న చౌక దుకాణ యజమానులపై ప్రభుత్వానికి తాను ఇటీవల ఫిర్యాదు చేశానని కూడా ఆయన తెలిపారు.

అధికారుల అవినీతి, లంచగొండితనాలవల్ల ప్రభుత్వ చౌక డిపోలయజమానులు స్వేచ్ఛగా తమ అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నారని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారని శ్రీ రెడ్డి విలేకరులకు ఎత్తిచూపారు.

సూర్యాపేటలో మిల్లు యజమానిపై కేసు

సూర్యాపేట, ఆగస్టు 6:

ప్రజలకు అమ్మవలసిన సబ్సిడీ బియ్యం నల్లబజారుకు దొంగదారిగా సంవత్సరంగా అమ్మేశారు దారు శ్రీ సి. సి. గౌడ్ అనబడిన అక్రమార్కుడి ఇల్లు బియ్యం స్వాధీనం పరుచుకున్నారు. ప్రభుత్వానికి ఈ బియ్యం అమ్మవలసిన మిల్లు యజమాని, ప్రభుత్వ రేషన్ దుకాణాలపర్లి పాంచియ్యపై కేసు నమోదు చేసినారు.

ఈ రేషన్ ఇటీవలే దాలాసార్లు ఇలా చేశాడని, కాని తప్పించుకున్నాడని ప్రజలు తెలిపారు. అలంకార్ థియేటర్ సమీపాన్నుండి దుకాణాలకు ఈ బియ్యం అమ్మేవాడని తెలిసింది, తనకు కోటాగా అంటగ పామాలిన్ నూనెను కూడా తన నూనె మిలుకు తరలించి, వేరు శనగ నూనెకు కల్తీచేసి అమ్మేవాడని కూడా తెలియవచ్చింది. పరివర గ్రామాల రేషన్లకూడా సబ్సిడీ బియ్యం ఇక్కడికి తెచ్చి అమ్మేవారు

ఇటీవల ఆర్ డి ఓ. వచ్చి రెండు మిల్లులపై దాడిచేసి కేసులు పెట్టారు. తహశీలుదారు నల్లబజారు వరి కలపై తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. (కం)

విద్యుత్ సరఫరా లేని స్తంభాలవల్ల ఏర్పాటు భం?

అదోని, ఆగస్టు 6

ఎమ్మిగనూరు తాలూకాలోని రత్నగిరి గ్రామం కిష్టప్పకు పక్కనే నేల్ దాదాపు 6 సంవత్సరాలైనా ఇంకనూ విద్యుచ్ఛక్తి సరఫరా కానందున రైతులు ప్రజలు మిక్కిలి ఆందోళన చెందుతున్నారు. వామపక్షాలకు చెందిన విద్యుచ్ఛక్తి సంస్థలు నెలకొల్పడం మినహా కిరోసిన్ మూతం ఉపయోగం జరగలేదు.

గ్రామస్థులు తమ ఇండ్లకు వయరింగు చేయించుకొని మీటరు పెట్టించుకొని అదోని విద్యుచ్ఛక్తి బోర్డు ఆఫీసులో ఇంకనీడు అడిషనల్ లోడు డిపాజిట్ చేయడం జరిగి దాదాపు ఆరేళ్లయినప్పటికీ అన్నారు. ఆ విధంగా డిపాజిట్ చేసిన వారికి విద్యుచ్ఛక్తి సరఫరా చేసి పోల్ నిర్మించి కేంద్రం మొత్తం సిద్ధమయితే ప్రజలు ఆ మిల్లెత్తు కట్టాలనుకుంటారు. మళ్లీ ఆ విధ్య తిరిగి ఓటర్ల దగ్గర వాగ్దానాన్ని అమలుపరచి ఓట్లలో ఎత్తుకుపోతారు. ఇలా ప్రజలు పుంతలు పరిస్థితులు కొనసాగుతాయని

గ్రామ సర్పంచు శ్రీ ఆర్. వీరభద్రరావు అన్నారు. కరెంటు వినియోగం లేకపోవడం వలన పరిశ్రమలకు రాకపోవడం అలాంటి కరెంటు విద్యుచ్ఛక్తి బోర్డుకు నష్టం వస్తుందని ఆయన తెలిపారు.

గ్రామ సర్పంచు శ్రీ ఆర్. వీరభద్రరావు ఆధ్వర్యంలో 70 మంది రైతులు వ్యవసాయాధికారికి గాను తమ దాపుకు విద్యుచ్ఛక్తి సరఫరా కోరుతున్నారు. అంతే కాక దాదాపు 40 మంది రైతులు తమ ఇండ్లకు విద్యుచ్ఛక్తి కోరుతున్నారు. తమ పేరుమీద నమోదు చేయించి, నష్టం చేయించి బిల్లులు, ఇంకా కు చెందనే విద్యుచ్ఛక్తి సరఫరా చేయించడానికి అధికారులను ఆదేశించాలని విద్యుత్మంత్రి గ్రామ సర్పంచు శ్రీ ఆర్. వీరభద్రరావు కర్నూలుజిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు. (కం)

హెర్స్ట్ పుస్తకం సంపీజీపై "స్టే"కు హైకోర్టు నిరాకరణ

బొంబాయి, ఆగస్టు 6:

అమెరికన్ రచయిత శ్రీ సిడ్నీ హెర్స్ట్ రచించిన పుస్తకాన్ని భారత్‌లో నిషేధించేయడాన్ని నిరోధించడానికి బొంబాయి హైకోర్టు నిరాకరించింది. శ్రీ మొరార్జీదేశాయ్‌ని ఈ పుస్తకంలోని సి. ఐ ఎ ఏజంటు చిత్రీకరణం జరిగింది. ఇందిరాగాంధీ ఉన్న ద్వేషవలన ప్రజా జనం పుండడివి భారీ మొత్తాలు పరిహారం కోరడం భావ్యమని న్యాయమూర్తి శ్రీమతి దుర్గాబాయి దేశాయ్ నుచించారు. ఇప్పటికే ఈ పుస్తకంలో మొరార్జీకి సంబంధించిన వ్యాఖ్యలకు బహుళ ప్రచారము మనదేశంలో లభించిందన్నారు.

పుస్తకంపై వ్రాయబడిన విషయాన్ని న్యాయమూర్తి నుచించారు.

"ఇది దాదాపు ముఖ్యమయిన పుస్తకం. అమెరికా విదేశాంగ విధానానికి సంబంధించినది. 1970-71లో విశ్వాస ప్రభుత్వం అనుసరించిన భారత వ్యతిరేక విధానాన్ని ఈ గ్రంథం విశదంగా కమర్చుతున్నది. మొరార్జీకి సంబంధించి కొన్ని వ్యాఖ్యలు ఇందులో వున్నాయి. అవి యదార్థమయినవని పుస్తకం పంపిణీదారులు విశ్వసించి తగిన కారణాలు కనుపించడంలేదు. ఈ వ్యవహారం ఇప్పుడు కోర్టులో వున్నది. కనుక పాఠకులు ఇది గమనించాలి" అని పుస్తకం ప్రతి కాపీపైన వ్రాయాలని న్యాయమూర్తి ఆదేశించారు.

హెర్స్ట్, ప్రచురణ కర్తలు. ఇండియా బుక్ డిస్ట్రిబ్యూటర్స్ ముగ్గురిపైన శ్రీ మొరార్జీదాదా దేశాయ్ దుర్భాషలతో హెర్స్ట్ అభ్యర్థించడం చేసినట్లు శ్రీ మొరార్జీ తమ దరఖాస్తులో పేర్కొన్నారు. ఆగస్టు 10 వరకు తాము గాని తమ ఏజంట్లుగాని ఈ పుస్తకం పంపిణీ చేయరనిపంపిణీదారులు వాదించారు.

అంపై దాడిచేయగా ఈ డీలరు సరఫరా చేసిన సుమారు బియ్యం దొరికాయి సబ్సిడీ బియ్యాన్ని ఆ దుకాణాల వారు రు. 2.40పైసలకు అమ్ముతూ వచ్చారు.

ఇదివరలో ఆర్ డి ఓ. వచ్చి రెండు మిల్లులపై దాడిచేసి కేసులు పెట్టారు. తహశీలుదారు నల్లబజారు వరి కలపై తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. (కం)

విజయవంతమయిన 17 వ సంయుక్త వారం!

రోజూ 3 ఆటలు 2—30 6—00 9—00

సుదర్శన్ 35 ఎంఎం అలంకార్ వెంకటేశ్వర
వి/సి—హైదరాబాద్ వి/సి—సికిందరాబాద్ కరీంనగర్
రామరాజ్ కళామందిర్ సీతారామ లక్ష్మి
వర్సంపేట వరంగల్ సూర్యాపేట

అడ్వాన్సు బుకింగు: ప్రతి ఆటకు ఒక గంట ముందుగా ఇవ్వబడును.

నేడు 81 వ రోజు

రోజూ 4 ఆటలు 2-15 5-45 9.00



సంధ్య 35 ఎంఎం
వి/సి హైదరాబాద్
అలంకార్
వి/సి - సికిందరాబాద్
రోజు ఉ. 11-15 గం.కు

కాకతీయ పిక్చర్ డ్యాలెస్
వరంగల్
రాజరాజేంద్ర
విశాఖపట్నం
రోజూ ఉదయం ఆటలు

రామలింగేశ్వర సూర్యాపేట

నేడే చూడండి నేడే చూడండి

నేటి అభిమాన తారలు శోభన్‌బాబు & రాజేంద్రప్రసాద్ నటించిన సర్వోత్కృష్ట చిత్రం

"జానీ దోస్త్"

తా. భర్మేంద్ర, జితేంద్ర, శ్రీదేవి, పర్వీన్ బాబి, కాదర్‌ఖాన్, అమ్రిష్, శత్రుఘ్న సిన్హా, కపూర్ & అంజాద్‌ఖాన్.

నేడు 4 ఆటలు

పర్వీన్ 70ఎంఎం వి/సి మంజు
11—30 2—45 6—00 9—15

సుధా డీలక్స్ అమరావతి రాజా డీలక్స్
11—00 2—15 5—30 8—45

షమా అంబా కమల్
11-30 2-45 6-00 9-15

అడ్వాన్సు బుకింగు: పర్వీన్, రాజా డీలక్స్, అమరావతి, అంబాలలో ఉ. 11 గం. నుండి రా. 1 గం. వరకు & సా. 4 గం. నుండి 6 గం. వరకు. మంజూ ఉ. 11 నుండి 1 గం. వరకు. —వందనా రిలీజ్.

ప్రత్తి, మిరప పంటలకు అనువైన ఎరువు విజయ్ 17-17-17



నీటిసౌగు ప్రత్తి, మిరప పంటలకు అనువైన ఎరువు విజయ్ 17-17-17.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖవారి సిఫార్సు ప్రకారం ఈ పంటలకు దుక్కిలో నత్రజని భాస్వరం మరియు పొటాష్‌లను సమపాళ్లలో వాడవలెను. ఇందుకు అనువైన ఎరువు విజయ్ 17-17-17.

కిలోలు/ఎకరానికి

పంట	పోషకపదార్థముల ప్రమాణము				విజయ్ ఎరువుల మోతాదు	
	దుక్కిలో			పైరుమీద	దుక్కిలో	పైరుమీద
	న.	భా.	పొ.	నత్రజని	విజయ్ 17-17-17	విజయ్ యూరియా
ప్రత్తి (నీటిసౌగు)	20	20	20	28	120	60
మిరప (నీటిసౌగు)	24	24	24	36	140	80

మొక్కలను మడిలో నాటేటప్పుడు విజయ్ 17-17-17 ను మొక్కలకు క్రింద ప్రక్కగా వేయండి.



ఇంకా వివరాలకు ఈ క్రింది చిరునామా నుండి పై పంటలకు సంబంధించిన పుస్తకాన్ని తెప్పించుకోండి.

మైత్రి సరియైన పోషణకు

ఎరియా మేనేజరు
మద్రాసు ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, కాంచీపురం
హైదరాబాదు-500 028

100 కిలోల విజయ్ 17-17-17 రసాయనిక ఎరువులో 17 కిలోల నత్రజని, 17 కిలోల భాస్వరం మరియు 17 కిలోల పొటాషు యిమిడి వున్నాయి. ఈ పోషక పదార్థాలు ఖచ్చితమైన నిష్పత్తిలో పొందడానికి 12.5 కిలోల మెత్తని ఇసుక నింపడు పదార్థంగా చేర్చబడినది. ఈ ఇసుక ఎట్టి రసాయనిక పర్యవసానాలు లేకుండా ఎరువుల నాణ్యతకు ఎట్టి భంగం వాటిల్లనీయదుగనుక ఇది ఉత్తమమైనదిగా పదార్థంగా ఎంచబడినది. ఇసుక నింపుడు పదార్థంగా వాడుటకు ఎరువుల నియంత్రణ పత్రములు క్రింద ప్రభుత్వంవారి అనుమతి పొందబడియున్నది.

HTM-MFL-1225

వనితాలోకం వ్యాసరచన పోటీ వ్యాసాలు ప్రారంభం

ఆడవారికి ఆస్తిహక్కు

మొత్తం రూ. 675/- విలువ గల 21 బహుమతులు

మానసిక వైఖరి మారితేనే...

రచన: శ్రీమతి మల్లాది సుబ్బమ్మ

మొదటి బహుమతి వెయ్యి రూపాయలు పొందిన వ్యాసం

ఈనాడు అమల్లోవున్న హిందూ వారసత్వవిధానంలో స్త్రీలకు లభిస్తున్న ఆస్తి హక్కులవల్ల వారికి గొప్పగా లాభించేది ఏమీ లేదని చెప్పటం అంత తప్పేమీ కాదు.

1937 చట్టప్రకారం భర్త ఆస్తి విధవరాలికి చెందేది. దానిమీద జీవితకాలపు హక్కువుండేది 1953 లో వచ్చిన సవరణల వల్ల ఆ ఆస్తి మీద సర్వ హక్కులూ సంక్రమించాయి. '56 లో మరో సవరణ వచ్చి ఆమెకు లభించే వాటా నీరు కారిపోయింది.

అంటే పిత్రార్జితపు ఆస్తిలో భర్త వాటాకు అతని తల్లి, భార్యా, ఆడ పిల్లలు, మగపిల్లలూ అంతా సమాన భాగస్తులైనారు. అందువల్ల సంతానాన్ని బట్టి భార్యకు వాటా తగ్గి సర్వ హక్కులూ వచ్చాయి. కుమారుడికి పిత్రార్జితంలో భాగం. తండ్రి ఆస్తిలో వాటారెండూ వస్తాయి తల్లికి మాత్రం చాలా తక్కువ వస్తుంది. (1/7 లేక 1/8 వంతు)

ఇస్లాం చట్టం ప్రకారం సంతానం లేకపోతే తల్లికి 4 వ వంతు ఆస్తి వస్తుంది. బిడ్డలుంటే 8 వ వంతు వస్తుంది. ఇది సర్వ హక్కులతో సంక్రమిస్తుంది మిగతా ఆస్తిలో కూతుళ్ళకు రెట్టింపు కొడుకులకు చెందుతుంది. కనుక ఇస్లాంలో భార్యకు తక్కువ వాటా ఒకటి; రెండోది కొడుకు వాటాలో కూతురికి సగం మాత్రమే చెందటం, ఈ రెండు విధాలా స్త్రీకి న్యాయం జరగడంలేదు.

1924 భారత క్రైస్తవ వారసత్వపు శాసన ప్రకారం భార్యకు మూడవ వంతు భాగం వస్తుంది. సంతానం లేని స్త్రీకి సగం వాటాకు హక్కువుంది. దీనివల్ల భార్యకు సర్వ హక్కులతో మూడవ వంతు వస్తుంది. పైగా కూతురికి, కొడుకుకు తేడా వుండదు. కనుక మొత్తంమీద హిందూ స్త్రీకి పెద్దగా లాభంలేదు. ఇస్లాంలోనూ అంతే. కాకపోతే క్రైస్తవ శాసనంలో కూతురి వాటాకు, కొడుకు వాటాకూ తేడాలేదు. స్త్రీకి సమానత్వం వున్నా లాభాలు తక్కువ.

ఏ ఏ సదుపాయాలు ఉండాలని చర్చించే ముందు ప్రస్తుతం పెట్టే బిల్లు కూతురు, కొడుకుల మధ్య తేడా తీసేస్తున్నది. కాని భార్యకు జరుగుతున్న అన్యాయాన్ని తొలగించటం లేదు. పైగా ఈ బిల్లు కేవలం హిందువులకు సరిపడి, ఈ బిల్లువల్ల వరకట్నం పోతుందని బిల్లులో రాశారు కుమారునికి ఎంత వాటా వుందో; ఎలాంటి హక్కు వుందో అంతా కూతురికి వస్తుంది ఈ బిల్లు వల్ల. మన రాజ్యాంగ చట్టం ప్రకారం పౌరుల మధ్య స్త్రీ పురుషుల మధ్య హక్కుల విషయంలో వివక్షత పాటించరాదు. కనుక ఈ బిల్లు మన సామాజిక వ్యవస్థలో ఒక విప్లవాత్మకమైన మార్పు అనక తప్పదు. ఆంధ్రులకే కాక అఖిల భారతావనిలో ఈ మార్పు పాటించాలి.

చట్టమయినా...

ఈ బిల్లు చట్ట రూపం దాల్చినా వరకట్న సమస్య సమసిపోదు. కట్నం తీసుకోవటం అనేదిమన మన సత్వం మీదఆధారపడి వుంటుంది. ఆస్తివున్న పిల్లకు ఆస్తికాక ఇంకా ఏమి ఇస్తావని అడుగుతున్నారు. రెండు వేలు సంపాదించే పిల్లకైనా, డాక్టరు, ఇంజనీరు పిల్లకైనా మీడువు చెల్లించక తప్పడంలేదు, మగాడికి కట్నం చిహ్నంగాను, ఆడపిల్లల తండ్రికి అది జరిమానాగానూ మారింది. మగా ఆడా తేడాల వల్లే కట్న విభేదం విజృంభించింది. కనుక ఈ బిల్లులు ఆడపిల్లల్ని రక్షించలేవు, కాని ఆస్తి హక్కు స్త్రీలకు చాలా అవసరం. ఆ హక్కు స్త్రీల వ్యక్తిత్వాన్ని రక్షిస్తుంది. మనం హక్కులను ఉపయోగించుకోవాలి. లేకపోతే అవి నశిస్తాయి.

చట్టం అంటే అకొక కత్తిలాంటిది. వాడకపోతే తుప్పుపడుతుంది. ఏదైనా మనమానసిక్క వైఖరిమారితేనేకట్నాలు పోతై. అప్పుడే ఈ బిల్లు వల్ల స్త్రీలకు లాభం వుంటుంది.

ఆంధ్రపత్రిక

ఆది వారం అనుబంధం

పేరుమాత్రమే మార్పిడి, షరా మామూలే

రచన: శ్రీమతి డి. నాగలక్ష్మీదేవి

రెండవ బహుమతి 900 రూపాయలు పొందిన వ్యాసం

ఆంధ్రరాష్ట్ర పురోగతి కొరకు క్రొత్తగా అధికారం చేపట్టిన తెలుగుదేశం ప్రభుత్వము ఎన్నో పథకాలను అమలుజేయ సంకల్పించినది. వాటిలో "ఆడవారికి ఆస్తి హక్కు" కల్పించుట అనే పథకము ప్రజలలో చైతన్యము కలిగించినది.

ఆడవారికి ఆస్తి హక్కు పోవచ్చును. ఈ సమస్య ధనికవర్గానికి కల్పించడము అనగా తండ్రి మాత్రమే సంబంధించిన విషయము, ఆస్తిలో భాగాన్ని 'మగవారితో మధ్యతరగతి కుటుంబీకులకు క్రింది తరగతి ప్రజలకు ఇది అంతగా వర్తించదు. ఏది ఏమైనప్పటికీ అందరి అభిప్రాయాలను సేకరించి, వాటిలోని లోటుపాట్లను గ్రహించి, ప్రభుత్వమే ఒక నిర్ణయానికి రావడం సముచితంగా ఉంటుంది.

ప్రస్తుతం దేశంలో ఆడవారికి ఆస్తి హక్కుఉన్నప్పటికీ అది నామమాత్రంగానే ఉన్నది. ధనికవర్గంలో కొందరు మాత్రము తమ ఇష్టప్రకారము కొడుకులతో పాటు,కుమార్తెలకు ఆస్తినిపంచియిస్తున్నారు. మధ్య తరగతి కుటుంబీకులలో ఆస్తినికుమార్తెలకు ఇవ్వాలని ఉద్దేశ్యము ఉన్నప్పటికీ, దానికి తగిన ఆర్థికస్తోమతవారికుండదు.ఇక దారిద్ర్య రేఖకు దిగువనున్న ప్రజలలో ఆ ప్రశ్నే తలయెత్తదు. ఈ అస్థిహక్కు కుటుంబంలో ఆడ, మగపిల్లలమధ్య విభేదాలను తొలగించగలదు. దీనివలన స్త్రీ ఆర్థికంగా బలవంతురాలయి, సమాజంలో సముచిత స్థానాన్ని చేరుకోవడానికి తోడ్పడగలదు భర్తను కోల్పోయిన, విద్యాహీన అయిన స్త్రీకి ఈ ఆస్తిహక్కే శరణ్యము.

ఆస్తిహక్కుద్వారా ఆస్తిని పొందినటువంటి స్త్రీలు వివాహానంతరము ఆ ఆస్తిని కాపాడుకొనలేకపోవచ్చును. వారి భర్తలు ఆస్తిని బలవంతంగా తీసుకోవడానికి అవకాశమున్నది. కావున వారి ఆస్థిపై వారికి రక్షణ కల్పించి ఆ ఆస్తి వారి పిల్లలకు మాత్రమే సంక్రమించే విధంగా సదుపాయము చేయవలెను. అక్షరాస్యతలో చాలా వెనుకబడివున్న స్త్రీలు, ఆస్తి హక్కు ఉన్నప్పటికి, దానిని సక్రమంగా వినియోగించుకొనలేరు. కావున స్త్రీలకు ప్రత్యేక విద్యా సదుపాయం కల్పించి వారిలో విజ్ఞానమును పెంపొందింప వలయును. ఆ విజ్ఞానము, ఆలోచనాపరిజ్ఞానము వారికున్నపుడే వారు ఆస్థిహక్కును సంపూర్ణంగా వినియోగించుకొనగలుగుతారు.

కొన్ని నష్టాలు

ఆస్థిహక్కు ప్రవేశపెట్టడం ద్వారా ముఖ్యంగా వరకట్నసమస్యను నిర్మూలించవచ్చునని నూతన ప్రభుత్వం యొక్క అభిప్రాయము. అంగట్లో వస్తువు మాదిరిగా మగవారిని డబ్బులో కొనుక్కొనే దుర్గతి ఆడవారికి తప్పుతుంది. కట్నాల పేరుతో ఆడపిల్లలను పీడించే దోపిడీ వ్యవస్థను నిర్మూలించడం జరుగుతుంది.

ఆస్థిహక్కు ప్రవేశపెట్టడంలో కొన్నినష్టాలుకూడా లేకపోలేదు. ఇంత కాలము వారి అంతస్థుకుతగ్గ కట్నాలతో ఇంటికివచ్చే కోడళ్ళు ఇప్పుడు వారి అంతస్థుకు తగ్గ ఆస్తులతో రావాలేమో! ఆస్తిని మగవారితోపాటు సమానంగా పంచుకొనేహక్కు ఆడవారికి ఉన్నపుడు, తల్లిదండ్రులను పోషించే బాధ్యత మాత్రము వారికెందుకు వుండకూడదు? ఇంతకుముందే పెద్దమొత్తాల కట్నాలతో వివాహమయిన స్త్రీలకు ఆస్తిలో భాగముండదు. కాని ఇపుడు ఆడవారికి ఈ హక్కుద్వారా లభిస్తున్న ఆస్తిని చూచి ఆస్త్రీల భర్తలు హింసించడానికి అవకాశమున్నది. ఉమ్మడిగా కలసి జీవిస్తున్న కుటుంబాలు విడిపోవడానికి ఈ అస్థిహక్కు పరోక్షంగా కారణమవుతుంది. ఈ ఆస్తిహక్కు తోడబుట్టినవారిమధ్య అన్యోన్యత, అవగాహనను తగ్గించి అసూయ, ద్వేషాలను పెంచుతుంది. ఇప్పుడు కట్నాలతో నడిచే వ్యవహారము రేపు ఆస్థులపేరిట జరుగుతుంది. పేరు మాత్రమే మార్పిడి షరా మామూలే.

చట్టాలను చేయడంద్వారా మనుష్యులలో పరివర్తన తీసుకొని రావడం కష్టము. వ్యవస్థ బాగుపడాలంటే ప్రజలలో చైతన్యం రావలెను.

వ్యాపారయుతంగా మారక తప్పదు...

రచన: శ్రీమతి వడెం శేషాంబ

మూడవ బహుమతి 800 రూపాయలు పొందిన వ్యాసం

కలహాలకు మూలకారణం కాంత, కనకం అనువిషయం జగద్విదితం. హిందూ స్త్రీకికూడ పుట్టుకతోనే పురుషునితో పాటు ఆస్తిలో సమానహక్కు కల్పించడం కేవలం అభ్యుదయకరమైన నినాదంగా మాత్రమే చెప్పవచ్చు.

అంతేకాక ఇది స్త్రీలను త్వరితముగా ఆకర్షించి హృదయానికి హత్తుకోగల మతుమందు లాంటిది. దీని వలన ఆశించిన మంచి ఫలితంకన్నా ఊహించని, కని, విని ఎరుగని చెడు ఎక్కువ లభ్యమవుతుంది. ఈ చట్టంవలన కట్నాలబారినుండి స్త్రీలు రక్షింపబడతారనడం కేవలం ఊహా జనితం మాత్రమే.

ఆడ పడుచులకు సోదరులతోనున్న అనుబంధాలు ఈ ఆస్తిహక్కురూపంగా దూరమై ఒకరిపై ఒకరికి సహజంగా ఉండవలసిన ప్రేమ, వాత్సల్యాలు నశించి కేవలం 'అర్థగతప్రాణులు'గా తయారగుదురు. సంపన్నులు లోగడ తమ బిడ్డలకు అందించు పెద్ద పెద్ద ఆస్తులను ఇక నుండి అధికారయుతంగా ముట్టజెప్ప వచ్చును. దీనితో వారు 'టాక్సు'బెడదనుండి సీలింగుల బెడద నుండి తప్పించుకొన వచ్చును. ఇక సామాన్య కుటుంబములోని స్త్రీలు ఆస్తిహక్కు చట్టంద్వారా సోదరులతో పంచుకోవలసింది అప్పులలోనె గానీ ఆస్తిలోగాదు.ఎందుకంటే మనదేశంలో మూడువంతులు మధ్యతరగతి కుటుంబీకులే కనుక. అందువలన ఈ చట్టం సంపన్నులకు సంక్షేమంగాను, సామాన్యులకు సంక్షోభంగాను రూపొందుతుంది.

వరకట్నం నిషేధంబిల్లు లోగడనే ప్రవేశించింది అయినాకూడ ఎంతో మంది కట్నం విషయమై ఎన్నో రకాలైన పేచీలు పడటం మనం చూస్తున్నాము. బాధ్యతగల ఉద్యోగముచేసూ పెద్ద జీతాలు తీసుకుంటూ కూడ సంస్కారరహితంగా వేలలో, లక్షలలో కట్నాలు తెచ్చిన భార్యలను ధనవ్యామోహంతో కిరోసిన్ చావులకు గురిచేసిన ప్రబుద్ధులనుగురించి ఎన్నో వార్తలు చదివాము. వరకట్నం బిల్లువల్ల స్త్రీలు ఈనాడు ఇంత సుఖ సంతోషాలతో 'దినగండం నూరేళ్ళాయుష్షు' గా బ్రతుకుతున్నారు. పూర్వం స్త్రీలకు ఇన్సూరెన్స్ పాలసీలు ఉండేవి. దాని వలన ఎన్నో "రెడీమేడ్ యాక్సిడెంట్లు"జరిగాయి. దానితో అస్కీము తొలగించారు. కట్టుకున్న భర్తమొదలు కన్న బిడ్డలవరకు నీ కెందుకంతడబ్బు అనే ఈ రోజుల్లో ఈ ఆస్తిహక్కు మూలంగా మనశ్శాంతినే గాక ప్రాణాలనుకూడ పోగొట్టుకోవలసి వస్తుంది. ఆస్తిహక్కు బిల్లుకన్నా కూడ స్త్రీల ఉద్ధరణకు చేయవలసినపనులు ఎన్నో ఉన్నాయి.

స్త్రీకి తండ్రి ఆస్తిలో హక్కుకు బదులు సంఘంలో పురుషునితోపాటు స్త్రీకికూడ ఆస్తిని స్వశక్తితో సంపాదించుకొనులకు ప్రస్తుత పరిస్థితులకన్నా ఇంకా ఎక్కువ అవకాశాలను కల్పించటం మంచిది. దీనికి ముందుగా సంఘంలో స్త్రీకి గౌరవము మర్యాద పురుషునితో సమానంగా అందించగల మానసిక పరిపక్వత సమాజంలో ఏర్పడాలి. అది లేకుండా ఏ ఆస్తిహక్కు తెచ్చినా వృథ అనక తప్పదు. అందుకే స్త్రీలకు విద్యాధనవిద్య కొంత స్థాయి వరకు ఉండాలి. పై చదువులుకూడ పూర్తిగా ఉచిత విద్యాభోధనలోనే ఉండాలి. విద్యాస్థాయిని స్త్రీలలో పెంచ

(మిగతా 8 వ పేజిలో)



"బియ్యం" పేరేమిటి?

పశ్చిమ గోదావరి జిల్లా బియ్యం ఉత్పత్తిలో ఆంధ్ర రాష్ట్రానికి తలమానికంగా రూపొంది ప్రథమస్థానాన్ని పొందింది అందుకు ప్రబలంగా దోహదపడిన సాంద్ర వ్యవసాయ పథకం ఉత్తమ యాజమాన్యపు సాగురీతులు-సముద్ర సస్యరక్షణ చేయూత, మేధావి రైతాంగం సహకారం-ఆధునిక వ్యవసాయ శాఖ, విస్తరణ కార్యకర్తల కృషి, పట్టుదలలు ఒక ఎత్తు అయితే వరి పరిశోధనా కేంద్రాలు సంకర వర్ణిన పొట్టి వరి రకాల మూల విరాట్టులని ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు.

ఇప్పటికి విడుదలైన చాల రకాల్లో కొన్ని మాత్రమే స్థిరపడ్డాయి. అందుక్కారణం అధిక దిగుబడితోపాటు చీడపీడల నిరోధక శక్తి-తక్కువ ఖర్చుతో అదాయాభివృద్ధి వగైరాల విలువలతో అవి రైతాంగపు అభిమానాన్ని చూరగొని పేరు ప్రఖ్యాతలు పొందేయి కాబట్టి అందులో కొన్ని రకాల తాలూకు తల్లిదండ్రుల్ని ఒక్కసారి చదవడం తెల్పుకోవడం సముచితం. (సంకర వర్ణిన వివరాలు).

బి. పి. టి. 1235 : సబర్మతి × 12708
యం. టి. యు. 6024 ; ఐ. ఆర్. 8 × అక్కుబ్బు.
యం. టి. యు. 3626 ; ఐ. ఆర్. 8 × యం. టి. యు. 3
" 8002 : ఐ. ఆర్. 8 × అక్కుబ్బు.
" 8089 ; "
" 7029 ; 8089 × మహసూరి.
ఆర్. పి. 4-14 ; టి 90 × ఐ. ఆర్. 8.
జయ ; టి. యన్. 1 × టి. 141
ఐ. ఇ. టి. 1444 ; టి. యన్ 1 × కో. 29.
5556 ; ఆర్. పి. డబ్ల్యు. 13 × సోనా.

(సేకరణ :- మాధవరపు కృష్ణప్ప)

ఆంధ్రపత్రిక నిర్వహించిన వ్యాసరచన పోటీలో యీసారి ద్విగుణీకృతోత్సాహంతో రచయిత్రులు పాల్గొన్నారు.

పోటీలో ఉత్తమ బహుమతులు ప్రత్యేక బహుమతులు పుచ్చుకున్నవారి పేర్లు ఆగస్టు 26 వ తేదీ సంచికలో వివరంగా ప్రకటించాము. వాటి ప్రచురణ యిక్కడ ప్రారంభిస్తున్నాము. క్రమంగా వీటిని దినపత్రిక సంచికలలోను, ఆదివారం అనుబంధంలోను కూడ ప్రచురించాలనుకుంటున్నాము. వీటి మీద మా పఠితలు తమ అభిప్రాయాలను క్లుప్తంగా పంపవచ్చును. పోస్టు కార్డు మీద గాని ఇన్లాండ్ కవరు మీద గాని వ్రాయటం మంచిది. పోటీలో బహుమతులు గెల్చుకున్నవారికి, పాల్గొని పోటీని జయప్రదం చేసిన అందరికీ మా శుభాకాంక్షలు.

సంపాదకుడు.

మహాదేవి వర్మ

ఏడున్నర దశాబ్దుల క్రితం హోళీ పర్వదినాన, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ఫరూఖాబాద్‌లో ఒక సంపన్న పండిత కుటుంబంలో జన్మించి, పన్నెండు వత్సరాల చిరుత ప్రాయంలోనే కవితా రచనకు శ్రీకారంచుట్టి, గత ఆరు దశాబ్దుల కాలంగా ఆధునిక హిందీ సాహిత్య క్షేత్రంలో బంగారు పంటలు పండిస్తూ తన "యామా" కావ్య గ్రంథానికి 1982వ సంవత్సరానికి భారతదేశపు సర్వశ్రేష్ఠ సాహిత్య సత్కారమైన జ్ఞానపీఠ్ బహుమతిని పొందిన సుప్రసిద్ధ హిందీ కవయిత్రి, విఖ్యాత విదుషీమణి శ్రీమతి మహాదేవివర్మ.

ఆమె వెలువరించిన కావ్యగ్రంథాలలో నీహార్, రశ్మి, నీరజ, సాంధ్యగీత్, దీపశిఖ ప్రముఖమైనవిగా, జ్ఞానపీఠ్ బహుమతిని పొందిన 'యామా' మొదటి నాలుగు కావ్య గ్రంథాల (నీహార్, రశ్మి, నీరజ, సాంధ్యగీత్) సంకలనం. ఇదేకాకుండా అతీత్ కే

చలచిత్ర స్మృతి, కీ రేఖాయేం, స్మారికా, పథ్ కే సాథీ క్షణద. సాహిత్య కార్ కీ ఆస్థా మొదలగు పదునారచనా గ్రంథాలు శ్రీమతి మహాదేవివర్మకు ఆధునిక హిందీగద్యసాహిత్యంలో గౌరవనీయమైన స్థానాన్ని సముపార్జించి పెట్టాయి.

తండ్రి గోవింద ప్రసాద్‌వర్మ నుండి దార్శనికతను, తల్లి హేమలతా దేవి నుండి భావుకతను ఆస్తికతను వారసత్వంగాపొందిన మహాదేవిబాల్యం నుండే మీరా, తులసీ, సూరదాసుల పదాలచే విశేషంగా ప్రభావితురాలయినది. ఆమె ఇందోర్‌లోనూ, భాగల్‌పూర్‌లోనూ ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తిచేసింది. 9 సంవత్సరాల లేత్రాయంలోనే ఆమెకు వివాహం జరిగింది. కానీ ఆమె ఏనాడూ దాంపత్య జీవనాన్ని స్వీకరించక తన పూర్తికాలాన్ని పఠనానికి, సాహిత్య, సమాజ సేవకే అంకితం చేసింది. అలహాబాద్‌లోని క్రాస్థవేట్ మహిళా కళాశాలలోను, ప్రయాగ విశ్వవిద్యాలయంలోనూ ఉన్నత విద్యను పొందిన మహాదేవి సంస్కృతంలో ఎం. ఏ. పట్టాను పొంది తదుపరి ప్రయాగ మహిళా విద్యాపీఠ్ ప్రధాన అధ్యాపక పదవిని స్వీకరించి, తద్వారా మహిళా విద్యావ్యాప్తికి అవిరళ కృషి సల్పి ఆ సంస్థ వైస్‌ఛాన్సలర్‌గా నియమింపబడిన విఖ్యాత విదుషీమణి శ్రీమతి మహాదేవి వర్మ.

సాంస్కృతిక, సాహిత్యక్షేత్రాల్లో తీరిక లేకుండావున్న జాతీయ కార్యక్రమాలలో ఆమె తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తూనే వచ్చింది. ఆమె చాలాకాలంనాటు ఉత్తరప్రదేశ్ శాసన మండలిలో నామినేటెడ్ సభ్యురాలుగా వున్నది. తన విశిష్టమైన సాహిత్య సేవకు గుర్తింపుగా ఆమె ఎన్నో గౌరవాలను, బహుమతులను అందుకున్నది.

తొలుత మీరా, తులసీ, సూరదాసుల భావపూర్ణమైన పదాలచేత ప్రభావితురాలై ప్రజాభాషలో రచనలు చేసిన మహాదేవి తన గద్యరచనల ద్వారా ఖడీబోలి హిందీలో రచనలు చేయసాగింది. దేశప్రేమ, అనంతమైన వేదన, కరుణ మహాదేవివర్మ రచనలలో సజీవంగా సాక్షాత్కరిస్తాయి. మౌలికంగా కవయిత్రి అయిన మహాదేవి వచన రచనలు సైతం ఎంతో ఆకర్షణీయంగా, గంభీరమైన భావంతో లలితంగా వుంటాయి.

ఆధునిక హిందీ కావ్యక్షేత్రంలో ప్రధానమైన ఛాయావాద, రహస్యవాదాల మూలస్తంభాలలో ఒకరుగా

(మిగతా 8 వ పేజిలో)

నాదెప్పు రెండు దశాబ్దాలపాటు
ఉత్కంఠ, వైవిధ్యం ఉపిరిగొగల
తమ రచనలతో పాఠకహృదయాలను
ఉర్రూతలూగించిన!
ప్రఖ్యాత నవలా రచయిత్రి
స్వర్గీయ మాదిరెడ్డి సులోచన
చిట్ట చివర అద్భుత నవల
యక్షగానం
ఆంధ్రసచిత్రవార పత్రిక లో
సీరియల్‌గా త్వరలో వెలువడబోతున్నది!

RAILWAY SERVICE COMMISSION
TRIVANDRUM.

RSC/TRIVANDRUM

Date of Publication: 7—8—1983
Closing Date : 13—9—1983.

RSC/TVC E. N. No. 1/83-84.

1. Applications are invited for the following posts in Palghat and Trivandrum Divisions of Southern Railway:

CATEGORY No. 1 : Diesel Assistant (Men) in scale Rs. 290-350. The total number of vancancies will be 30 (SC-5, ST-2, Ex-Servicemen : 3 Reserved).

Age : 18 to 22 years.

Qualification : Matriculation or equivalent with Diploma in Mechanical/Electrical Engineering.

CATEGORY No. 2 : Traffic Apprentice (Men) in scale Rs. 455-700. The total number of vacancies will be 25 (SC-4, ST-2, Ex-Servicemen: 3 Reserved).

Age : 20 to 28 years.

Qualification : A University Degree. Desirable additional qualification: Diploma in Rail Transportation and Management awarded by the Institute of Rail Transport, Rail Bhavan, New Delhi.

Training : Candidates will be required to undergo a training for a period of three years and execute an agreement as for Apprentices. A security deposits of Rs. 1000/- is necessary at the time of posting. Stippend: During the training period a stipend in the scale Rs. 425-15-455 will be given.

Note : Candidates for the above two categories will be given a Psychology test when called for the interview.

CATEGORY No. 3 : Commercial Apprentice (Men) in scale Rs. 455-700. The total number of vacancies will be 2 (SC-1 Reserved).

Age : 20 to 28 years.

Qualification : A University Degree. Desirable additional qualification: Diploma in Rail Transportation and Management awarded by the Institute of Rail Bhavan, New Delhi, and Degree in Law.

Training : Candidates will be required to undergo a training for a period of two years and execute an agreement as for Apprentices.

Stipend : During the training period, a stipend in the scale Rs. 425-15-440 will be given.

2. Age for all the categories will be reckoned as on 1-9-83. The uppea age limit will be relaxable as under :-

(a) (i) By five years for Scheduled Caste/Scheduled Tribes who are in possession of identification certificate issued by competent authority. Candidates claiming Konda Reddy (Scheduled Tribe) Community should produce community certificate signed by the R. D. O. Certificate obtained from the Tahsildar will be rejected. However, for Apprentice Categories, the relaxation of upper age limit is restricted to 30 years.

(ii) By five years for bonafide displaced Goldsmiths who are in possession of identification certificate issued by competent authority.

(b) Upto 40 years for Reservists not employed in Government Service.

(c) By ten years in case of Physically Handicapped.

(d) Upto 45 years for repatriates from Burma and Srilanka who migrated to India on or after Ist June 1963 and Ist November 1964.

(e) (i) According to extant orders for serving Class III and Class IV Railway employees and staff working in Railway Canteens, Societies and Institutions etc.

(ii) Casual Labour/Substitutes.

(iii) Ex-Servicemen upto extent of service rendered in Army plus three years. In the case of Ex-servicemen who are applying for apprentice categories the upper age limit is restricted upto 35 years.

(f) The Retrenched 1981 Census employees who were intially recruited through the Employment Exchanges or other permissible channels and who have put in not less than 6 months of continuous service and have been retrenched due to reduction in Establishment are eligible to apply if they were within the age limit prescribed at the time of initial recruitment in the Census Organization. Proper doucumentary evidence should be attached with the application for this concession.

(g) For Apprentice categories, the relaxation of upper age limit is restricted to 30 years.

3. Application forms are available at important Railway stations and also in the Commission's office on cash payment of Rs. 2/ (Re. 0.50 paise only for Scheduled Caste/Scheduled Tribe and certain other cases). In addition, a crossed Indian Postal order for Rs. 10 (Rs. 2.50 in the case of Scheduled Caste/Scheduled Tribe) drawn in favour of the Member - Secretary, Railway Service Commission, Trivandrum-695012 will have to be enclosed with the applications as examination fee. Candidates who are not in a position to obtain the prescribed application form and residents of Andaman, Nicobar, Lakshadweep Islands as well as Indians abroad, may apply on plain white paper duly signed, with a crossed Indian Postal Order for Rs. 12 (Rs. 3 in case of Scheduled Caste / Scheduled Tribe) drawn in favour of the Member - Secretary, Railway Service Commission, Trivandrum-695012 on the following format:

APPLICATION FORMAT

1. Employment Notice No. :
2. Category Number :
3. Name of the post :
4. Candidate's name : (In Capital Letters)
5. Father's name and address :
6. Address for communication:
7. Nearest Railway Station :
8. Date of Birth according to Matriculation or equivalent certificate.
9. Whether you belong to scheduled caste/Scheduled Tribe, If so state the name of the caste or Tribe.
10. Are you an Ex-Servicemen Reservist? If so, indicate the period of Military Service/Reservist from--- to...
11. Details of education/Technical qualifications : (attach attested copies of certificates)

Latest Passport size photograph

Name of University College/School	Exam. passed	Year of passing	Subjects taken	Class/Div/ & % of marks

12. Particulars of present and previous employment, if any
13. Details of Postal order No.

Postal Order No.	Date of Issue	Place/Post office	Value

I hereby declare that all statements made in this application are true, complete and correct to the best of my knowledge and belief. I understand that in the event of any information being found false or incorrect, my candidature for the examination is liable to be rejected or cancelled.

Encl : Signature of Candidate
Date :

4. The amount of Postal Order sent along with the application is not refundable under any circumastances. Applications not accompanied by Postal order for the requisite amount will be summarily rejected.

5. Along with the application form, copies of certificates showing (a) age, (b) qualifications and (c) experience are to be attached.

6. A candidate who is in service in any Government Department or Public Undertaking should route the application through his department failing which he should produce a 'No Objection Certificate' at the time of interview, if called for.

7. Three passport size photographs (one to be affixed in the space provided in the application form edd two more stiched with the application form) are to be attached. Two self-addressed unstamped envelopes are also to be enclosed.

8. Any certificate, etc. received separately subsequent to the receipt of the application cannot be connected therewith.

9. Applications which suffer from material irregularities (such as unsigned, incomplete, illegible, wathout all the required enclosures and Postal Order made by ineligible candidates etc.) and applications which in the opinion of the Commission are otherwise invalid are liable/deemed to be rejected at any stage. No intimation to this effect would be given.

10. **Date and venue of examination and interview test :** The date and venue of the written examination and interview tests will be fixed by the Commission and intimated to the eligible candidates.

11. **Free Railway pass for Scheduled Caste/Scheduled Tribes, etc.:**

Free Second Class Railway pass as and where admissible may be given by the Commission to candidates who belong to Scheduled Caste/Scheduled Tribe or who are bonafide displaced persons if and when they are called for written Examination and/or interview/test. All other candidates called for are to appear at the examination/interview test at their own cost.

12. ONLY THE SELECTED CANDIDATES WILL BE INTIMATED AROUT THEIR SELECTION BY THE RAILWAY ADMINISTRATION OR THE COMMISSION.

13. **Commission's decision final :** The decision of the Commision in all matters relating to eligibility, acceptance or rejection of application, issue of free Railway Passes, penality for false information, mode of selection, conduct of examination and interview tests selections, category-wise allotment of selected candidates, etc. will be final and binding on the candidates and no enquiry or correspondence will be entertained in this connection.

14. **Canvassing in any form will disqualify a candidate.**

15. Closing date for receipt of applications for the above posts in the office of the Railway Service Commission, Trivandrum-695012 is 13—9—1983 (13—10—1983 for candidates abroad, residents of Andaman, Nicobar and Lakshadweep Islands).

16. Covers containing applications and all correspondence and remittance should be addressed to Member-Secretary, Railway Service Commission, Kripalayam, Chengallur, Poojapura, Trivandrum-695012.

బాతులోళ్ల కష్టాలు బాతుల కడుపు

మన బాతు గుడ్లకి బెంగాల్‌లో గిరాకి!

తూర్పు గోదావరి జిల్లాలో దవళేశ్వరం నుంచి కాకినాడవరకు గోదావరి పంట కాల్వ వొడవునా వేలాది బాతులు జలకాలాడుతూ దర్శనమిస్తాయి. ఈ జిల్లాలో వందలాది కుటుంబాలవారు బాతుల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్నారు. అయితే వీరు వొట్టకూటికి నాలుగు డబ్బులు సంపాదించటం తప్ప కూడబెట్టటానికేమీ మిగలటం లేదు.

బాతుగుడ్లు—కోడిపెట్టలు

బాతులకు గుడ్లు పెట్టటం తప్ప వాటిని పిల్లలుగా వొదిగే శక్తిలేదు ఈ కారణంగా బాతు గుడ్లను కోడి పెట్టల కింద పెట్టి వొదిగించవలసి ఉంటుంది. కోడి బాతు గుడ్లను వొదిగిన తర్వాత అవి తమ జాతికి చెందినవి కావని గుర్తించి వాటిని సంరక్షించటానికి వూరుకోవు. ఇందువల్ల బాతుపిల్లలను చిన్నప్పటి నుంచి జాగ్రత్తగా పెంచవలసి ఉంటుంది. సాధారణంగా ఆగస్టు నుంచి నవంబర్ నెలవరకు బాతు గుడ్లను ఎక్కువగా వొదిగిస్తారు. ఇలావొదిగించటం కోసం బాతుల పెంపకందార్లు కొన్ని కోడిపెట్టలను పెంచుతారు బాతు గుడ్లను కోడి గుడ్లలాగ అన్నివర్గాలవారు తినేరు. బలహీనవర్గాలవారే ఎక్కువగా తింటారు. బాతుగుడ్డు కోడిగుడ్డు కంటే పెద్దదిగా ఉంటుంది. ఆరోగ్య దృష్ట్యా చూస్తే ఇవి కోడి గుడ్లంత శ్రేష్ఠంకాదట, ఈ కారణంగానే వీటికి ఆదరణ కొరవడింది. బాతుగుడ్లు నీరువావనెస్తు తిన్న బాతుల పెంపకందార్లు కొన్ని కోడిపెట్టలను పెంచుతారు బాతు గుడ్లను కోడి గుడ్లలాగ అన్నివర్గాలవారు తినేరు. బలహీనవర్గాలవారే ఎక్కువగా తింటారు. బాతుగుడ్డు కోడిగుడ్డు కంటే పెద్దదిగా ఉంటుంది. ఆరోగ్య దృష్ట్యా చూస్తే ఇవి కోడి గుడ్లంత శ్రేష్ఠంకాదట, ఈ కారణంగానే వీటికి ఆదరణ కొరవడింది. బాతుగుడ్లు నీరువావనెస్తు తిన్నటానికి వెగటుపుట్టిస్తాయి. అంతేకాక ఈ గుడ్లకు వచ్చేసు బెంగాల్‌లో మంచి గిరాకి ఉంటుంది. మన రాష్ట్రంలో భీమవరం, పాలకొల్లు పట్టణాల నుంచి బాతుగుడ్లు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతుంటాయి.

నీటివసతి అవసరం

బాతు పెంపకానికి నీళ్ళు అవసరం. ఈ కారణంగా బాతులను ఎక్కువగా పంట కాల్వల వెంట పెంచుతుంటారు. వేసవిలో పంటకాల్వల్లో నీరుండదు. ఇటువంటి సమయంలో బాతుల పెంపకం పెద్ద సమస్యగా తయారవుతుంది. బాతులు కీటకాలను, కప్పలను, చేపపిల్లలను, జలగలను, నాచు మొదలైన వాటిని తిని జీవిస్తాయి. బాతులు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి మకాం గట్టాడవటానికి వేగంగా ఈతకొట్టటానికి కాళ్ళు బలంగా ఉండాలి. అందుల్లనే కారణంవల్ల తగిలిన బాతులను మందనుంచి తొలగించివేస్తారు. బాతుల పెంపకందారులు కుటుంబ సమేతంగా కాల్వల ఒడ్డున మజిలీలు వేస్తుంటారు. మధ్య దళారీల బెడద నీరికి కూడా తప్పటంలేదు. గుడ్ల కొనుగోలుదారులు వారి అవసరాలను ముందుగా దఖ్చిచ్చి తర్వాత ఏదో ఒక ధరకు గుడ్లను పట్టుకుపోతారు సంవత్సరంలో అరు నెలలు మాత్రమే బాతు గుడ్ల ద్వారా ఆదాయం రావటంవల్ల తాము ఇలా వ్యాపారులను డబ్బు కోసం ఆశ్రయించవలసి వస్తోందని బాతుల పెంపకందారులు తెలిపారు. ఎక్కడో తప్ప తమకు బ్యాంకుల ద్వారా ఋణాలు అందటంలేదని వారు అందోళన వ్యక్తం చేశారు.

—సత్యనారాయణమూర్తి

వరమయ్యా — ఇదినీకు తగునయ్యా!

పంగారెడ్డికి మూడు కిలో మీటర్ల దూరంలో పుష్ప గనేష్ గడ్డలో వో బాబ్మాచేశ్రమం నిర్మించుకుని స్వామీజీగా స్థిరపడ్డ వరమయ్య అనే స్వామీజీవద్దకు మల్లే పల్లికి చెందిన పార్వతమ్మ తన కూతురు 19 ఏళ్ళ వ్యక్తిని తీసుకు వెళ్లిందట. ఆ దొంగ స్వామి ఆ పిల్లకు బాబాపాతి, దయ్యం పట్టిందని చెప్పి ఆమను గదిలో పెట్టి, ఐయాట పేపర హోమం వద్ద ఆమె తల్లిని వుండమని చెప్పి గదిలో ఆ వ్యక్తితో తన కామవాంఛ తీర్చుకున్నాడట. అయితే ఆ పిల్ల యితని ప్రచ్ఛన్న రాక్షస కామకలాపాల వల్ల పని పోయిందట. ఈమధ్య ఇదివిన్న పంగారెడ్డి యువకులు మూకుమ్మడిగా ఆ ఆశ్రమంమీద పడితే స్వామిగారు తప్పించుకు పారిపోయి వో పబ్లిక్ ప్రాపర్టీలో ఇంట్లో దాచుకున్నాడట. పోలీసులాతడిని అక్కడ అరెస్టుచేశారట.

ముష్టిరవ్వా మంచివృత్తి ఉందా?

మద్రాసులోని వో వోరియంటల్ బ్యాంకు ఆఫ్ కామర్స్‌లో కొంత మంది ఎక్కౌంటు వోపెన్ చేశారట. ఎక్కౌంట్ తెరచే ఫారంలో వారు తమ వృత్తియాచక వృత్తి అని రాశారట. అయితే వీరు ఎక్కౌంటులో మొత్తం లూ నాటికి ఎని విది లక్షల వరకూ డబ్బు జమ కట్టబడి వున్నదట.

మందుతల్లి మహిమ!

బీహారు ఇందిర పసాయి అనే వూరులోని వో కంపెనీలో కార్మికులూ, యాజమాన్యంలూ జరుగుతూన్న లడాయి అ కంపెనీ భద్రతనిచ్చి రాత్రి డ్యూటీ కాపలా కాస్తున్న వో పోలీసు కానిస్టేబులుకు బిస్కెట్లు, కాల్చిన సారా కొట్టుతేసి లాక్కొన్నారు జేబులో బెల్తిగా డబ్బు లేనందువల్ల చేతిలోని రైఫిల్ తాకట్టు పెట్టి పూటుగా సారాత్రాగి డ్యూటీకి వెళ్లి కూర్చున్నాడట.

మధుపానులకో శుభవార్త!

బొంబాయిలో ఫాక్‌లాండ్ రోడ్‌లో వో బీరు బార్లున్నాయట. దీనిలో పబ్బర్లు (ఆర్ జేర్‌ఆర్ వెంటర్. వెయిట్రెస్) గా ఆడవారు న్నారట. వీరంతా పదిహేన్నుంచి ఇరవై యేళ్ళవయస్సు వారేట. చిరు నవ్వులా, బీరూ తీసు అందిస్తూంటారట. ఈ బీరు బారు దినదినాభివృద్ధి గాంచుతూ మూడు కాయలూ, పండ్లుగా వున్నదట. వుండదూ మరి!

దయ్యాల్ని భూతాల్ని వదిలించే దర్గా!

బొంబాయిలో వ్యాపారం నిమిత్తంగా వో దర్గా వున్నదట. ఆ దర్గాలోని పెద్ద హాలులో ఆడ, మగా చిన్నా పెద్దలు రాత్రి ఏడు గంటలకు హాజరవుతారట. ఏడు దాటాక పఠిరా వాద్య ఘోష ఆరంభమవుతుందట. ఆ వాద్యాల కనుగుణంగా లూ పోగైన జనం చిన్నగా ఆట ప్రారంభించి రాత్రంతా ఆ ఆట సాగి, పునాచులలా వూగుతూజూడా బట్టు పీక్కొంటూ, శరీరంలో ఏ భాగమంటూ వూడి పడిపోతు దేహాన్నుంచి గంతులు వేస్తూ ఆడతారట. ఆ ఆట తారా స్థాయికి చేరేక కొందరు చావు కేకలు పెట్టారట. కొందరు గోడలకేసి తలు తలు బాదుకుని రక్తాలు కారాక కుప్పలుగా కూలిపోతారట. ఇలా వో గంట సేపైనా బరిగాక నెమ్మదిగా ఎలా సాగిందో అలాగే లూ ఆడడం లగ్గుతాయట. దీనిని దయ్యాల నాట్యమని, దయ్యం పట్టిన వారు లూ దర్గాకు వస్తే అక్కడ చేరిన వాద్యాలతో వారి వారి దయ్యాలు వారి పంచి తొలగగొట్టబడుతుందని, అలా కొన్నాళ్లు వస్తే దయ్యాలు అట్టి వారి పండి శాశ్వతంగా పోతాయనీ గత 2 దశ్కాలనుంచీ ప్రజలకు అమిత భయ్యకరుడు. ఈ దర్గాలో ఆ టయుములో లుసకోస్తే రాలవంతగా జబుటు.

ఇలాంటి గీతలెందరో—వారి తలరాతలు మారేదెన్నడో!

నాగర్‌కోవిలుకు చెందిన 23 ఏళ్ళ గీత అనే ఆమె తన భర్త రాజేంద్రన్ లోజా తాగి వచ్చి తనను చాలా బాధే పెట్టాడని తన పక్కింటి వారికి చెప్పుకుని బాధపడుతూ వోదార్చుకునేటప్పుడు చెప్పుకుని ఏవి ఏవి నెంటే ఏవి నెంటే గరుకుగా వెనుకటి ఎత్తిపొడుపు మాటలు చెప్పి ఒకటు వోదార్చి చెప్పి వో ఎత్తిపొడిచి పుష్పు సేరం వెళ్లి లూ ఎక్కువ వారంటికి వెళ్తే వాళ్ళ విన్న తప్పుగా పని మానిపి. పండుగపిలిగా పెట్టుకుని పిల్లని జీవిస్తారని చెప్పేసి ఏ వర్గీకరణ దబ్బు లుంచ్చాడట. తన జీవితాన్ని పక్కదారిపట్టించి కష్టపెట్టిన తండ్రి కూడా చూసి ఎక్కడ ఆమెకి ఎమ్మకోరించి ఆ వూళ్లు వెళ్లి ఆ ఎత్తుకు పెళితే, రాజ్యా అని సాదరంగా లోపలకు తీసుకు వెళ్ళిపోటా లుంటాయిట. అలక మూస్తే అది వో వ్యధివల గుసుగుట. లవలాంటి మంచి సేలికమంది లుమ్మాయిలను చూసిన ఆ గీత తన గీతహింతే.ని కొన్నాళ్ళుకు లూ పోయిందట. మొన్న పదోతేదీ పోలీసు వెలుకళ్ళుటలో లూ వ్యధివాయుగుహం కథ తేలిందట.

రలియుగ బకాసురుడు!

ఆఫ్రికాకు చెందిన పులులే చోట నివసించే వో రైతు కుటుంబంలో పుట్టిన వో కుర్రాడు చేతి తిండికి ఆ రైతు అల్పర్య పోయి, అవక తట్టుకోలేక కటకటలాడి ఇవ పిల్లాడికి పరిహారేళ్ల వచ్చేవరికి అలని ఆ తండ్రి యింట్లోంచి వెళ్లగొట్టేశాడట. ఆ కుర్రాడు పేరు బాబాడయూరాటట. ఇతను ఏది కిలో బియ్యం పండి అక్కడ పెట్టే, అన్నంలో వో గొర్రె పొయిదు సాంతం పంచుకు తినేసి పరింత అన్నం పేపు పులుసాయ్ అంటాడట. వో పిల్లను వొండితే మొత్తం రెండు లోజులో ఒక్కడే తినేస్తాడట. తండ్రి వెళ్లగొట్టాక లోకం మీద పడ్డ లూ బకాసురేంద్రుణ్ణి చూసి అయిన వారు జడుసుకుని తప్పించుకు పోతున్నారట. మనమీద వాళ్ళాడేమోనన్న భయంతో! వుండదూ మరి!

మహాదేవి వర్మ

(7వ పేజీ తరువాయి)

శ్రీమతి మహాదేవి గణన కెక్కింది. ఆమె కవితలలో ఆశనిరాశలు, సంయోగ వియోగాలు, ప్రకృతి స్పష్టంగా దర్శనమిస్తాయి. ప్రవంచాన్ని మానవ జీవితాన్ని ఆమె కరుణారస ప్లావితంగా దర్శించింది. ఆమె కవ్వనలలో, మధుర, సుసత వేదన, కరుణల అమృత సమ్మేళనం మనకు గోచరిస్తుంది. ఆమె వేదనే ఆమె కావ్యం—ఆమె కావ్యమే ఆమె వేదన—

"నేను వేదనాపరిత మేఘాన్ని
స్పందనలో చిరవేదన నిండి,
ప్రాణనలలో గ్రీష్మ తప్తలోకం
పులకించింది
కనులలో మెరుపుల విరహజ్వాలలు
కనుమెట్టల్లో గిలగిల పారే
అశ్రుధురులు"

మహాదేవి కవనలలో అద్వైతవాదం, బౌద్ధ దర్శనాల ప్రభావం ప్రస్ఫుటంగా గోచరిస్తుంది—

నువ్వు నిదురపో
నేను జోల పాడుతాను!
ఎన్నో యుగాల నుంచి
నీకు జోలపాడుతూ
నేను నిదురనే మరచాను
రెప్పల్లో నీ కోసం
స్వప్నాల శయ్య పరచాను!

అద్వైతవాదం చేత ప్రభావితురాలయినా తనలోని వేదన అసహనీయమైనపుడు ఆమె ప్రశ్నిస్తుంది—

అమ్మా!
నే నేం చూడను?
వికసించే మొగ్గనా!
దప్పికతో ఎండిన పెదవులా!
కేవలం కవయిత్రిగానేకాక ఆమె గద్య రచయిత్రిగా సైతం హిందీ పాఠకులకు సుపరిచితురాలే కవయిత్రిగా భావనా లోకాలలో విహరించిన మహాదేవి గద్య రచయితగా యదార్థ జీవితంపై సంచరించింది.

—డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

వ్యాపారయుతంగా మారక తప్పదు

(7వ పేజీ తరువాయి)

గలిగితే అనేక సమస్యలు తీరుతాయి. విద్య యొసగును విసయ మేకాదు సంస్కారంకూడ స్త్రీలకు విద్యతో అనుబంధంగా వృత్తి విద్యలను కూడ అలవరచాలి. ఉన్నత విద్యలను అభ్యసించిన స్త్రీలు పెద్ద పెద్ద ఉద్యోగులుగాను చిన్న చదువులు చదువుకొని సంపాదించాలనే అభిలాష ఉన్నవారు ఏదో ఒక రకమైన వృత్తి విద్యద్వారా అనేక విధాల ధనసముపార్జన చేయవచ్చును టైలరింగు, అద్దకపు పనులు, కిపర్లు తయారీ మొ॥ అనేకరకాలైన పనులు గడపడాటకుండా ఇంట్లోనేఉండి చేసుకొనవచ్చును. ఇది మధ్యతరగతి కుటుంబీకులకు తప్పక భర్తల ఆర్జనకు చేదోడుగాఉండి సమయ జీవితం గడపటానికి ఉపకరిస్తుంది. ఈ పరిస్థితి కల్పించగలిగితే ఆడపడుచుకు తండ్రి ఆస్తిలో హక్కు అనవసరము. ఈ హక్కుకారణమైన ఈ హక్కును ఎవరూ కాంక్షించరుకూడా.

ఇక ధర్మశాస్త్ర పరంగా చూస్తే జన్మతః స్త్రీ పురుషులు ఉభయులు సమానులైనప్పటికి స్త్రీని తనయింట ఉండుకోవటానికి వీలులేదు. అందుకే స్త్రీని మరొక అయ్యకు (లక్ష్మీనారాయణ స్వరూపుడగు భర్తకు) కన్యాదానం చేస్తారు. దానం చేసిన తరువాత ఆమెను (పూర్వం మనదైనప్పటికి) అత్తారింటికి పంపుతారు. కొంతమంది వారి వారి శక్త్యానుసారం ఆడపిల్లకు పసుపు కుంకుమలక్రింద స్థిరాస్తులను కూడా ఇచ్చేవారు. అవి వంశాను గతంగా ఆడపిల్లలకే సంక్రమించేవి. అయినప్పటికి ఆమె అత్తింటి కెళ్లినా పుట్టింటిలోని ఏ బాధ్యతలు అప్పగించలేదు. కాని పురుషునికి అలాకాదు. తలిదండ్రులు ఆస్తియిచ్చినను, యివ్వకున్ననూ వారి కుటుంబపోషణ, మరదానంతరము వారికి జరుపవలసిన క్రతువు జరుపవలసిందే. ఆడపిల్లను దానంచేశాం గదాఅని పట్టించుకోరేమో నని, ఆమె గురించి ప్రేమతోకూడిన బాధ్యతలు కొన్ని పుట్టింటివారికి నిర్ణయించారు. ఆడపిల్ల ఇంట్లో ఏవిధమైన శుభాశుభ కార్యాలు జరిగినా ఒట్టి చేతులతో పోకుండా శక్త్యానుసారం కట్నాల రూపంలో తీసుకొనివెళ్ళాలి. ఈ బంధం వేసమాలదాకా కొనసాగుతుంది ఈరకంగా బయటికి కనుపించని ప్రేమ, వాత్సల్యాలు ఈ కార్యక్రమాలవెనుకదాగియున్నవి. ఇవి అన్నియు అర్థదాయకమైనవే అని గుర్తించాలి.

ఈ ఆస్తిహక్కు వెనుక ఇన్ని ఆర్థికపరమైన విషయాలు దాగియున్నవి. రక్తసంబంధంతోఏర్పడిన అనురాగాలు కేవలం వ్యాపారయుతంగా మారకతప్పదు. ఎక్కువ ఉద్యోగస్తులోనున్న సామాన్యకుటుంబాలలో చిన్న చిన్న అస్తులు పంచటం దాలాకష్టం. ఇంకా అవివాహితులైన ఆడపిల్లల సంగతి ఆస్తివెనుకనున్న అప్పులలోను నిమిత్తం లేకుండా ఆస్తిని పంచడం కూడా అసాధ్యం. ఈ కారణాలన్నింటి దృష్ట్యాచూస్తే స్త్రీకి ఆస్తిహక్కు అనునది అభ్యుదయకరమైన నినాదంగా కొనసాగగలదుగాని ఆచరణయుతం కానేరదు. ఈ చట్టం రూపందాల్చితే హిందూ ఆడపడుచులు ఎక్కువమంది అటు కన్నవారికి—ఇటు కట్టుకున్న వారికి కాకుండా మధ్య సంగతితప్పదు.

వారఫలం

7-8-83 ఆదివారం మొ॥ 13-8-83 శనివారం వరకు

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా)

అనిశ్చితంగా అంతస్థులోనూ మనుగడిస్తుంటారు. ఉద్యోగం కొంతవరకు తృప్తినిచ్చే విధంగా వుంటుంది. ఇలా దబ్బు చేరక పరేశాన్! 11, 12 తారీఖులు అల్పిస్తే చేతికందేమొత్తాలున్నాయి. ఆరోగ్యంలో ఏలాంటి లోపం రాదు.

వృషభం

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా)

అధికారులతో మనుగడ సాగించటానికి వ్యాపార విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆకస్మిక వాటాలను దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేయకండి. భూమి, వస్తు వృద్ధి పెంచుకోవడానికి ప్రయత్నాలు కూడా చేస్తారు. 11, 12 తారీఖులు మీరు చేయు శుభ ప్రయత్నాలు సత్ఫలదాయకాలు. ఆదాయంలో కూడా అభివృద్ధి కనిపిస్తుంది.

మిథునం

(మృగ 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా)

వస్తువాహనాలు సమకూర్చుకోవటం, విలువ గల నగలు కొనుగోలు చేయటం, మేధావులను కలిసికోవటం, క్రయవిక్రయాలలో లాభం గడించటం వార లక్ష్యం. చాలమందికి రాజకీయంగా సర్వాసమకూలతచేకూరగలదు. 9, 10 తా. లందు మీ కార్యక్రమంలో అభివృద్ధి కనిపిస్తుంది.

కర్కాటకం

(పునర్వసు, పుష్యమి, ఆశ్లేష)

మీ శ్రద్ధ, వోర్పు, పట్టుదలమూలాన అన్నిరంగాలలో లాభంగడించగలరు. గ్రహించండి, శ్రమించండి. పొయిన వస్తువులు సమకూర్చుకోగలుగుతారు. చాలమంది గృహనిర్మాణ కార్యక్రమంలో ఒక మెట్టు పైకి ఎక్కగలరు. 8, 9 తా. లందు ధనాదాయమున్నది.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పా)

ఆదాయం గల వారం. ప్రతిభ రక్షించగలవారంతా దూరప్రాంతాల నుండి మిత్రులు గాని, బంధువులు గాని లుంటికి రాగలరు. గమనలందు పనిచేసే వారికీ, కార్మిక వర్గానికి మేలు సమకూరుతుంది. కొందరకు అప్రయత్న ధనలబ్ధి గలదు. వ్యాపార విషయంలో 10, 11 తా. లందు లాభిస్తుంది.

కన్య

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా)

విదేశాలకు ప్రయాణించే అవకాశం కొందరకుఉన్నది. వ్యాపారనిమిత్తం చిన్నప్రయాణాలు కొందరి విషయంలో చెప్పవచ్చు. పెద్దవారి వలన గాని, అధికారుల వలన గాని జరుగవలసిన పనులు సుకరంగా నెరవేరుతుంది. 12 తా.న శ్రమిస్తే మేలున్నది.

తుల

(చిత్త 3, 4 పా, స్వాతి, విశాఖ 1, 2, 3 పా)

అనుకూలమైన వస్తువు సేకరిస్తారు. ఆదాయాన్ని మించి ఖర్చులు గురి కావలసి వస్తుంది. రాజకీయంగా అధికారులకు సన్నిహితులుగా వుంటారు. ఆర్థిక నలవు. గమనించి మెలగటం శ్రేయస్కరం. రితా॥ ధనాదాయమున్నది.

వృశ్చికం

(విశాఖ 4 పా. అనూరాధ, జ్యేష్ఠ)

దూరప్రాంతాల నుండి మిత్రులుగాని బంధువులుగాని లుంటికి రావచ్చు. వ్యాపారం అభివృద్ధిచేసికొనుటకు మార్గాలుకూడా ఏర్పడుతాయి. రాజకీయవాదులు మిక్కిలి జాగ్రత్తగా ఉండటం మంచిది. సంతానం కొరకు చేసే ఉద్యోగ ప్రయత్నాలు ఫలవంతమవుతాయి. 8, 9 తారీఖులు యత్నకార్యసిద్ధి.

ధనుస్సు

(మూల, పూ.షాడ, ఉషాడ 1 పా)

చాలకాలంగా నెరవేరని ఒకానొక విషయం ఈవారం మీకు అనుకూలంగా, లాభదాయకంగా పరిణమిస్తాయి కానలదు. ఉన్నత విద్యాయోగ్యతకు అనుకూల వారం. ప్రయత్నలోపం చేయకండి. సభా గౌరవం పెరుగుతే అవకాశమున్నది. 9, 10 తారీఖులు శుభ కార్యక్రమాలవలుండగలవు.

మకరం

(ఉ.షాడ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

నూతన వ్యాపార నిమిత్తం చాలమంది దూరప్రయాణాలు చేయుటకు అవకాశమున్నది. వస్తువాహనాలు సమకూర్చుకోవటానికి అవకాశము గలవారం. ఉత్తరాల మూలాన కొన్ననూతన విషయాలు గ్రహింపగలరు. 10 తా.న యత్నకార్యం సఫలం.

కుంభం

(ధనిష్ఠ 3, 4 పా, శతభిష, పూ.భాద్ర 1, 2, 3 పా)

పల్లని వస్తు విక్రేతలకు గాని, నూనె వస్తువులు సరఫరా చేసేవారికి గాని, గమనలందు పనిచేసే వారికిగాని, 'ఫ్యాక్టరీ కార్యకలాపములందు నిమగ్నులయ్యే వారికిగాని యోగదాయకమైన వారం. 9, 10 తా. లందు మీకు కార్యానుకూలతగలదని గ్రహించండి.

మీనం

(పూ.భాద్ర, ఉ. భాద్ర, రేవతి)

పేరుప్రతిష్ఠలు అతిశయించేలాగుఅవకాశాలు చిక్కుతాయి. ధనసంతులస్థితి సమకూరుతుంది. పగలు కొనుగోలు గాని, వాహనం కొనుగోలు చేయటం గాని కొందరి విషయంలో చెప్పదగినవలంశాలు. ముఖ్యులను కలిసికొనే అవకాశం గలవారం. 12వ తారీఖున మీ ప్రయత్నాలు కొనసాగుతాయి. గ్రహించి మెలగండి.

విద్వాన్ కోటనత్యరంగయ్యశాస్త్రి

చాయ్ గరమ్! గరమ్ చాయ్! వేడి తేనీరు... వేడివేడి తేనీరు!



'టీ' జన్మస్థానం చైనా యైనదుం వలన జపనీస్ సంస్కృతం, అరబిక్, పెర్షియన్, హెబ్రూ, గ్రీకు, లాటిన్ భాషలలో 'టీ'కి పర్యాయ పదాలు పేర్కొనబడలేదు.

నేడు ప్రపంచంలో "తేయాకు"ను అత్యధికంగా ఉత్పత్తిచేసే దేశాలలో భారతదేశ మొకటి. మన దేశంలో ముఖ్యంగా తేయాకు పండే ప్రదేశము ఈశాన్య సరిహద్దు ప్రాంతము. దక్షిణాదిన కేరళ, తమిళనాడులోని "నీలగిరి". తేయాకులో ముఖ్యంగా మూడు రకాలు కలవు. 1) బ్లాక్ (2) గ్రీన్, (3) ఓలాంగ్. 'బ్లాక్' రకానికి చెందిన 'తేయాకు' జగత్ప్రసిద్ధిగాంచినది.

"చా-పు" అన్న 'తేయాకు' విశిష్టతను తెలిపే గ్రంథం 10-13 శతాబ్దుల మధ్య కాలంలో ప్రచురించబడింది. ఆ గ్రంథం ప్రకారం "పేన్‌టి" [589-6.05 ఎ.డి] అనే రాజు తలనొప్పికి ఒక బౌద్ధ మతాచార్యుడు నేనే 'టీ త్రాగడం' పై ద్యంగా నిర్ణయించబడింది.

పూర్వకాలంలో రాజులు, సాహితీవేత్తలు విద్యావేత్తలు కవులు, గాయకులు, మనస్తత్వ శాస్త్రజ్ఞులకు మాత్రమే పరిమితమైన 'టీ' నేడు శ్రామిక మానవునికి కూడా ప్రియమైన పానీయమైనది.

'తేయాకు' ప్రాచీనతను గూర్చి శ్రీ పి యు సి. చౌదరిగారు తెలిపిన గాథ యిలా వుంది

జపాన్ దేశంలో విశేష ఆదరణ పొందిన ఓ జాన పద కథ ప్రకారం "క్రీ పూ. 500 లో భారత దేశపు బౌద్ధమతాచార్యుడు "దారుమా" చైనాను సందర్శించినప్పుడు 'టీ' కనుగొనబడి, బుద్ధుని అజ్ఞల మేరకు ప్రపంచమంతటా విస్తరింప జేశారు.

"దారుమా" చైనా రాజధానియైన "పెకింగ్" పట్టణం చేరిన పిదప నిద్రాహారాలు మాని ధ్యాన నిమగ్నుడై యుండగా, అతని ప్రమేయ మేటు లేకుండానే అలసిపోయి వున్న కనురెప్పలు వాటంతటా అవే మూసుకుపోయాయి. అంతట "దారుమా" మేల్కొని కోపంతో తన కనురెప్పలను పీకి పారవేశాడు. కనురెప్పలు పారవేసిన చోట అకు పచ్చని పొద పెరిగింది. "దారుమా" ఆ మొక్క ఆకులను తెంపి వాటి రసాన్ని కాచి ఆ ద్రవాన్ని సేవించాడు. అటుతర్వాత "దారుమా" తన ధ్యానాన్ని యేలాంటి ఆటంకం లేకుండా కొనసాగించాడని 'తేయాకు' మొక్క అవిర్భావం క్రీస్తు శకం 4వ శతాబ్ది కాలంలో చైనాలో జరిగిందని పై గాథలో పేర్కొనబడింది.

'టీ' క్రీ శ. 7వ శతాబ్ది 8వ శతాబ్ది కాలంలో చైనా, జపాన్ దేశాలలో చాల ప్రాచుర్యము పొందినప్పటికి దాని పూర్వ చరిత్రకు గుర్తింపు 'జపాన్' దేశంలో కలిగింది.

1599 సం॥ లో 'ఐరోపా' దేశ రచయిత 'రాయ్‌సియో' ద్వారా వ్యాప్తి పొందింది. ఆ తరువాత అర్ధ శతాబ్ది అనంతరం 'డచ్' దేశస్థులు తేయాకును దిగుమతి చేసుకోవడం ప్రారంభించారు. ఆ సమయంలో 'టీ' సామాన్య మానవునికి అందుబాటులో వుండేదికాదు. 2 lb 202 అనే రకం 'తేయాకు'ను 'ఈస్టిండియా కంపెనీ గవర్నరు, కింగ్ ఛార్లెస్ II'కు బహుమతిగా ఇవ్వడం జరిగింది అప్పట్లో దాని విలువ 85 షిల్లింగులు.

ప్రొఫెసర్ నార్త్‌కోట్ పార్కిన్‌సన్ 1784-1789 సం॥ల మధ్య కాలంలో 'టీ' రాజదర్బారుల నుండి సామాన్య మానవులకు అందుబాటులోకి వచ్చిందని తెలిపారు.

చైనా దేశము నుండి 'తేయాకు' విత్తనములను 1774 సం॥ లో ఇండియాకు తీసుకురాబడిన 19 వ శతాబ్ది వరకు మనకు 'తేయాకు'ను పండించు పద్ధతిని తెలియలేదు. కాని 1816 సం॥ లో కిల్మన్ లెటర్ తాను 'సింగ్‌పూ' అను అస్సాం కొండజాతికి చెందినవారు 'టీ' పండించుకుని త్రాగడం చూశానని దానికంత ప్రాధాన్యత ఇవ్వలేదని మేజర్ రాబర్ట్ బ్రూస్ 1823 సం॥లో ఈ విషయాన్ని వెల్లడిచేసి తేయాకు ఎక్కువగా ఎగువ అస్సాంలోని ఎటవాలు కొండ ప్రాంతాలలో పండుచున్నదని కనుగొన్నాడు. భారతదేశంలో కూడా 'తేయాకు' పెరుగుదలకు అవకాశములున్నా 'తేయాకు' వ్యాపార పరిధిలో ఏకచ్ఛత్రాధిపత్యముగా నున్న 'చైనా'తో పోటీకి పోవడం ఇష్టంలేక 'ఈస్టిండియా కంపెనీ' ఆ ఉద్దేశ్యము మానుకుంది.

కొంతకాలం పిదప 'ఈస్టిండియా కంపెనీ' తన ఉద్దేశ్యాన్ని మార్చుకుని 'తేయాకు' విత్తనాలను చైనా నుంచి దిగుమతి చేసుకోవడం ప్రారంభించింది.

చైనా రకపు తేయాకు విత్తనాలను మొదట ఉత్తర ఈశాన్య ఇండియాలో, డార్జిలింగులోని కొండ చరియల్లో వేసి పెంచడం ప్రారంభించారు. ఈసంబంధం మన దేశ శీతోష్ణస్థితి సరిపోయినందున భారీయెత్తున పెంచడం ప్రారంభించారు. చైనా నుంచి తెచ్చి నాటిన డార్జిలింగ్‌లోని 'తేయాకు' పొదలు పంద సం॥లు గడుస్తున్నా ఉత్తమమైన దిగుబడిని ఇచ్చేవి. ప్రజలు దీనిని వాణిజ్య పంటగా గుర్తించి పండించడం ప్రారంభించారు.

కాలక్రమేణా 'ఈస్టిండియా కంపెనీ' తేయాకు ఉత్పత్తిలో ఏకచ్ఛత్రాధిపత్యం వహించి 1839 లో 'అస్సాం టీ కంపెనీ' ప్రారంభం కావడంతో 'ఈస్టిండియాకంపెనీ'తనఅధీనంలోని తేయాకు తోట లన్నింటిని 'అస్సాం టీ కంపెనీ'కి స్వాధీనం చేసింది. 1840 సం॥లో మన దేశంలో మొట్టమొదటి సారిగా ప్రజలకు 'తేయాకు'ను విక్రయం చేయడం జరిగింది.

దక్షిణ భారతదేశంలో 'తేయాకు' పరిశ్రమ విస్తరణకు, అభివృద్ధికి అస్సాం నందలి 'విలియమ్‌సన్ కుటుంబం' మరియు 'జేమ్స్ ఫిన్‌లే అండ్ కం.' ముఖ్య కారకులు.

మన దేశము దేశ అవసరాలకు పోను, ప్రపంచంలో 80 ఇతర దేశాల అవసరాలకు తగినంత ఉత్పత్తిచేసి ఎగుమతి చేస్తున్నాము.

మన దేశములోని వివిధ ప్రాంతములలో ఉత్పత్తి అయ్యే 'తేయాకు' వివిధ రకాల ప్రత్యేకమైన గుణాలను సంతరించుకున్నాయి. ప్రపంచములో కెల్ల అత్యంత ఉత్తమ శ్రేణికిచెందిన తేయాకును 'డార్జిలింగ్' లో ఉత్పత్తి చేయడం మన దేశానికి చాల గర్వకారణమైన విషయం.

తేయాకు విత్తనాలను ప్రత్యేకించిన మొక్కల నుండి సంగ్రహించి వాటిని 5-10 సెం. మీల ఎత్తువరకు పెరగనిస్తారు విత్తనాలను సుమారు 2100 మీటర్ల ఎత్తు సంవత్సరమునకు 125 సెం. మీ. వర్షపాతము గల కొండ చరియల్లో నాటుతారు. 9 నెలల నుండి 12 నెలలు వరకు పెరిగిన మొక్కలను విక్రయ బుట్టలలో వుంచడంతో ఎండ, గాలి మరియు వాన నుంచి రక్షణ పొంది రవాణాకు వీలు కల్గుతుంది. నాలుగో సంవత్సరానికల్లా తేయాకు మొక్క 2 మీటర్ల ఎత్తు పెరుగుతుంది. కాని అలాగే పెరగనిచ్చినచో 10 మీటర్ల ఎత్తుపెరిగి చాల స్థలాన్ని ఆక్రమించి, ఎక్కువ ఇబ్బందిని అదనపు వ్యయాన్ని కల్గించును.

8సం॥ల నుండి 8సం॥ల కాలంలో తేయాకు పొదలు బాగా పెరిగి మంచి ఫలితాన్ని అందిస్తుంది.

'బ్లాక్' టీ

ఇది చాల ముఖ్య వాణిజ్యమైన పంట. ఈ రకం తేయాకును ప్రపంచంలో ఇండియా, సిలోన్, ఇండోనేషియా మరియు సౌత్ ఆఫ్రికా దేశాలు ఉత్పత్తి చేస్తున్నవి. బ్లాక్ టీని ముఖ్యముగా నాలుగు పద్ధతుల ద్వారా 1. ఎండబెట్టుట 2. పొడిచేయుట 3. పులియబెట్టుట 4. కాల్చుట తయారుచేస్తారు. దీన్ని 'అర్థోడాక్స్' పద్ధతి అంటారు. ఈ పద్ధతిలో తయారైన 'టీ'ని మామూలుగా రంగు, రుచి, నాణ్యతలను బట్టి తరగతులుగా విభజిస్తారు.

'గ్రీన్' టీ

చైనా మరియు జపాన్ దేశాలకు సంబంధించిన రకం. 'బ్లాకు టీ'కు 'గ్రీన్ టీ' పులియబెట్టుట మాత్రమే తేడా. గ్రీన్ టీని తయారుచేయడంలో 'పులియబెట్టుట' జరుగదు.

[ఇంకా వుంది]

—దంపూరు రామకృష్ణ

వయసు మీద తీర్పు

ఆయుష్షుంటే
అంతిమ శ్వాసవరకు
మంత్రి పదవిలో వారుంటే
ప్రభుత్వం సొమ్ము తింటుంటే
అన్ని పౌకర్యాలు ఉచితంగా
తరతరా అనుభవిస్తుంటే
ఆరోగ్యముంటే
ఉద్యోగంలో జీవితాంతం
మే మొందుకు పుండరాదని
అమెరికా దేశంలో యిటీవల
ఒక కంపెనీ ఉద్యోగులు
కోర్టు కెక్కితే —
మరణ వయస్సు
పదవీ విరమణ వయస్సు
వేరు కదు — ఒక్కటే
పొమ్మన్నారు ఆ జడ్జీగారు !!

—కోట పాల్ దేవరాజు

షష్ఠస్కంధము 210

దక్షప్రజాపతి ! ఇదిగో ఈ కన్యామణి పంచజనుడన్న ప్రజాపతి తనూజ అసిక్ని. ఈ సుందరిని నీవిక పత్నిగా స్వీకరించి గృహస్థ ధర్మాని కుపక్రమించవలసినది. ఈమె కూడా నీవలెనె గృహస్థ ధర్మం యథావిధిగా పరిపాలించగలదు. నీకీ అసిక్నివల్ల అసంఖ్యాకులయిన ప్రజలుద్భవించగలరు.

దక్షప్రజాపతీ ! ఇంత పర్యంతము కేవలము మానసికమయిన సృష్టి మాత్రమే సంఘటిల్లినది. కాని ఇక మీ ఉభయుల అనంతరము మదీయ మాయ వల్ల ప్రజలెల్లరు కేవలము స్త్రీ పురుష సంబంధం వల్లనే ప్రభవించి నా సేవ లాచరించగలరు.

శ్రీ శుక తపోనిధి యథా ప్రకారంగా తనప్రసంగం కొనసాగించాడు.

ప్రపంచానికంతటికి జీవనప్రదాత భగవానుడా శ్రీహరి ఈ ప్రకారంగా ఆదేశించి, స్వప్నంలో సాక్షాత్కరించిన వస్తువు దానితోనే అంతర్హితమయినట్లుగా ఆ దక్షప్రజాపతి సమక్షంలోనే అంతర్హితుడయి స్వకీయ దివ్యధామం చేరుకున్నాడు.

నారద మహర్షికి దక్ష శాపము

శ్రీశుక తపోనిధి యథాప్రకారంగా తన ప్రసంగం కొనసాగించాడు.

పరీక్షిన్మహారాజా ! విష్ణుశక్తి ప్రభావంవల్ల దక్షప్రజాపతి అత్యంత సమర్థుడయి పంచజన ప్రజాపతి తనయ అసిక్నియందు హర్యశ్వులన్న పదివేల మంది తనూజుల నుత్పాదించాడు. వారెల్లరు ఒకే విధమయిన స్వభావంతో ఒకే విధమయిన ధర్మం పరిపాలించారు. తమ జనకుడు దక్షప్రజాపతి సంతానంతో ప్రజాభివృద్ధి కావించవలసినదని ఆదేశించిన పిదప వారందరు ఆ అసతి శిరసావహించి, తపశ్చర్యార్థమయి పడమటి దెసవైపు సాగిపోయారు. ఆ ప్రకారంగా బహుదూరం సాగిపోయిన పిమ్మట వారి కిచ్చట సింధునదీ సాగర సంగమ ప్రదేశంలో నారాయణ సరోవరమన్న పుణ్య క్షేత్రం గోచరించినది. దాని తీరభూమిలో సిద్ధపురుషులతో బాటు మహర్షులనేకులు నివసిస్తున్నారు. వారందరు ఆ విశాలతటాకంలో స్నానంచేసినంత మాత్రంలోనే కర్మల శరీరాంతకరణులయి, సదా ఆ భగవానుని ధ్యానంలో నిమగ్నులయిన ఆ హర్యశ్వులందరు తమ జనకుని ఆజ్ఞ శిరసావహించి మరింతగా కఠోర తపశ్చర్యాచరణల కుపక్రమించారు.

ఆ విధంగా భాగవత మార్గంలో ప్రవేశించినా, ప్రజాభివృద్ధి కోసం ప్రయత్నిస్తున్నవారి ధోరణి గమనించి నారదమహర్షి మిక్కిలి అక్కజపడి, సమీపించి గూఢార్థమియమయిన పద్ధతి అవలంబించి హర్యశ్వులారా ! మీరు ప్రజాపతు లయినంత మాత్రాన ప్రయోజనమేమి ఉన్నది? మీరందరు కేవలము అజ్ఞులే ! పృథివి అంతం కనుగొనని మీరు ఏ తీరులో సృష్టి కుపక్రమించగలరు ?" అని ప్రశ్నించాడు. అంతేకాదు తిరిగి అదే తీరులో ఆ దివ్యర్షి "హర్యశ్వులారా ! ఇదే విధంగా ఒకే ఒక పురుషుడున్న దేశాన్ని కాని, లోపలికి ప్రవేశించిన పిదప తిరిగి వెలుపలికి రావడానికి వీలులేని గుహనుకాని, బహుస్వరూపాలతో విలసిల్లుతున్న స్త్రీనిగాని, వ్యభిచారిణి అయిన స్త్రీకి పెనిమిటి అయిన వానిని గాని, వెనుకకు, ముందుకు ప్రవహిస్తున్న వాహినిని గాని ఇరువది అయిదు పదార్థాలతో నిర్మించిన అత్యద్భుత భవనాన్ని గాని అవలోకించని మీరే తీరులో మీ జనకుని ఆజ్ఞ శిరసావహించి, సృష్టికే విధంగా ఉపక్రమించగలరు ?" అని ప్రశ్నించాడు. ఆ పైన "హర్యశ్వులారా ! ఇదే విధంగా అతి విచిత్ర వృత్తాంతంతో విలసిల్లుతున్న రాయంచను గాని వజ్రాలతో, చురకత్తులతో నిర్మితమయి స్వయంగా తనంతట తానే పరిభ్రమిస్తున్న చక్రాన్ని కాని, కనుగొనని ఏమూరులయిన మీరెల్లరు మీ జనకుని అసతి చక్కగా అవగాహన చేసుకోలేరు ! అంత పర్యంతము ఆ దక్షప్రజాపతిఅజ్ఞ లెస్సగాఅనుసరించలేరు; ఆయన అజ్ఞానుసారంగా ప్రజాభివృద్ధి సముచితంగా నిర్వహించనేరరు" అని హెచ్చరించాడు.

శ్రీ శుకమహర్షి యథాప్రకారంగా తన ప్రసంగం కొనసాగించాడు.

పరీక్షిన్మహీనాథా ! నిగూఢార్థాలతో నిండిన ఆ నారద మహర్షి ప్రసంగం విని స్వతః తీవ్ర బుద్ధివంతులయిన ఆ హర్యశ్వులెల్లరు దాని అంతరార్థ మీవిధంగా అవగాహన చేసుకున్నారు: జీవుడన్న పేరొక అర్థం కలిగిన ఈ లింగ శరీరమే భూమి. ఇది అనాది అయిన ఆత్మ బంధనము. దీని అంత మనగా వినాశనం కనుగొనినంత పర్యంతము ముక్తి కుపయోగించని కర్మజాలంలో చిక్కుకున్నందు వల్ల ప్రయోజనమేమి ఉన్నది ? వాస్తవానికి ఆ పరమేశ్వరుడు ఒక్కడే తనకుతానే ఆధారభూతుడయి జాగ్రత్తు, స్వప్నము, సుషుప్తి అన్న మూడవస్థలకు అతీతుడయి అలరారుతున్నాడు. అట్టి ఆ పరమాత్మమూర్తి సాక్షాత్కారం సంపాదించనంత పర్యంతము, ఆ భగవానుని కర్పించని కర్మల ఆచరణంవల్ల ప్రయోజనమేమి ఉన్నది ?

మానవుడు గుహవంటి పాతాళలోకంలో ప్రవేశించి అచ్చటి నుండి మరలి రావడంలేదు ; ఇదే విధంగా అంతరజ్యోతి స్వరూపుడయిన ఆ పరమాత్మ సాక్షాత్కారం సంపాదించుకుని తిరిగి సంసారాంధకారంలో అడుగుపెట్టడంలేదు ; అట్టి ఆ పరమాత్మ సందర్శన భాగ్యం లభించనప్పుడు, అశాశ్వతాలయి స్వర్గాది ఫలాలందిస్తున్న అయా కర్మల ఆచరణంవల్ల ఫలితమేమి ఉన్నది ? బహుస్వరూపాలతో సంచరిస్తున్న బుద్ధి సత్త్వరజస్తమోగుణ స్వరూపిణి అయిన వ్యభిచారిణి వంటిది. దానికితీరుడుకాక వివేచన విడనాడి, అశాంతి హేతువులయిన కర్మల ఆచరణాల వల్ల ఫలితమేమి ఉన్నది ? ఈ బుద్ధి కేవలము కులట అయిన పత్నివంటిది. దీనితో సంసర్గంవల్ల జీవుని ఐశ్వర్యం వంటి స్వాతంత్ర్యం నశిస్తున్నది. ఈ బుద్ధి సమసరించినందువల్ల అనేకములయిన అనర్థాలేర్పడుతున్నవి. దీని గతులవగాహన చేసుకోక, వట్టి కర్మాచరణాలవల్ల ప్రయోజనమేమి ఉన్నది? అందువల్ల ఏమి సిద్ధిస్తున్నది ? మాయ అన్నదే రెండోవైపు ప్రవహిస్తున్న వాహిని. సృష్టి ప్రళయాలకిదే హేతువు. తవస్యాదు లాచరిస్తున్న వారి నది అహంకారాదులతో మరింతగా తన ప్రవాహంలోని కీడ్చుకుని పోతున్నది. దాని వేగం గమనించలేక అవళులయి విమూఢులయి వారుమాయామయములయినకర్మాచరణలారంభించిన ఎడల ఫలితమేమయినా సంప్రాప్తించగలదా ? ఇరువది పైనయిదు తత్త్వాలే అత్యద్భుతమయిన భవంతి. పురుషుడు దానిని నాశ్రయించి, కార్యకారణాత్మకమయిన జగతికంతటికి అధిష్ఠాన స్వరూపుడవుతున్నాడు. ఇది దక్కగా అవగాహన చేసుకోక, వ్యర్థ కర్మాచరణాలవల్ల ఫలితమేమి ఉన్నది ?

(సశేషం)

అంతర్గత శక్తులు!.....



ఆంధ్రపత్రికపాఠకులప్రశ్నలు జంధ్యాల సమాధానాలు

నిర్వహణ: సుధాకళ్యాణి

పాఠకులు పంపిన ప్రశ్నలలో కొన్నింటికి దిగువ శ్రీ జంధ్యాల సమాధానాలు ప్రచురిస్తున్నాము. వారానికోసారి ఈ సమాధానాలు ప్రచురించ బడుతాయి. ప్రతి ఒక్కరు ఒక్క ప్రశ్న మాత్రమే పంపాలి. ఆంధ్రపత్రిక కూపన్ మాత్రమే వాడాలి. కూపను వారానికొకసారి ప్రచురింపబడుతుంది. సమాధానాలు వరుస క్రమంలో ప్రచురింపబడతాయి. ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు. [సం.]

● జంధ్యాలగారు నవనటుల్ని పరిచయం చేస్తున్నట్టుగానే సంగీత దర్శకుల్ని, గాయకుల్ని, వృత్తి కళాకారుల్ని పరిచయం చేయవచ్చు కదా!

—బి. యస్. వి. పతి—గుంటూరు జిల్లా.

★ జిత్‌మోహన్, ప్రకాశరావ్ అనే గాయకులకి, 'సుందరి' అనే నృత్య కళాకారిణికి నాచిత్రాల్లో అవకాశం ఇచ్చాను.

● సార్! నేను మీవద్ద శిష్యుడిగా జేరాలనుకుంటూన్నా. అవకాశం కల్పిస్తారా?

—జి. యమ్. పాలీ. అనంతపూర్.

★ నేనే ఇంకా శివ్యరికం చేస్తున్నాను పాల్‌గారూ-నాకు శిష్యులా? జోకులేయ్యకండి!

● కోర్టులో అందరూ ప్రమాణం చేసి నిజమే చెపుతామంటారు. అబద్ధం చెప్పేది ఎవరు? అందరూ నిజం చెపితే కేసే లేదు గదా!

—పీలుఖానా శేషగిరిరావు. విశాఖపట్నం.

★ అలా చెప్పనివ్వకుండా చూడ్డానికే గదా ప్లీడర్లున్నది!

● ఈ రోజుల్లో పురుషుని కామాగ్నికి చాలామంది ఆహుతై పోతున్నారు. కాని స్త్రీ కామాగ్నికి పురుషుడు ఆహుతై పోయే రోజులొస్తాయా?

—జి. కె. అరుణ, హిందూపూర్.

★ రావాలని కోరుకుంటున్నారా అరుణగారూ?

● మీ పూర్తిపేరు చెప్పరూ?

—జి. వీరాస్వామి. కాకినాడ.

★ చెప్పను. సారీ.... సర్కార్ ఎక్స్‌ప్రెస్ అంత పొడుగుంటుందది!

● సార్! సినిమాలలో డ్రెస్‌ను అవుట్‌డోర్ లొకేషన్ బట్టి నిర్ణయిస్తారా? సామాన్యంగా పౌరాణికాలకు, జానపద చిత్రాలకు చరిత్రను బట్టి నిర్ణయిస్తారు కదా! మరి సాంఘికాలకు ఎలా నిర్ణయిస్తారు? ఈ విషయంలో హీరో హీరోయిన్ల ప్రమేయం ఉంటుందా?

—పి. వి. శివప్రసాదరావు—అద్దంకి.

★ సాంఘికాలలో సాధ్యమైనంతవరకూలొకేషన్ నిబట్టే నిర్ణయిస్తారు. మల్లెపూల గుట్టలో తెల్ల చీరలో కూర్చుని ఉంటే కలర్ మిక్స్ అయిపోతుంది గనక కాంట్రాస్ట్ కలర్ బట్టలు సెలక్ట్ చేస్తారు. అలా!

● పురుషుడు తన వయస్సు ఎంత ఎక్కువైనను తన కన్నా తక్కువ వయస్సుగల యువతిని పెళ్ళాడతాడు. మరి అదే స్త్రీ కూడా తనకన్నా తక్కువ వయస్సుగల యువకుడ్ని పెళ్ళాడితే?

—మామిడాల కారదా వెంకటేశ్వర్లు—సత్తెనపల్లి.

★ సీత పెళ్ళాడింది కదా

"ఆ పిల్లను పెళ్ళాడుతుందా" చిత్రంలో ఫ్రేమ్

"కోటికొక్కడు"లో మురళీమోహన్, కృష్ణంరాజు

మద్రాస్ సినీ డైరీ

నవతరం పిక్చర్స్

మాదాల రంగారావు "స్వరాజ్యం" ఆగస్టు 8న విడుదలయింది. శ్రీశ్రీ, అధ్యక్షుడిగా. గుండవరపు సుబ్బారావు, ఉజ్జంగిరాయ శర్మ గీతాలకు చక్రవర్తి దాణీలో విడుకలైన గ్రామఫోన్ రికార్డులు రెండు లోజుల్లో పూర్తిగా అమ్ముడైపోయి కాలిడ్డను సృష్టించాయి. మాదాలతోపాటు మురళీమోహన్, శ్యామలగౌరి కె విజయ, చక్రవర్తి వంకాయల, నర్రా, జీవా, నల్లూరి వెంకటేశ్వర్లు, శశిమోహన్, కోక సంజీవరావు, మిలాయి చిట్టబాబు, ఎం. ప్రసాద్, వీరభద్రరావు, తూనుగుంట, నారాయణమూర్తి, పీలపేటి పాల్గొన్నారు. ఛాయ : ఆర్. రామారావు. మాటలు : కాగడాకర్ణ. శిల్పం : మన్నీ. కూర్పు : సుబ్బారావు.

శ్రీరంగసాయి పిక్చర్స్

ఆకినేని ప్రసాద్ ప్రొడ్యూస్ చేస్తూ దర్శకత్వంలో శేషయ్య నిర్మించే చిత్రం షూటింగ్ జూలై 20న ప్రారంభమైంది. ఒకే షెడ్యూల్లో ఆగస్టు 10కి పూర్తవుతుంది. చంద్రమోహన్, రంగనాథ్, సుధాకర్, గొల్లపూడి మారుతీరావు, రాంజీ, అల్లు రామలింగయ్య, పూర్ణిమ, తులసి, అన్నపూర్ణ పాత్రధారులు. మాటలు : మోదుకూరి జాన్సన్. సంగీతం : కె. వి. మహాదేవన్. ఛాయ : యోగానంద్. కూర్పు : నాగేశ్వరరావు. సహ దర్శకత్వం : గూనా నాగేంద్రప్రసాద్. నిర్మాణత తాండవ కృష్ణ.

హేరంబ చిత్రం

లోగడ "బంగారు తల్లి, మాంగల్యానికి మరోముడి పులిబిడ్డ" చిత్రాలు నిర్మించిన నాదు శేషగిరిరావు కొత్త చిత్రానికి సన్నాహాలు చేస్తున్నారు. కృష్ణంరాజు నరనస రాధ నాయిక. రచన : సత్యానంద్. సంగీతం : చక్రవర్తి. ఛాయ : పి. లక్ష్మణ్. కూర్పు : డి. వెంకటరత్నం. దర్శకత్వం : కోడి రామకృష్ణ. సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 7 వరకు లొకేషన్ షెడ్యూల్ జరుగుతుంది. డిసెంబర్ కు షూటింగ్ పూర్తవుతుంది.

ఎస్. వి. ఎస్ క్రియేషన్స్

"డార్లింగ్ .... డార్లింగ్ ...." చిత్రంలో హీరోగా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన భాగ్యరాజా కథ స్క్రీన్ప్లే సమకూర్చి ప్రధాన పాత్ర నిర్వహించే మరో చిత్రం "బామా రుక్మిణి". దీంట్లో అతని ఇద్దరు భార్యలుగా రాధిక, ప్రవీణ నటించారు. నాగేష్, పండరీబాయి తక్కిన నటవర్గం. మాటలు : వసంతకుమార్. గీతాలు : వీటూరి. సంగీతం : ఎం. ఎస్. విశ్వనాథం. కూర్పు : రవి. దర్శకత్వం ఆర్. భాస్కర్. నిర్మాత సుదేవ వెంకటేశ్వరరావు.

ఉషోదయా క్రియేషన్స్

"పెళ్ళి గులాబీలు" అనే చిత్రాన్ని రేలంగి నరసింహారావు దర్శకత్వంలో అరి తులసీ బ్యానర్ నిర్మిస్తున్నారు. జూలై చివర పాటల రికార్డింగ్‌తో ప్రారంభోత్సవం జరిగింది. రాజేష్, రాధిక, రాజాబాబుతో పాటు ఓ కొత్త కాంబినేషన్లో మాటలు : భానుల. పాటలు : శ్రీశ్రీ. గోపి. సంగీతం. శంకర్ గణేష్. ఛాయ : ఎం. వి. రఘు. శిల్పం : శ్రీనివాసరాజు. కూర్పు : రవీంద్రబాబు. నిర్వాణత : ఆర్. ఎస్. రామరాజు. నిర్వహణ : రవి కుమార్ రెడ్డి. ఆగస్టు 19 నుంచి రాజమండ్రి, విశాఖపట్నం, అరకులోయ, మాచ్‌ఖండ్ ప్రాంతాలలో సెప్టెంబర్ 19కి ఒకే షెడ్యూల్లో షూటింగ్ పూర్తవుతుంది.

తారక ప్రభు ఫిల్మ్స్

దాసరి నారాయణరావు రచన, దర్శకత్వంలో దాసరి పద్మకుమార్పించే "తిరుగు బాటు" చిత్రం షూటింగ్ ఆగస్టు 15న మొదలవుతుంది. మోహన్ బాబు, జయసుధ, దాసరి ప్రభృతులు పాల్గొంటారు.

ముద్దుకృష్ణా మూవీస్

జయకృష్ణ అధ్యక్షతలో తయారయ్యే "వీరభద్రుడు" చిత్రంలో మురళీమోహన్, రాధిక, మహాసిని, ఒక విలక్షణమైన పాత్రలో మాదాల రంగారావు నటిస్తారు. గీతాలు : వేటూరి. సంగీతం : ఇళయరాజా.

"రాజకుమార్"లో జయసుధ

రచయిత రాజశ్రీ. సంగీతం : శంకర్ గణేష్. కూర్పు : నాగేశ్వరరావు. ఈ చిత్రంలో స్మిత నృత్యాలు విశేషాకర్షణ. ఛాయ, దర్శకత్వం : కర్ణన్.

అభినయ మూవీస్

సత్యనారాయణ, నూతన్‌ప్రసాద్, నాగేష్, రంగనాథ్, రమణమూర్తి, జీవా, చిట్టిబాబు, మత్తి వీరభద్రరావు, పి. జె. శర్మ, ఆనందమోహన్, హరిబాబు, తులసి, పుష్పలత, రాగిణి, కూర్పు : రవీంద్రబాబు. నిర్వాణత : ఆర్. ఎస్. రామరాజు, నిర్వహణ : రవి కుమార్ రెడ్డి. ఆగస్టు 19 నుంచి రాజమండ్రి, విశాఖపట్నం, అరకులోయ, మాచ్‌ఖండ్ ప్రాంతాలలో సెప్టెంబర్ 19కి ఒకే షెడ్యూల్లో షూటింగ్ పూర్తవుతుంది.

"బోళాశంకరుడు"లో సుజాత, దాసరి

ఛాయ : కోటేశ్వరరావు. శిల్పం : భాస్కరరాజు. ఆగస్టులో షూటింగ్ ప్రారంభమవుతుంది. దర్శకత్వం : పిడిగెట్టి రవి. నిర్మాత, సంకలనకర్త, పి. హెచ్. సుబ్బారావు.

జి సి ఆర్ట్స్

మాధవి, సుమన్, నాయికా నాయకులుగా గుండు సర్వదారాయణ నిర్వహణలో పి. హెచ. శశికుమార్ నిర్మించే 'చట్టానికి సవాల్' చిత్రానికి అత్తిలి లక్ష్మి, అన్నపూర్ణ నటించే "లాలిరాజా" చిత్రాన్ని ఎస్. రవీంద్ర రెడ్డి దర్శకత్వంలో కె. అప్పిరెడ్డి, జి. తిరుపతిరావు నిర్మిస్తున్నారు. మాటలు ఆత్రేయ. గీతాలు వేటూరి. సంగీతం : చక్రవర్తి. ఛాయ కె. ఎస్. ప్రసాద్. కూర్పు గౌతమ్ రాజు. సమర్పణ : ఏబూరి దుర్గాప్రసాద్.

జి. వి. జి.

"త్రిలోచనలు"లో లక్ష్మీనేని, శ్రీదేవి

మన సినిమా విశేషాలు

సింహపురి సింహం

"ప్రజాసేవ నా అరో ప్రాణం. ప్రజా సంక్షేమమే నా లక్ష్యం" అంటూ ఆ పూరంతటినీ నమ్మించి పెద్ద మనిషిగా సీతారామస్వామి చలామణి అవుతుంటాడు. ఆయనగారిని పూవర కొట్టడానికి ఓ దోలు మరొకడేమో అయన వుంపుడుగత్తె. అసుంగు సోదరుడు. బాపకి న్యాయ సలహాదారు. మల్ కమల్ అవూరికి మాస్టారు. "జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయసీ" అని ప్రబోధించిన మాస్టారు. మీకందరకు దేవుడు సీతారామస్వామి, అతని మాట వేదం, అతని మార్గమే పూలబాట అని పిల్లలకు నేర్పిన సంస్కారి. ఆ వూళ్ళో ఏ వ్యూహం జరిగినా అందులో యీ దుష్టత్రయం పాత్ర వుండకమానదు. వారి ఆగడాలు తెలిసినా ఆ వూరి ప్రజలు ఏమీ చేయలేక మౌనక్రోశం ఎదురు చూస్తూంటారు, జానిసత్వం కలకాలం సాగదు. స్వాతంత్ర్యం రాక మానదు. ఆ దుష్టత్రయం అట కట్టించడానికి అరుణ భానుడొకడు ఉదయించాడు. ఉదయించి ఏమిచేశాడో విజయ ఛాయి ఫిలింస్ 'సింహపురిసింహం' చిత్రంచూచి తెలుసుకోవాలి. చిరంజీవి ద్విపాత్రాభినయం చేస్తున్న యీ చిత్రానికి కథ చిత్రానువాదం-దర్శకత్వం కోడి రామకృష్ణ. సమర్పణ-ఎస్. నారాయణ సెట్టి. నిర్మాతలు - మహేష్ గోపేంద్ర. నిర్వహణ-వి. మోహనరావు

అనొచ్చు....తప్పేమీ లేదు

"వెన్నెలలో వెలుగంతే వంకాయకూరం" తండ్రికి కొడుకంతే వంకాయకూరం. కానీ తండ్రిలేకపోవడం వల్ల తాతకు మనవడు వంకాయకూర మయినాడు. తాతా-మనవలకంటే 'వెన్నెల వెలుగులు' శ్రీమంతుల కుటుంబం అది. ఇంటి యజమాని పరమేశ్వరం, ముద్దుల మనవడు రాజా డైనింగ్ టేబుల్ దగ్గర టిఫిన్ చేస్తున్నారు. పరమేశ్వరంగారికి బిపి. షుగర్ వంటి వ్యాధులు చాలా ఉన్నాయి. కుటుంబ డాక్టరు కమలహాసన్ సరిగ్గా అదే సమయంలో అక్కడికి వచ్చాడు. "ఎమిటీ ఘోరం! నేను పరీక్షించకుండా ఇవన్నీ తినడమేనా?" వాటన్నిటినీ తన ముందుకు లాక్కొని తినసాగాడు. పొట్ట నిండిన పరమేశ్వరం తన కోడలు కె. ఆర్. విజయతో "చూడమ్మా! వీడికి ఈ నెల బిల్లు డబ్బు ఇచ్చేప్పుడు ఈ టిఫిన్ ఖర్చు తగ్గించి ఇవ్వు" "అదేమిటి మామయ్యా! డాక్టరును వాడూ వీడూ అంటారు" అన్నది కె. ఆర్. విజయ. "అనొచ్చమ్మా! తప్పేమీ లేదు. ఎందుకనంటే చిన్నప్పుడు వీడు నా ఒళ్ళో కూర్చుని ఉచ్చ పోసేవాడు" అన్నాడు పరమేశ్వరం. కమలహాసన్ సిగ్గుపడుపోయాడు. రాజాతో సహా డైనింగ్ టేబుల్ దగ్గర వారందరూ గొల్లున నవ్వారు. గాయత్రిదేవి సమర్పణలో ఫ్రొడక్షన్ "వెన్నెల వెలుగు" చిత్రంలోనిది ఈ సన్నివేశం. కమల హాసన్, శ్రీదేవి తదితరులు నటించే యీ చిత్రానికి మాటలు-సి. వి. రమణ. పాటలు-జి. యస్. యన్. శాస్త్రి. సంగీతం-యమ్. యస్. విశ్వనాథం. దర్శకత్వం కృష్ణన్‌వంజి.



మూగవానిపగ చిత్రం షూటింగులో నిర్మాత శ్రీ ఎ. యల్ అబ్బాయినాయుడు — హీరో మోహన్ బాబు .... దర్శకుడు బోయిన సుబ్బారావ్.

రెండు లక్షల రూపాయల వ్యయంతో డిస్కో సెట్

వాహినీ స్టూడియోస్ అరవ ఫ్లోర్ దగ్గర హడావుడిగా వుంది. రకరకాల దుస్తులలో స్త్రీ-పురుషులు అధిక సంఖ్యలో కనిపించుచున్నారు. ఏదో హిందీ సినిమా షూటింగ్ జరుగుతున్న డెమేసనిపించింది. షూటింగ్ ఎవరిది అని ఒక పత్రికా రచయిత అడిగారు. సురేష్ ప్రొడక్షన్స్ వారిదే అయి వుంటుందని ఆ జర్నలిస్ట్ లోపలకు వెళ్ళారు. కళ్ళు జిగేల్‌మనిపించే పెద్ద సెట్ కనిపించింది. డిస్కో డాన్స్ కోసం వేసిన సెట్ అది. అంతలో దర్శకుడు మురళీ మోహనరావు. స్వయం దర్శకుడు జరీం లోపలకు వెళ్ళాడు. "హలో మురళీగారు! మీ సంఘర్షణ సినిమా ఎంతవరకు వచ్చింది" అని ఆ జర్నలిస్టు అడిగాడు. "ఇదిగో యీ డిస్కో డాన్స్ వరకూ వచ్చింది" అన్నారాయన. "అయితే యీ సెట్టంతా మీ సినిమా కోసం వేసిందేనా?" "అవునండీ ఇది సంఘర్షణ కోసం వేసిన సెట్. చిరంజీవి సళినితో డిస్కో డాన్స్ ఇక్కడ చిత్రించుకున్నాం. రెండు లక్షల రూపాయలు ఖర్చయ్యాయి యీ సెట్‌కు" అంతలో చిరంజీవి, సళిని ఆ తర్వాత రామానాయుడు సెటీలోకి వెళ్ళారు. "ఏమిటి సార్ చాలా పెద్ద సెట్ వేశారు ఏదో చిన్న సినిమా అనుకున్నాను" అన్నాడు జర్నలిస్టు. "చిన్న సినిమా తియాలని ప్రారంభించక ముందు నేను అనుకున్నాను కానీ స్క్రిప్టు పూర్తయ్యాక ఇంత మంచి కథని బాగా తీస్తేనే న్యాయం జరుగుతుందనుకున్నాను. పయిగా దేవత, ముందడుగు సినిమాల తర్వాత యీ చిత్రాన్ని విడుదల చేస్తున్నాం గదా! ఆ రెండు సినిమాలకూ యే మాత్రం తగ్గకూడదనుకున్నాను. ఇంకో ముఖ్య విషయం మా మురళికి ఇది మొదటి చిత్రం. కొత్త దర్శకుడు.... ఏదో పర్వాలేదులే అనుకోకూడదు. అతనికి మంచి పేరు రావాలని యీ చిత్రాన్ని బాగా నిర్మించదలచుకున్నాను" అన్నారు రామానాయుడు.

ఇప్పుడు చెప్పు నాన్నా!

బాధతో పూర్ణిమ కన్నీళ్ళతో చుట్టూ చూచింది. వంకాయల ఆశ్చర్యంగా చూస్తున్నాడు. అక్కడేవున్న సాక్షి రంగారావు, వేలు, పొట్టి ప్రసాద్, చిట్టిబాబు తదితరులు పూర్ణిమ మెడలోని మంగళసూత్రాన్నే చూస్తున్నారు. ఇప్పుడు చెప్పు నాన్నా! ఎవరిది తప్పు? కట్నం లేకుండా పెళ్ళిచేసుకోనని వీష్మించుకు కూర్చున్న ఈ యువకుడిదా? కట్నం ఇచ్చి పెళ్ళి చేయలేని నీదా? చీడపురుగుల నుంచి తనను తాను రక్షించుకోడానికి పోచిన మార్గాన్ని అనుసరించిన నాలాంటి ఆడపిల్లదా? ఎవరిది తప్పు? ఎవరిది నేరం? "ఆవేశంగా" అన్న పూర్ణిమ వంకాయల కూతురు పూర్ణిమ. ఆమె పని చేస్తున్న ఆఫీసులో అందరూ ఆమెకు పెళ్ళికాకపోవడాన్ని హేళనగా మాడసాగాయి.

శ్రీ బాలాజీపిక్చర్స్‌వారి "ఆ పిల్లకు పెళ్ళవుతుందా" అనే చిత్రంలోనిది ఈ సన్నివేశం. నిర్మాత- బి హెచ్ అజయ్‌కుమార్. నిర్వహణ యు. కనకరాజు. దర్శకత్వం వేటెళ్ళ సత్యనారాయణరాజు. కథ. సంభాషణలు. పరుచూరి గోపాలకృష్ణ. సంగీతం. చక్రవర్తి. ఛాయ — ఆర్. కె. రాజు. గుమ్మడి జ్యోతి, పూర్ణిమ, తులసి, శ్యామలగౌరి. నూతన్ ప్రసాద్,

— వి ఎస్. అవధాని

హాలీవుడ్‌లో ఫూలన్ దేవి!

హాలీవుడ్‌లోని ఓ ప్రముఖ నాటక బృందమువారు సానిటోనో అనే ఆమె భార్య సూసిటోనా భారత దేశంలో పుట్టి అమెరికాలో స్థిరపడినట్లు. ఈమె భారత దేశంలోని అందిపోటు రాణి ఫూలన్‌దేవి గారు నిని ఆమెను చూడ భారత దేశపు ఆవిడా, ఆడుకూ చాలా పోలికలు కలవని వేషధారణ ఫూలన్‌దేవిలా వుంటాయి అని పంజరపక్షి పేరు తాను అనే నాటకం సినిమాగా (ఇంగ్లీషులో) తీసి, ఫూలన్ దేవి పేరు లాంటి పేర్లు పెట్టారు. ఆమె శిష్యురాండ్రు ఫూలన్ దేవి తాను అనే రీతి తీసుకు పోతారట. గ్రామస్థులంతా అలా వుండరా— ఫూలన్‌దేవి!

సాహిత్య మాస పత్రిక భారతి చదవండి





ఆంధ్ర చిత్ర వారపత్రిక

19-8-83 సంచిక

నటి లక్ష్మీకళ

విశేషాలు :

★ అగ్గిపుల్ల
★ పల్లవి
★ సగటు మనిషి
★ జీవిత రహస్యం
★ నల్లకలువ
★ ప్రేమ విలువ

సీరియల్స్ :

★ జీవన మురళి
★ మూగ ముత్యాలు
★ మానస మురళి

శీర్షికలు: అరసవెల్లి సూర్యదేవాలయం, ప్రముఖ కన్నడ హీరో రాజకుమారి వ్యాసం, ధర్మపథం, సినిమా. వ్యక్తిగతం, కొత్తగొంతులు, ఇవే మన పద్యాలు,

16-9-83 వినాయక చవితి సంచిక - షష్టిపూర్తి ప్రత్యేక సంచిక